కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 28, జనవరి 2026 | 16 పేజీలు




# కోడ్ కూసింది

## మొదలైన మున్సిపోల్స్ వేఢీ

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు ఎలక్షన్ కమిషన్ మంగళవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. గత కొంతకాలంగా మున్సిపాలిటీలు,మున్సిపల్ కార్పొరేషన్ లలో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది.ఎట్టకేలకు ఎన్నికల కోడ్ కోసింది. నేటి నుంచి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంతవరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు లో ఉంటుందనీ అధికారులు పేర్కొన్నారు.ఎలక్షన్ కమీషన్ ఇతర శాఖల అధికారుల సమన్వయంతో ఎలక్షన్ కు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సమాచారం. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం నేటి నుండి జనవరి 30వ తారీఖున వరకు నామినేషన్ ల స్వీకరణ, జనవరి 31వ తారీఖున నామినేషన్ ల స్కృటినీ, ఫిబ్రవరి 3వ తారీఖున నామినేషన్ ల ఉపసంహరణ, ఫిబ్రవరి 11వ తారీఖున ఉదయం 07:00 గంటల నుండి సాయంత్రం 05:00 గంటల వరకు పోలింగ్, ఫిబ్రవరి 13వ తారీఖున ఓట్ల లెక్కింపు నిర్వహించి,గెలిచిన అభ్యర్థులను ఎన్నికల అధికారులు ప్రకటించనున్నారు.

2 లో..

- ఖరారైన రిజర్వేషన్‌లు
- విస్తృత ప్రచారానికి ప్రయత్నాలు
- ప్రజా సంఘాల మద్దతుకు పాట్లు



**మంథని ప్రభాతవార్త: :** రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా గవర్నర్ ఏర్పాటుచేసిన ఎట్ హోం కార్యక్రమంలో పాల్గొని మంత్రులం కలిసి ఒకే కారులో బహిరంగంగా వెళితే దానిని రహస్య భేటీ అంటూ కొంతమంది విష ప్రచారాలు చేయటాన్ని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా ఖండించారు.మంగళవారం మంథనిలో ఆయన మీడియాతో మాట్లాడారులోక్ భవన్ నుంచి అందరి ముందే ఒకే కారులో వెళ్ళాం ఇందులో దాపరికాలు లేవు అని క్యాబినెట్ అనేది ఒక యూనిట్ పాలనను సమన్వయం చేసుకోవడం మా బాధ్యత అని ఆయన తెలిపారు.మా భేటీలో ప్రధాన చర్చ మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పైనే జరిగిందని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో బాధ్యతాయుతమైన పదవుల్లో ఉన్న వ్యక్తుల మధ్య జరిగే ప్రతి చర్చకు రాజకీయాలను ఆపాదిస్తూ "రహస్య భేటీ" అంటూ విష ప్రచారం చేయడం తగదన్నారు.

2 లో..

# బహిరంగంగా వెళ్తే రహస్యం ఎలా అవుతుంది..?

- కొన్ని ప్రసార మాధ్యమాల్లో 'విష ప్రచారం
- మంత్రుల రహస్య భేటీ అనేది లేదు
- రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంత్రుల భేటీపై సోషల్ మీడియా, ప్రసార మాధ్యమాల్లో జరుగుతున్న అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందేందుకే కొందరు కావాలనే




2 లో..

# పన్ను కడితేనే.. 'పోటీ'కి సై!

- మున్సిపల్ బరిలో నిలవాలంటే బకాయిలు తీరాల్సిందే
- నేతలకు తప్పని 'నో డ్యూస్' తిప్పలు..
- ఖజానాకు పెరుగుతున్న మున్సిపాలిటీల్లో ఎన్నికల సెగ

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

పురపాలక ఎన్నికల సమరానికి తెరలేవడంతో రాజకీయ క్షేత్రంలో ఒక్కసారిగా వేడి పెరిగింది. వార్డు కౌన్సిలర్ లేదా కార్పొరేటర్ కావాలని కలలు కంటున్న ఆశావహులందరికీ ఇప్పుడు కొత్త చిక్కు వచ్చి పడింది. అదే ఆస్తి పన్ను.

ఎన్నికల బరిలో నిలవాలంటే అభ్యర్థికి సంబంధించి ఎలాంటి బకాయిలు ఉండకూడదన్న నిబంధన నేతలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఇన్నాళ్లూ బిల్ కలెక్టర్లు ఇంటికి వస్తే.. "తర్వాత చూద్దాంలే.. ఇప్పుడు అంత అత్యవసరమా?" అని దాటవేసిన నాయకులు, ఇప్పుడు నామినేషన్ గడువు ముంచుకొస్తుండటంతో మున్సిపల్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షి ణలు చేస్తున్నారు.

**నిబంధనల ఉచ్చు.. తప్పని చెల్లింపు**

మున్సిపల్ ఎన్నికల నియమావళి ప్రకారం.. పోటీ చేసే అభ్యర్థి తన పేరు మీద లేదా తన కుటుంబ సభ్యుల పేరు మీద

## కోడ్ కూసింది

### (మొదటి పేజీ తరువాయి..)

**మున్సిపోల్స్ వే"ఢీ":**

ఎన్నికల షెడ్యూల్ వెలువడక ముందు నుండే మున్సిపాలిటీలలో, మున్సిపల్ కార్పొరేషన్ లలో ఆశావాహుల ప్రచార సందడి మొదలయ్యిందనే చెప్పుకోవచ్చు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని అన్ని వార్డులలో ప్రచార ఉధృతి కొనసాగుతోంది. రిజర్వేషన్ లకు అనుకూలంగా అభ్యర్థులు ఎన్నికలలో గెలుపునకు ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నారు. మహిళలకు రిజర్వ్ చేయబడిన స్థానాలలో కుటుంబ సభ్యులను బరిలో దించేందుకు ఆశావాహులు ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలుస్తోంది.అందుకోసం ముందస్తుగానే ప్రచారం మొదలు పెట్టారు. ఎన్నికల షెడ్యూల్ వెలవడగానే, రంగంలోకి దిగేందుకు అవసరమైన డబ్బును, ప్రచార సామాగ్రిని కూడా సమీకరించుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ఇప్పటికే రిజర్వేషన్ ల ఖరారు:**

మున్సిపల్, కార్పొరేషన్ లలో చైర్మన్, మేయర్, డివిజన్, వార్డ్ ల రిజర్వేషన్ లు ఖరారు అయ్యాయి. కొందరికి రిజర్వేషన్ అనుకూలించగా సంతోషంతో మరింత ఉత్సాహంతో ప్రజలలోకి వెళ్తున్నారు. మరికొందరికి ప్రతికూల రిజర్వేషన్ తో పోటీ నుండి తప్పుకోలేక మదనపదుతున్నట్లు తెలుస్తోంది.ఆశావహులంతా ఆయా పార్టీ టికెట్ ల కోసం పార్టీ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

**విస్తృత ప్రచారానికి యత్నాలు:**

ఎన్నికల బరిలో నిలవడానికి సిద్ధమైన వారిలో చాలా మంది ఇప్పటికే గల్లీగల్లీ తిరుగుతున్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను అప్యాయంగా పలుకరిస్తూ, వారిని ప్రసన్నం చేసుకోవడానికి యత్నిస్తున్నారు. మరికొందరు కొంతకాలంగా వార్డ్ లలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. వేరే ప్రాంతాల నుండి పండుగకు సొంత ఇళ్లకు వచ్చిన ప్రజలతో మాట్లాడి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఓటు వేసేందుకు తప్పకుండా రావాలని మర్యాదలు చేసినట్లు సమాచారం. షెడ్యూల్ వచ్చిన వెంటనే మళ్లీ వారిని కలిసేందుకు అవసరమైన సమాచారం, ఫోన్ నెంబర్ ల ను సేకరించుకున్నారు. సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం కోసం ఫొటోలు, వీడియోలను సిద్ధం చేసుకుంటున్నారు.

**ప్రజాసంఘాల మద్దతుకై:**

ఆశావహులు వారివారి వార్డులలో వివిధ వర్గాలకు చెందిన సంఘాలు, కుల సంఘాలు, నాయకులు, సభ్యులను కలుస్తూ మద్దతు కూడగట్టుకునేందుకు యత్నిస్తున్నారు. గెలిచిన తరువాత వారి డిమాండ్ లను నెరవేర్చేందుకు హామీల వర్షం కురిపిస్తున్నారు. కొందరు అభ్యర్థులైతే తాయిలాలను సైతం ఎరగా వేసేందుకు వెనుకాడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఎన్నికల్లో పోటీచేసి ఏది ఏమైనా గెలవాలని ఆశావహులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం....

## బహిరంగంగా వెళ్తే రహస్యం ఎలా అవుతుంది..?

### (మొదటి పేజీ తరువాయి..)

పని గట్టుకొని ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పాలనాపరమైన అంశాల్లో ఎక్కడా జాప్యం ఏర్పడకుండా ఉండటానికి సీనియర్ మంత్రులు గా మేం చర్చించుకుంటే అందులో తప్పేముందన్నారు. అది ప్రభుత్వ సమష్టి బాధ్యత. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నివాసంలో మేము భేటీ అయ్యి పాలనాపరమైన అంశాలను చర్చించామని స్పష్టం చేశారు. "లోక్ భవన్ లో ఎట్ హోమ్ కార్యక్రమం ముగిసిన తర్వాత అందరి ముందే మేమంతా ఒకే కారులో వెళ్లాం. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరఫున అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించాం. ప్రజాస్వామ్యంలో ఎన్నికల సన్నద్ధత అనేది రాజకీయ పార్టీల ప్రాథమిక బాధ్యత. దీనికి కూడా లేనిపోని రంగులు పూయడం సమంజసం కాద అని అన్నారు. నిర్మాణాత్మకమైన విమర్శలను మేము ఎప్పుడూ స్వాగతిస్తాం. కానీ వ్యక్తిత్వ హననానికి, ఊహాజనిత కథనాలకు పాల్పడితే అది ప్రజాస్వామ్యానికే ప్రమాద కరమన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం భావితరాల భవిష్యత్తు కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తున్న మా ప్రభుత్వంపై అసత్య ప్రచారం చేయడం ఇకనైనా మానుకొని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలి ఆయన హితవు పలికారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి

**- అనివార్య కారణాలతో 10 మున్సిపాలిటీల్లో ఎన్నికలు లేవు**
**- జిల్లాల తొలగింపు ఉండదు**
**- రాజన్న ఆలయ అభివృద్ధి వేగంగా జరుగుతుంది**
**- భీమన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్**



**వేములవాడ, ప్రభాతవార్త:**

త్వరలో జరగనున్న అన్ని మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి, ఆశీర్వదించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. వేములవాడ భీమేశ్వరాలయంను మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా మంత్రి ఆరా తీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. 121 మున్సిపాలిటీలు, 10 మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. అనివార్య కారణాల వల్ల 10 మున్సిపాలిటీలకు ఎన్నికలు జరగడం లేదని స్పష్టం చేశారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మున్సిపాలిటీలకు అన్ని రకాల మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. మున్సిపాలిటీల్లో ప్రభుత్వం అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాలుగా ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదని, తాము నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, తాము రాజకీయాలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియన్నారు. తెలంగాణ విజన్ 2047 ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కెటిఆర్ బాకీ కార్డు పట్టుకొని తిరిగారని, అయిన ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించారని, అంతేగాకుండా సర్పంచ్ ఎన్నికల్లో ఓడిపోయి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అన్నారు. కెసిఆర్, కెటిఆర్, హరీష్ రావులను కవిత అడుగుతున్న ప్రశ్నలకు జవాబు చెప్పాలన్నారు. వేములవాడకు అమృత్ ఇవ్వండి స్వాగతిస్తామని, కానీ ఎన్నికల కోసం అమృత్ ఇస్తాం అంటే పొరపాటు అవుతుందని, తాము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా వేములవాడ అభివృద్ధిపై డిమాండ్ చేశామన్నారు. జిల్లాల తొలగింపు ఉండదని, జిల్లాలు తొలగిస్తామని ఎవరూ అనలేదని, సాంకేతికంగా హద్దుల వద్ద ఇబ్బందులు ఉన్నాయని, హుస్నాబాద్ బలవంతంగా సిద్ధిపేటలో కలిపారని, దానిని కరీంనగర్‌లో కలుపుతామని తెలిపారు. రాజన్న ఆలయ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని తెలిపారు. వారి వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.




## పన్ను కడితేనే.. 'పోటీ'కి సై!

### (మొదటి పేజీ తరువాయి..)

ఉన్న ఆస్తులకు సంబంధించిన పన్నులను పూర్తిగా చెల్లించాల్సి ఉంటుంది. కేవలం ఆస్తి పన్ను మాత్రమే కాకుండా, నల్లా బిల్లులు, ఇతర లీజు బకాయిలు ఏవైనా ఉంటే వాటిని కూడా క్లియర్ చేయాలి. ఆయా పురపాలక సంఘం నుంచి ఖనిరభ్యంతర పత్రంఖ లేదా ఖబకాయిలు లేవుఖ అనే ధ్రువీకరణ పత్రం పొందితేనే నామినేషన్ పత్రం చెల్లుబాటవుతుంది. చిన్నపాటి బకాయి ఉన్నా ప్రత్యర్థి వర్గాలు దానిని సాకుగా చూపి నామినేషన్‌ను తిరస్కరించేలా చేసే అవకాశం ఉండటంతో, అభ్యర్థులు ఏమాత్రం రిస్క్ తీసుకోదలచుకోవడం లేదు.

**సామాన్యుడు భేష్.. నేతలే వెనుకడుగు**

నిజానికి, సామాన్య మధ్యతరగతి ప్రజలు ప్రతి ఏటా ప్రభుత్వం ప్రకటించే రాయితీలను వినియోగించుకుని మార్చి లోపే పన్నులు చెల్లిస్తుంటారు. కానీ, పట్టణాల్లోని రాజకీయ నాయకులు, బడా వ్యాపారవేత్తలు మాత్రం పన్నుల చెల్లింపులో నిరక్ష్యం వహిస్తున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. రామగుండం కార్పొరేషన్‌తో పాటు ఇతర మున్సిపాలిటీల్లోనూ కొన్ని ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న బకాయిల్లో సింహభాగం రాజకీయ పలుకుబడి ఉన్నవారివేనని తెలుస్తోంది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి పన్నుపై వడ్డీ పడుతున్నా, అధికారులు నోటీసులు ఇచ్చినా.. రాజకీయ ఒత్తిళ్లతో వాటిని పక్కన పెడుతూ వచ్చారు.

**డివిజన్ కు 10 మంది పోటీ..**

**ఖజానాకు కాసుల వర్షం**

జిల్లాలోని రామగుండం కార్పొరేషన్‌లో మొత్తం 60 వార్డులు ఉన్నాయి. ఒక్కో వార్డులో ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు కూడా భారీగా పోటీ పడుతున్నారు. సగటున ఒక్కో వార్డులో 10 మంది పోటీ పడినా, మొత్తం కార్పొరేషన్ పరిధిలో 600 మందికి పైగా అభ్యర్థులు నామినేషన్లు వేసే అవకాశం ఉంది. ఈ 600 మంది తమ బకాయిలు చెల్లిస్తే మున్సిపల్ ఖజానాకు కోట్లాది రూపాయల ఆదాయం సమకూరనుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా మున్సిపల్ కార్యాలయాల్లోని కౌంటర్లు ఇప్పుడు అభ్యర్థుల అనుచరులతో కిటకిటలాడుతున్నాయి.

**వడ్డీ మీద వడ్డీ.. తడిసి మోపెడు**

చాలామంది నాయకులు ఐదేళ్లుగా పన్నులు చెల్లించకపోవడంతో అసలు కంటే వడ్డీయే అధికంగా పెరిగిపోయింది. "గతంలో చెల్లిద్దామనుకున్నాం కానీ కుదరలేదు, ఇప్పుడు ఎన్నికల కోసం తప్పడం లేదు" అని ఓ డివిజన్ ఆశావహుడు వాపోయారు. కొంతమంది అభ్యర్థులు తమ పన్నులతో పాటు, తమ వార్డులోని కీలక అనుచరుల పన్నులు కూడా తామే కడుతూ వారిని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. దీనివల్ల అభ్యర్థుల జేబులకు చిల్లు పడుతున్నా, మున్సిపాలిటీలకు మాత్రం ఇది అక్షయపాత్రలా మారింది.

**అధికారుల కఠిన నిబంధనలు**

ఎన్నికల నేపథ్యంలో మున్సిపల్ కమిషనర్లు కూడా కఠినంగా వ్యవహరిస్తున్నారు. బకాయిలు పూర్తిగా చెల్లిస్తేనే సర్టిఫికేట్లు జారీ చేయాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నామినేషన్ల పర్వం ముగిసేలోపు వంద శాతం వసూళ్లే లక్ష్యంగా బిల్ కలెక్టర్లు రంగంలోకి దిగారు. పన్నులు ఎగవేసే వారికి ఈ ఎన్నికలు ఒక గుణపాఠం లాంటివని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి, ఓట్ల వేటలో ఉన్న నాయకులకు ఖపన్నుఖ రూపంలో మొదటి అడ్డంకి ఎదురైంది. ఈ అడ్డంకిని అధిగమించి వారు ఎన్నికల గోదాలో ఎలా నిలుస్తారో వేచి చూడాలి.నామినేషన్ గడువు ముగిసే వరకు మున్సిపల్ కార్యాలయాలు సెలవు దినాల్లోనూ పని చేయనున్నాయి.

# అబద్ధాల కోట.. కాంగ్రెస్ మాట

### హామీల అమలులో రేవంత్ సర్కార్ విఫలం
### బాకీ కార్డు'తో ప్రజల్లోకి మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్
### గడపగడపకూ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాల ఎండగట్టివేత

**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఎన్నికల వేళ ఆచరణకు సాధ్యం కాని అడ్డగోలు హామీలిచ్చి.. అధికారంలోకి వచ్చాక ప్రజలను వంచించడమే కాంగ్రెస్ నైజం" అని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు కోరుకంటి చందర్ ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక కళ్యాణ్ నగర్, లక్ష్మీనగర్ కాలనీల్లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఖకాంగ్రెస్ పార్టీ బాకీ కార్డులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇవ్వాల్సిన ఖబాకీఖీలను వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోరుకంటి చందర్ మాట్లాడుతూ.. అధికార దాహంతో కాంగ్రెస్ పార్టీ 420 హామీలు, ఆరు గ్యారెంటీలను ప్రకటించిందని విమర్శించారు. వంద రోజుల్లోనే అమలు చేస్తామని చెప్పి, రెండు ఏళ్లు గడుస్తున్నా ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. "అభయహస్తం పేరిట ఇంటింటికీ వచ్చి సంతకాలు చేసిన కార్డులు ఇచ్చారు.. తీరా గెలిచాక ఆ కార్డులు బుట్టదాఖలయ్యాయి" అని మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు ఎగ్గొట్టిన హామీలను చందర్ ఈ సందర్భంగా ఏకరువు పెట్టారు: ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం, చదువుకునే పిల్లలకు సైకిళ్ళ,



స్కూటీలు ఇస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్ ఇస్తామని చెప్పి ఇప్పటికీ పాత పెన్షన్లే ఇస్తున్నారని విమర్శించారు నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్, విద్యా భరోసా వంటి పథకాలు కాగితాలకే పరిమితమయ్యాయన్నారు. రుణమాఫీ సక్రమంగా అమలు కాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ. 5 లక్షలు ఇస్తామని నమ్మించి మోసం చేశారని ధ్వజమెత్తారు. రాజీవ్ యువ కిరణాల పేరిట నాలుగుసార్లు దరఖాస్తులు చేయించుకుని, ఇప్పుడు వారిని పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ పాలనతో విసిగిపోయారని, మళ్లీ కేసీఆర్ గారి సువర్ణ పాలనను కోరుకుంటున్నారని చందర్ పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు విజయ రెడ్డి, అయిలయ్య యాదవ్, రవి, మారుతి, శ్రీనివాస్, కృష్ణవేణి, అంజలి, సంధ్యారెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పదేళ్ల నిరీక్షణ

### -మారని ఈపంచాయితీ ఆపరేటర్ల బతుకులు
### -డిజిటల్ సేవల్లో కీలకం.. -వేతనాల విషయంలో నరకం
### నాలుగు నెలలుగా అందని వేతనాలు
### -వేతనాలు తగ్గించడంపై జిల్లా కలెక్టర్,
### డిపిఓలకు వినతి పత్రం అందజేత

**జూలపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లాలోని 39 మంది ఈపంచాయితీ



ఆపరేటర్లు పది ఏళ్లుగా తమ ఉద్యోగ భద్రత కోసం నిరీక్షిస్తున్నా, ప్రభుత్వాలు మారినా వారి బతుకులు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ జిల్లా కలెక్టర్ అలాగే డిపిఓలకు వినతి పత్రం సమర్పించారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకాల ఆన్‌లైన్ నమోదు నుండి జనన, మరణ ధృవీకరణ పత్రాలు, భవన నిర్మాణ అనుమతులు అలాగే పంచాయితీ ఎన్నికల లావాదేవీల వరకు అన్నింటిలో కీలక పాత్ర పోషిస్తున్న తమను అధికారులు కేవలం నోటి మాటలతోనే మెచ్చుకుంటున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో న్యాయం చేయడం లేదని వారు వాపోతున్నారు. గతంలో ఉన్న 22,750 రూపాయల వేతనాన్ని 19,500 రూపాయలకు తగ్గించడంపై తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, ఎక్కడైనా జీతాలు పెరుగుతాయి కానీ ఇక్కడ తగ్గించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. గత నాలుగు నెలలుగా వేతనాలు అందక కుటుంబ పోషణ భారమై, ఆర్థిక ఇబ్బందులతో తీవ్ర మనోవేదనకు గురవుతున్నామని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రత్యేక జీవో ద్వారా ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పిస్తూ, ప్రతి నెల ఒకటవ తేదీనే నేరుగా వ్యక్తిగత ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని కోరుతూ జిల్లా అధ్యక్షులు డి. తిరుపతి రెడ్డి, బి. శ్రీనివాస్, రాష్ట్ర సభ్యుడు టి. రమేష్ అలాగే ఇతర ఆపరేటర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వ యంత్రాంగం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించి తక్షణ పరిష్కారం చూపాలని వారు ఈ సందర్భంగా గట్టిగా విన్నవించారు.

## ఆర్జీ-1 ఏరియా ఉత్తమ అధికారికి సన్మానం

**గోదావరిఖని, ప్రభాతవార్త:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆర్జీ-1 ఏరియా నుంచి ఉత్తమ అధికారిగా ఎంపికైన దేవర శ్రావణ్ కుమార్‌ను కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ అధినేత చేతుల మీదుగా దేవర శ్రావణ్ కుమార్‌కు శాలువాతో సన్మానం చేసి బహుమతి అందజేశారు. అనంతరం వారు మర్యాదపూర్వకంగా ఆర్జీ-1 ప్రాంత ప్రధాన కార్యాలయంలో ప్రాంతీయ ప్రధాన అధికారిని కలిశారు. ఈ సందర్భంగా ఆర్జీ-1 ప్రాంత ప్రధాన అధికారి లలిత్ కుమార్ ఉత్తమ అధికారిగా ఎంపికైన దేవర శ్రావణ్ కుమార్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓసీ-5 ప్రాజెక్టు అధికారి డి. రమేష్, ఆర్థిక విభాగ ఉప ప్రధాన అధికారి ధనలక్ష్మి బాయి, ఆస్తుల విభాగ ఉప ప్రధాన అధికారి కుమారస్వామి, వ్యక్తిగత విభాగ నిర్వాహకుడు రవీందర్ రెడ్డి, ఉప ప్రధాన నిర్వాహకుడు వేణు, సీనియర్ భద్రతాధికారులు ఫిరోజ్ ఖాన్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో యువకుడి బలవన్మరణం

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని రామంచ గ్రామానికి చెందిన నాగేళ్లి వెంకట్ రెడ్డి(30) అనే యువకుడు సెల్ఫీ వీడియో ముందస్తుగా తీసుకొని అందులో తన చావుకు కుటుంబ సభ్యుల కారణం చేతనే ఆత్మహత్య చేసుకొని బలవన్మరణం చెందినట్లుగా వీడియోలో తెలిపినట్లు బంధువులు తెలిపారు. స్థానికులు, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం తన చావుకు కుటుంబ సభ్యులే కారణమంటూ ఆరు నిముషాల వివిడి గల కంటతడి పెట్టించిన వీడియో ముందే తన ఫోన్ లో భద్రపర్చుకొని తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామ స్మశాన వాటిక సమీపంలో క్రిమి సంహారక మందు సేవించి బలవన్మరణం చెందినట్లు తెలిపారు. మృతుడు రెండు నెలల క్రితమే వివాహం చేసుకున్నట్లు సమాచారం. తిమ్మాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన మృతుడి సెల్ఫీ వీడియో చూసి చాలా మంది హృదయ విధారకంగా బాధను వ్యక్తం చేసి అయ్యో పాపం అని ఘోరం జరిగిందని ఆవేదన చెందారు.

# నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాత్తు చెట్టుకు ఢీకొన్న కారు

### ఒకరు మృతి ..నలుగురికి తీవ్ర గాయాలు
### ఆసుపత్రికి తరలించిన స్థానికులు




**తిమ్మాపూర్, ప్రభాత వార్త:** అర్ధ రాత్రి ప్రాంతంలో స్థానిక తాపాల నరసింహా స్వామి ఆలయ సమీపంలో లారీని తప్పించపోయి అదుపు తప్పి కారు చెట్టును ఢీ కొట్టిన ఘటనలో ఒక మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మంచిర్యాల జిల్లా సిర్పూర్ కాగజ్ నగర్ నుంచి మహాత్మా నగర్ లో గల బంధువుల ఇంటికి వస్తున్నారు వాళ్ళ బంధువులు కొడాలి వెంకటేశ్వర్ రావు జర్నలిస్ట్ ఓ దినపత్రిక లో చేసి రిటైడ్ ఐయ్యారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రైవేట్ ఆసుపత్రి సెక్యూరిటీ గార్డ్ మృతి

**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెంగలాపూర్ గ్రామానికి చెందిన బొంకంటి గంగాధర్ 58 అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మరణించారు. గంగాధర్ జగిత్యాల పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో సెక్యూరిటీ గార్డ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. జనవరి 13వ తేదీ సాయంత్రం సమయంలో గంగాధర్ తన బజాజ్ సిటి 100 బైక్‌పై డ్యూటీ నిమిత్తం వెంగలాపూర్ నుండి జగిత్యాల వైపు వస్తున్న క్రమంలో లక్ష్మీపూర్ గ్రామంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సమీపంలోకి రాగానే, అకస్మాత్తుగా ఒక బర్రె అడ్డం రావడంతో బైక్ బర్రెను బలంగా ఢీకొనగా గంగాధర్ కింద పడిపోవడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు ఆయనను చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ గడచిన కొన్ని రోజులుగా మృత్యువుతో పోరాడి, పరిస్థితి విషమించడంతో సోమవారం రోజు సాయంత్రం తుదిశ్వాస విడిచారు. మృతుడికి భార్య కుమారులు, ఉన్నారు. తండ్రి మరణంపై మృతుడి కుమారుడు బొంకంటి నవీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు.

## డిగ్రీ ఫెయిల్ భయంతో
# యువకుడి ఆత్మహత్య

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**



చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన కక్కెర్ల వివేక్ (20) అను యువకుడుఈ నెల 24వ తేదీన హాల్ టికెట్ తెచ్చుకొనుటకు పోతున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లిపోయిన వివేక్ మంగళవారం రోజున సైదాపూర్ మండలం సోమారం గ్రామ శివారులోని కాకతీయ కెనాల్ లో నీటిలో శవమై తేలినాడు. పోలీసులు, మృతుడి తల్లి తెలిపిన వివరాల ప్రకారం మృతుడు వివేక్ వాగేశ్వరి డిగ్రీ కాలేజీలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. వివేక్ డిగ్రీ మొదటి సంవత్సరంలో మూడు సబ్జెక్టులు ఫెయిల్ కాగా మరల ఫీజు కట్టి ఎగ్జామ్ రాయగా మరల రెండు సబ్జెక్టులు ఫెయిల్ అయినాడు. ఇట్టి విషయము తన తల్లికి తెలిస్తే బాధపడుతుందని తనలో తానే కుమిలిపోయి గత రెండు నెలల నుండి కాలేజీకి వెళ్లకుండా ఇంటిలో ఉండి మనోవేదనకు గురై జీవితంపై విరక్తి చెంది ఇంటి నుండి వెళ్లిపోయి కాకతీయ కెనాల్ లో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లుగా మృతుడి తల్లి సబిత ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు. మృతునికి ఈత రాదని వివేక్ తల్లి సబిత ఇచ్చిన దరఖాస్తుపై వివేక్ శవముపై శవ పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించనైనదని ఎస్సై తెలిపారు.

## చెల్లి మృతదేహానికి అక్క అంత్యక్రియలు

**చందుర్తి, జనవరి 27: ప్రభాతవార్త** చెల్లె మృతదేహానికి అక్క అంత్యక్రియలు నిర్వహించిన ఘటన చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో జరిగింది. గ్రామానికి చెందిన తోకల మల్లవ్వ (52) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది, మల్లవ్వ తల్లిదండ్రులు బుచ్చవ్వ మల్లయ్య గతంలో అనారోగ్యంతో మృతి చెందారు. వీరికి ఐదుగురు ఆడ సంతానమే కాగా ముగ్గురికి వివాహం జరిగింది. లచ్చవ్వ, మల్లవ్వ ఇంటి వద్దనే ఉంటున్నారు. ఇందులో మల్లవ్వకు మంగళవారం వేకువజామున చాతిలో నొప్పి వచ్చిందని చెప్పి వెంటనే అపారక స్థితిలోకి వెళ్ళింది. ఇది గమనించిన అక్క లచ్చవ్వ ఇరుగుపొరుగు వారికి చెప్పగా అప్పటికే మల్లవ్వ మృతి చెందింది. మల్లవ్వకు వివాహం కాకపోవడంతో సోదరి లచ్చవ్వ తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది. లచ్చవ్వ కుటుంబం నిరుపేద కావడంతో గ్రామస్తులు అంత్యక్రియలకు విరాళాలు అందజేశారు. గ్రామ సర్పంచి కటకం మల్లేశం, మాజీ ఉపసర్పంచి గడ్డం శ్రీనివాస్ రెడ్డి నాయకులు తీపిరెడ్డి మనోహర్ రెడ్డి, అన్వర్, పందిరి శీను, తీపి రెడ్డి కరుణాకర్ రెడ్డి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధితో ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుంది

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలను ప్రభుత్వం ఆదుకుంటుందని అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. అనారోగ్య సమస్యల వల్ల ఆసుపత్రిలో చేరి ఇబ్బందుల పాలవుతున్న పేద మధ్యతరగతి ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆదుకుంటుందని తెలిపారు. కోరుట్ల పట్టణ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో కోరుట్ల పట్టణ మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు రూ. 14 లక్షల 77 వేల రూపాయల విలువగల 36 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యా వైద్యం క్రీళ్లపట్ల పెద్దపీట వేస్తున్నారని గడిచిన రెండు సంవత్సరాల వ్యవధిలో సుమారు ఐదు కోట్ల రూపాయల



ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేద మధ్య తరగతి ప్రజలు అనారోగ్య సమస్య వల్ల ఆసుపత్రిలో చేరి వైద్య నిమిత్తం ఖర్చు అయిన డబ్బులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. రూ. 18 కోట్ల 70 లక్షల విలువ గల సిసి రోడ్లు డ్రైనేజీలు కల్వర్టులు వంటి అభివృద్ధి పనులను ఇటీవల కోరుట్ల పట్టణంలో సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలిసి ప్రారంభించడం జరిగిందని త్వరలోనే పనులు పూర్తయ్యే విధంగా అధికారులను కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతు భరోసా, బోనస్ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యాన్ని పంపిణీ చేయడం జరిగిందన్నారు. కోరుట్ల మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని ఆ దిశగా గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వడం జరుగుతుందని, ఇటీవల కోరుట్ల పట్టణ కావేరి గార్డెన్లో జరిగిన ఓ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడే ప్రత్యక్షంగా చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల వార్త

## సిసి రోడ్డు నిర్మాణానికి 6 లక్షల రూపాయల నిధులు మంజూరు

**6 లక్షల రూపాయల ప్రొసీడింగ్ పత్రాన్ని గ్రామస్తులకు అందజేత**

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 6 లక్షల నిధుల మంజూరి పత్రాన్ని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం కోసం అనునిత్యం కృషి చేస్తుందన్నారు. ఎకిన్ పూర్ గ్రామం కోరుట్ల మున్సిపాలిటీలో విలీనమైన తర్వాత అభివృద్ధి సంక్షేమంలో దూసుకుపోతుందన్నారు. ప్రజా ప్రభుత్వం ద్వారా మంజూరైన 6 లక్షల రూపాయల నిధులతో చేపట్టబోయే సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ఎకిన్ పూర్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరికి కృషి

**ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల అందజేత**

**కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

కోరుట్ల, ప్రభాతవార్త :



అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరీకి కృషి చేస్తానని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. కోరుట్ల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో 43 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గూడు లేని వారికి గూడు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగానే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడం జరుగుతుందని, ప్రొసిడింగ్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలన్నారు. ఇంటి నిర్మాణం ఏ విధంగా జరిగితే ఆ విధంగా లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమవుతాయన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ప్రెసిడెంట్ పత్రాలు తీసుకున్న ప్రతి ఒక్కరు కూడా ఇంటి నిర్మాణాలు త్వరగా చేపట్టుకోవాలని కోరారు. గడిచిన 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఏ ఒక్క అర్హులకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు కోరుట్ల పట్టణంలో ఇప్పటివరకు సుమారు 600 ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందనీ, ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే వారికి కూడా త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు ఆడియో సిస్టమ్ విరాళం

భీమారం, ప్రభాతవార్త:



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భీమారం మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలకు మన్నెగూడెం గ్రామానికి చెందిన తేలు నరేష్ సుమారు రూ.60వేల విలువైన మైకు సెట్, సౌండ్ బాక్సులను స్పాన్సర్ చేసి తన సేవాభావాన్ని చాటుకున్నారు.పాఠశాలలో నిర్వహించే జాతీయ పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సమావేశాలు మరింత సవ్యంగా నిర్వహించుకునేందుకు ఈ ఆడియో సిస్టమ్ ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు తేలు నరేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.భీమారం గ్రామ ప్రజలు, సర్పంచ్, ఉప సర్పంచ్, పాలక వర్గ సభ్యులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి సామాజిక బాధ్యతా కార్యక్రమాలు మరెందరో ముందుకు రావాలని కోరారు.

## సర్కారు పాఠశాల అభివృద్ధికి దాక్షాయని స్వచ్ఛంద సంస్థ చేయూత

భీమారం, ప్రభాతవార్త:



77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమారంలోని మండలం గోవిందారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి దక్షాయని స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు కరండ్ల మధుకర్ సేవా కార్యక్రమం చేపట్టారు. పాఠశాలలో విద్యార్థుల విద్యా అవసరాల కోసం రూ.15వేల విలువ గల జిరాక్స్ మిషన్‌ను స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మధుకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని అన్నారు. ఈ సేవా కార్యక్రమంతో ఉపాధ్యాయుల పని మరింత సులభమవడమే కాకుండా, విద్యార్థులకు అవసరమైన నోట్లు, పరీక్షా పత్రాలు సకాలంలో అందే అవకాశం కలుగుతుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు కరండ్ల మధుకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన సేవా భావం ఇతరులకు స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

భీమారం, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భీమారం ఎమ్మార్వో రవికిరణ్ లు కలిసి సంక్షేమ పథకాల చెక్కుల పంపిణీ చేపట్టారు. భీమారం మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో శుక్రవారం కళ్యాణలక్ష్మి పథకం కింద 39 మంది లబ్ధిదారులకు రూ.39 లక్షల 4వేల 524 విలువైన చెక్కులను, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 26 మంది లబ్ధిదారులకు రూ.6 లక్షల 21వేల విలువైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజలకు ఉపయోగపడే ప్రతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సహాయంతో ఎంతో ఊరట లభించిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తూ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కమిటీ సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## రొంపికుంటలో ప్రజాబాట

రామగిరి, ప్రభాతవార్త:

రొంపి కుంట గ్రామంలో సర్పంచ్ గుమ్మడి శ్రీనివాస్ అధ్యక్షతన విద్యుత్ అధికారులు మంగళవారం ప్రజాబాట నిర్వహించారు. గ్రామంలో ఐరన్ విద్యుత్ స్తంభాలను, విరిగిన కరెంట్ స్తంభాలను తోపాటు వివిధ సమస్యలను గ్రామంలో తిరుగుతూ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఈ నల్ల అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకే ప్రజా బాట కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ సిరిపల్లి కృష్ణ , లైన్ ఇన్స్పెక్టర్ కాసుల రవి, ఉప సర్పంచ్ ముత్యం శ్యామ్ గౌడ్, మాజీ సర్పంచ్ కటకం రవీందర్, మాజీ ఎంపీటీసీ కటకం నారాయణ, వార్డ్ మెంబర్ కొండి అనిల్, లైన్మెన్ గురుముట్ల శ్రీధర్, కోల నరస గౌడ్, కమ్మగొని మల్లయ్య, తిరుపతి పాల్గొన్నారు.



# నూతన నైపుణ్యాలను రూపొందించాలి

## ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

విద్యార్థులు నూతన నాయకులను రూపొందించి పాటు అన్ని రంగాలలో ముందు ఉండాలని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ పేర్కొన్నారు. ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల స్వయం ప్రతిపత్తి , జగిత్యాల నందు తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో డిగ్రీ తృతీయ సంవత్సరం విద్యార్థులకు మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ద్వారా 12 రోజుల సాఫ్ట్ స్కిల్స్ మరియు ఏఐ స్కిల్స్ పై ట్రైనింగ్ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ మాట్లాడుతూ, "ఈ కాలంలో మనం నేర్చుకున్న నైపుణ్యాల వల్ల సమాజం మన సేవను గుర్తించే స్థితికి చేరుకోవాలని, నేర్చుకోవడం అనేది ఒక నిరంతర ప్రక్రియ కాబట్టి జీవితాంతం ఉత్సాహంగా నేర్చుకుంటూ ఎప్పటికప్పుడు ఆధునికరణ చెందాలని విద్యార్థులను ప్రోత్సాహపరిచారు". "ఈ శిక్షణ ద్వారా అవసరమైన నైపుణ్యాలను సమకూర్చుకొని ఉద్యోగ అవకాశాలను పెంచుకోవచ్చు" అని తెలంగాణ స్కిల్ మరియు నాలెడ్జ్ సెంటర్ కోఆర్డినేటర్ జి నీరజ తెలిపారు. స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డా. సంగీత రాణి మాట్లాడుతూ, "ఉద్యోగార్థులను ఇంటర్వ్యూ లో ఒత్తిడికి గురి చేసినప్పుడు వాటిని



ఎదుర్కొనే నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటేనే విజయం సాధిస్తారని, దానికొరకు విద్యార్థులు ప్రత్యేక కృషి సలపాలని తెలిపారు". మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ట్రైనర్స్ పూర్ణ, బాలమురళీకృష్ణ గార్లు మాట్లాడుతూ, "సాఫ్ట్ స్కిల్స్ లో కమ్యూనికేషన్స్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్, ప్రాబ్లమ్స్ సాల్వింగ్ స్కిల్స్, టీం వర్క్ మరియు టైం మేనేజ్మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ స్కిల్స్ లో ఫండమెంటల్స్ ఆఫ్ ఏఐ, మిషన్ లెర్నింగ్, జనరేటివ్ ఏఐ మొదలగునవి అందించడం జరుగుతుందని తెలిపారు". ఈ కార్యక్రమంలో డాక్టర్ జి చంద్రయ్య, మెంటర్ జి తిరుపతి, డాక్టర్ వరప్రసాద్, రామచంద్రం, డాక్టర్ జి శ్రీలత, డాక్టర్ సుజాత, మల్లికార్జున్, జమున, సత్యం మొదలైన వారు పాల్గొన్నారు.

## రాయికల్ మండల క్లబ్ కార్యదర్శిగా వాసరి రవి ఏకగ్రీవ ఎన్నిక



రాయికల్ ప్రభాతవార్త:

రాయికల్ మండల క్లబ్ కార్యదర్శి గా వాసరి రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాయికల్ పట్టణం లోని మండల క్లబ్ కల్యాణ మండపం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి క్లబ్ ఎన్నికలు జరిగాయి. ఇట్టి ఎన్నికల్లో సంయుక్త కార్యదర్శి గా చెరుకు మహేశ్వర శర్మ, కోశాధికారిగా చౌడారపు లక్ష్మినారాయణ, క్రీడా కార్యదర్శి గా బత్తిని భూమయ్య, సాంస్కృతిక కార్యదర్శి గా కొత్తపల్లి ప్రసాద్, కార్యవర్గ సభ్యులుగా బొంగోని భూమాగౌడ్, సింగని రమేష్, నీరటి శ్రీనివాస్, బాపురపు నర్సయ్య, కొత్తపల్లి గోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇట్టి ఎన్నికల్లో కమిటీ కన్వీనర్, క్లబ్ ఫౌండర్ మోర హన్మాండ్లు, మాజీ కార్యదర్శి రుక్కుక్లబ్ సీనియర్ నాయకులు కాటిపెల్లి గంగారెడ్డి, గోపి రాజారెడ్డి, ఎద్దండి భూమారెడ్డి, కుంబాల శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల సదాశివా రెడ్డి, కుర్మ మల్లారెడ్డి, లక్ష్మినారాయణ, సాయిరెడ్డి, లింగారెడ్డి, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సూపర్వైజర్ స్నేహలతకు ఉత్తమ సేవ పురస్కారం

మానకొండూర్, ప్రభాతవార్త:



మానకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న సూపర్వైజర్ ఎస్. స్నేహలతకు ఉత్తమ సేవ పురస్కారం జిల్లా వైద్యా ధికారి వెంకటరమణ చేతుల మీదుగా అందుకున్నారు. మానకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సూపర్వైజర్ ఎస్. స్నేహలత 13 మాసాలలో 25 మంది కి పిహెచ్సి వైద్యులు, సిబ్బంది సహకారంతో నార్మల్ డెలివరీస్ చేసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లాలోని మొదటి స్థానంలో నిలిపినందుకు గాను , అలాగే రోగులకు అందుబాటులో ఉంటూ వారికి అందిస్తున్న సేవలను జిల్లా వైద్యాధికారులు గుర్తించి గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారం అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్. సల్మాన్, డాక్టర్ సల్మా, ఎమ్ ఎల్ పి హెచ్ పి మైథిలి, సిహెచ్ఓ రాజు నాయక్, వైద్య సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## మల్లయ్య కళ్లు సజీవం

**రామగిరి, ప్రభాతవార్త:** రామగిరి మండలం రత్నపూర్ గ్రామానికి చెందిన కండే మల్లయ్య గుండె పోటుతో మృతి చెందారు. మృతుని భార్య గట్టమ్మ, కుమారులు గట్టయ్య, పోచం, రవి కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు నేత్రదానం చేయడానికి ముందుకు వచ్చారు. లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డికి సమాచారం అందించగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ, సదాశయ ఫౌండేషన్ వారి సహకారంతో, క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో ఎల్వి. ప్రసాద్ టెక్నీషియన్ ప్రదీప్ కుమార్ నేత్రాలను సేకరించారు. ఈ సందర్భంగా నేత్రదాత కుటుంబాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, ఆరెల్లి కొమురయ్య, మాజీ ఎంపీటీసీలు ముస్తాల శ్రీనివాస్, కొప్పుల గణపతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముక్కెర అవినాష్ గౌడ్, బండారి సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## రైతు వేదికల నుంచే రైతులకు దిశానిర్దేశం

కొడిమ్యాల మండలంలో రైతు నేస్తం కార్యక్రమం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



రైతు సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కారాలు చూపించాలన్న లక్ష్యంతో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని కొడిమ్యాల, పూడూర్, తిర్మలాపూర్ రైతు వేదికలలో రైతు నేస్తం కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్ తిర్మలాపూర్ రైతు వేదికలో హాజరై రైతులతో నేరుగా మమేకమయ్యారు. ఈ కార్యక్రమంలో ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యంగా సాగింది. పీజేటీఏయూ రూపొందించిన వ్యవసాయ వీడియోల ప్రదర్శనతో పాటు, వ్యవసాయ శాఖ అధికారిక వాట్సాప్ ఛానల్ సభ్యత్వం ద్వారా రైతులు నిత్యం తాజా సమాచారం పొందే విధానాన్ని వివరించారు. ముఖ్యంగా యూరియా అధిక వినియోగం వల్ల నేల సారంపై పడే ప్రభావాలపై అవగాహన వీడియో ప్రదర్శించడం విశేషంగా నిలిచింది. వేసవి కాలంలో ప్రత్యామ్నాయంగా ఆదాయం అందించే చిరుధాన్యాల సాగు పద్ధతులు, తేనెటీగల పెంపకం ద్వారా లాభదాయకమైన వ్యవసాయం సాధించే మగద స్టార్టప్ నమూనా, పశువుల ఆహార భద్రతకు అవసరమైన పశుగ్రాస ఉత్పత్తి పెంపు మార్గాలపై జిల్లా వ్యవసాయ అధికారి రైతులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. ఫార్మర్ రిజిస్ట్రీ ప్రాధాన్యతను వివరించి శాస్త్రవేత్తలతో పరస్పర చర్చ ద్వారా రైతుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం డబ్బు తిమ్మయ్యపల్లి గ్రామంలో జిల్లా వ్యవసాయ అధికారి క్షేత్ర స్థాయి పర్యటన చేపట్టారు. పసుపు, నువ్వులు, వరి పంటలను పరిశీలించి రైతులకు తగిన సలహాలు ఇచ్చారు. పసుపు కోత చేపడుతున్న రైతు డబ్బు లచ్చిరెడ్డి పొలాన్ని సందర్శించి పంట దిగుబడి, సాగు ఖర్చులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రత్తి కోత అనంతరం నువ్వుల సాగు చేపట్టిన పొలాన్ని సందర్శించి యాసంగి కాలంలో నువ్వుల సాగు రైతులకు లాభదాయకమని సూచించారు. వరి పంటను పరిశీలించి సాగునీటి వినియోగం, ఎరువుల సమతుల్యతపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి, తిర్మలాపూర్ సర్పంచ్ తైదల అంజయ్య, శనివారపేట సర్పంచ్ గోలి ఐలయ్య, మాజీ ఉపసర్పంచ్ డబ్బు ముత్యం రెడ్డి, రైతులు ఆయా గ్రామాల ఉపసర్పంచులు, ఏఈఓలు గ్రీష్మ, రాజేష్, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహణ

బీర్ పూర్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని చిత్ర వేణి గూడెం గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. మండల పశు వైద్యులు డాక్టర్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధికి తగ్గ చికిత్స తోపాటు మందులు పంపిణీ చేసినట్టు గ్రామ సర్పంచ్ చిక్రం మారుతి తెలిపారు. గ్రామంలో పశువులకు సంబంధించి ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉన్న అనారోగ్య లక్షణాలు ఉన్న వెంటనే సమీప పశు వైద్యులకు సమాచారం అందించాలని పశు వైద్యాధికారి సునీల్ సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ చిక్రం మారుతి ఉపసర్పంచ్ కుదిమేత గంగారం మరియు వార్డు సభ్యులు పశు పోషకులు మెస్రం, మాజీ ఉపసర్పంచ్ చిక్రం భీము ,తోడసం గంగు ,చక్రం దిలీప్ ,చిక్రం సురేందర్ ,గణేష్ సాయికుమార్ ,గోపాల మిత్రులు అరుణ్ కుమార్ భూమేష్ గ్రామం పశుపోషకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ టీచర్లకు ఈఎల్సి మంజూరు చేయాలి

డీఈఓకు తపస్ నేతల వినతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఉపాధ్యాయ వృత్యంతర శిక్షణలో పాల్గొన్న వారికి ఈఎల్సి మంజూరు చేయాలనీ తపస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోయినపల్లి ప్రసాద్ రావు కోరారు. మంగళవారం జగిత్యాల జిల్లా విద్యాధికారికీ తపస్ నేతలు ప్రసాద్ రావు, ప్రధాన కార్యదర్శి కొక్కుల రాజేష్ తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ రావు, రాజేష్ లు మాట్లాడుతూ 2025 వేసవి సెలవుల్లో ప్రభుత్వం జగిత్యాల జిల్లా ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమం నిర్వహించిందని వారు తెలిపారు. అయితే శిక్షణలో పాల్గొన్న టీచర్లందరికి ఈఎల్సి మంజూరు చేయాలనీ, ఇట్టి విషయంలో మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులకు తగు సూచనలు చేయాలనీ తపస్ నేతలు డీఈఓ ను కోరారు. కార్యక్రమంలో తపస్ జిల్లా బాధ్యులు రఘునందన్, రజినీకాంత్ లున్నారు.

## జిల్లా మెడికల్ రిప్రజెంటేటివ్ అధ్యక్షులుగా సునీల్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త




:జగిత్యాల జిల్లా మెడికల్ రిప్రజెంటివ్ కార్యవర్గ సమా వేశం మంగళవారం జిల్లా కేంద్రమైన జగిత్యాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టి యం ఎస్ ఆర్ యూ వర్కింగ్ కమిటీ రాము, రిటైర్డ్ సేల్స్ రిప్రజెంటివ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు మురళి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ చట్టాల వల్ల మెడికల్ రిప్రెసెంటివ్ లకు అన్యాయం జరుగుతుందన్నారు. వాటిని వెంటనే ఉపసంహరిం చుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నిక చేసుకున్నారు. అధ్యక్షులుగా కే. సునీల్, కార్యదర్శి వి. అరవింద్, కోశాధికారి వి. అనిల్, వైస్ ప్రెసిడెంట్లుగా నవీన్, శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీగా శ్యాంసుందర్, డి. శ్రావణ్ కుమార్ తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ రిప్రెసెంటివ్స్ ఉన్నారు.

## నూతన వాటర్ ట్యాంక్ నుండి త్రాగునీటి సరఫరా చేయండి

సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**రామగిరి, ప్రభాతవార్త:** తాగునీటి సరఫరా విషయంలో లక్ష్మీ నగర్ ప్లాట్లలోని 650 ఇంటి స్థలాలతో పాటు నూతన లద్నాపూర్ ఫ్లాట్స్ లోని 550 ఇంటి స్థలాలను కలుపుకొని, నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ నుంచి ఈ ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేయాలని స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలని కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులు వాటర్ ట్యాంక్ను పరిశీలించారు. సింగరేణి యాజమాన్యం రూ కోటి పది లక్షలతో నిర్మించిన ఐదు లక్షల గ్యాలన్ల వాటర్ ట్యాంక్ వృధాగా ఉంటుందని సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీరావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచంద్రరావు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై విచారణ జరిపి తాగునీటి ఎద్దడి తీర్చాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శి సంతోష్ వార్డు సభ్యులు పుణ్ణం మణితేజ, బత్తిని ప్రశాంత్, సూత్రం శ్రీధర్, గుగ్గిళ్ళ సోమయ్య, తాటికొండ మొగిలి, లక్ష్మారెడ్డి, బైరంగుల యాదగిరి, అలవాల రాజయ్య, సూత్రం నరేష్, పులిపాక రాజన్న, ఏకు రవీంద్ర, ఏకు సురేష్, బొగే సతీష్, దేవసాని రాజయ్య, ఎత్తడి నర్సయ్య, ఎండి, మొహిద్, బైరంగుల మంజుల, పద్మతో పాటు కాలనీకి చెందిన పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# అటు అభివృద్ధి ఇటు సంక్షేమం

మెట్ పల్లి,కోరుట్ల మున్సిపాలిటీలు కాంగ్రెస్ కైవసం.

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అటు అభివృద్ధి ఇటు సంక్షేమ పథకాలు అమలు చేయడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని,మున్సిపల్ ఎన్నికల్లో మెట్ పల్లి,కోరుట్ల మున్సిపల్ పీఠాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక అత్యధిక అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, అందులో భాగంగా మహిళ లకు ఉచిత బస్సు సౌకర్యం,200 యూనిట్ల కరెంటు ఉచితం,ఇందిరమ్మ ఇళ్లకు ఐదు లక్షల రూపాయలు నిధులు మంజూరు,రూ.500 సిలిండర్ సబ్సిడీ వంటి సంక్షేమ పథకాలు అమలయ్యాయని పేర్కొన్నారు.అలాగే



సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలనలో కోరుట్ల నియోజకవర్గంలో కోరుట్ల మున్సిపాలిటీలో రూ.18 కోట్ల 70 లక్షల రూపాయలు, మెట్పల్లి మున్సిపాలిటీకి రూ.18 కోట్ల డెబ్బై లక్షల అభివృద్ధి పనులు మంత్రి అడ్లూరి ప్రారంభించారని తెలిపారు.ప్రజల అందరి సహకారంతో పట్టణంలోని బడుగు బలహీన వర్గాల ప్రజల ఆకాంక్ష మేరకు మున్సిపాలిటీలు కైవసం చేసు కుంటున్నామని జువ్వాడి అన్నారు.ఈసమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు జెట్టి లింగం,తిప్పిరెడ్డి అంజిరెడ్డి,జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మైలారం లింబాద్రి,నాయకులు ఆకుల లింగారెడ్డి, ధ్యావనపెల్లి రాజారాం,రాజేశ్వర్ గౌడ్,జాజాలరాజగోపాల్,పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త

## ఎస్సారెస్పీ కాలువలో వ్యక్తి మృతదేహం లభ్యం

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**



మండల కేంద్రానికి చెందిన జింక గంగాధర్ అనే వ్యక్తి మృతదేహం ఎస్సారెస్పీ ప్రధాన కాలువలో లభించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 26న రాత్రి సమయంలో ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ ప్రధాన కాలువలో పడి గల్లంత కాగా మృతుడి సోదరుడైన జింక శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి అతని కోసం ఎస్సారెస్పీ కెనాల్ వెంబడి గాలిస్తుండగా మంగళవారం మధ్యాహ్నా సమయంలో ఇబ్రహీంపట్నం గ్రామ శివారులోని మృతుడి శవం లభ్యం అయింది అని పోలీసులు తెలిపారు. కాగా మృతదేహాన్ని సోదరుడు జింక శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ఇబ్రహీంపట్నం పోలీసులు తెలిపారు.

# పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ.

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** పార్టీల కతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు మంజూరి చేయడం జరుగుతుందని, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మెటుపల్లి పట్టణ,మండల పరిధిలో సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు చెక్కులు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలంకు రూ.14.లక్షలపై చిలుకు,పట్టణం చెందిన 70 మందికి రూ.14 లక్షల పై చిలుకు విలువగల సీఎం సహాయ నిధి చెక్కులు అందచేశామని పేర్కొన్నారు. అలాగే దాదాపు రెండు సంవత్సరాల నుండి రూ. ఐదు కోట్లకు పైగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందని,రాష్ట్రంలో కోరుట్ల నియోజకవర్గానికి అత్యధిక నిధులు మంజూరు అయ్యాయని,అలాగే మల్లాపూర్ మండలం గొర్రెపల్లి లో విద్యుత్ స్తంభం ఎక్కి విద్యుత్తు ప్రమాదానికి గురై,మృతిచెందిన బాధితుడి కుటుంబ సభ్యులకు రూ.ఐదు లక్షల బీమా చెక్కును ఇవ్వడం జరిగిందని తెలిపారు. పార్టీలకు అతీతంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఇవ్వడం జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ వచ్చాక అత్యధిక అభివృద్ధి పనులు జరిగాయని,ఇది ప్రజలు గెలిపించుకున్న ప్రజా ప్రభుత్వమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు జెట్టి లింగం,తిప్పిరెడ్డి అంజిరెడ్డి,జిల్లా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు మైలారం లింబాద్రి,మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి,నాయకులు ద్యావన పెల్లి రాజారాం,జెట్టి లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ

**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మెట్ పల్లి మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నేటి నుండి నామినేషన్ల స్వీకరిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒకటి నుండి తొమ్మిది వార్డులకు సంబంధించిన నామినేషన్లు దాఖలు చేసేందుకు మెప్మా భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్ లో నామినేషన్ల స్వీకరణకు కేటాయించినట్లు తెలిపారు. పదవ వార్డు నుండి 26వ వార్డులకు సంబంధించిన నామినేషన్లు మెప్మా భవనంలోని మొదటి అంతస్తులో నామినేషన్లు అధికారులు స్వీకరిస్తారని కమిషనర్ పేర్కొన్నారు.

# జమ్మికుంట మున్సిపాలిటీ బిజెపికి అప్పగిస్తే.. అభివృద్ధి అంటే చూపిస్తాం..

కాంగ్రెస్, బిఆర్ఎస్‌లను ఎన్నికల్లో తరిమికొట్టాలి..

బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి





**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అధికంగా మున్సిపాలిటీలు కైవసం చేసుకుంటుందని, జమ్మికుంట మున్సిపాలిటీని బిజెపికి అప్పగిస్తే అభివృద్ధి అంటే చేసి చూపిస్తామని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అనానునరు. మంగళవారం జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీల, పట్టణాల ముఖ చిత్రాన్ని మార్చడానికి నరేంద్రమోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్ల గడిచిన మున్సిపాలిటీల అభివృద్ధి కోసం ఒక్క పైసా ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. కేంద్ర ప్రభుత్వం 15వ ఫైనాన్స్ నిధుల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం నేడు మున్సిపల్ ఎలక్షన్స్ నిర్వహిస్తుందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడి ప్రభుత్వం పట్టణాల అభివృద్ధి కోసం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ఆ దిశలోనే పట్టణాలను అమృత్ స్కీంలలో చేర్చిందని, కేంద్ర ప్రభుత్వ నిధులతోనే మున్సిపాలిటీల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమన్నారు. కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కృషితో జమ్మికుంటలో ప్రభుత్వ డిగ్రీ, పిజీ కళాశాల మైదానంలో 6.5కోట్ల రూపాయల నిధులతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం కానుందని, జమ్మికుంటకే తలమానికంగా మారనుందన్నారు. ఉత్తర తెలంగాణ క్రీడకారులకు ఓవరం లాంటిదని, ఇక్కడ క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణను అంది స్తుందన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్‌జమ్మికుంటను మరింత అభివృద్ధి చేయాలని కృత నిశ్చయంతో ఉన్నారని, రైల్వేస్టేషన్‌ను పట్టణాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకురావడానికి తగిన కృషి చేస్తున్నారని తెలిపారు. నేడు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు అవకాశం ఇవ్వాలని కోరారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసిగిపోయి ఉనానరని ప్రజలంతా నేడు బిజెపి వైపు చూస్తున్నారన్నారు. జమ్మికుంట పట్టణ ప్రజల దీవెనలతో మున్సిపాలిటీలపై కాషాయజెండా ఎగురవేసి తీరుతామని కృష్ణారెడ్డి ధీమా వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి గోలి మసూద్ రెడ్డి, మాజీ జెడ్పిచైర్‌పర్సన్ కనుమల్ల విజయ గణపతి, బిజెపి జిల్లా మోర్చా కార్యదర్శి ఆకుల రాజేందర్, బిజెపి సీనియర్ నాయకులు పుప్పాల రఘు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్, పలు గ్రామాల సర్పంచులు కావిడి కుమరస్వామి, బైరెడ్డి వెంకటరమణారెడ్డి, పుప్పాల రాజారాంలతో పాటు వందలాది మంది బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు సన్మానం



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ చే ఉత్తమ అధికారిణిగా ప్రశంసా పత్రం అందుకున్న తహసీల్దార్ నీత ను పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో బిజెపి మండల అధ్యక్షులు కొమ్ముల రాజపాల్ రెడ్డి,జగ్గాసాగర్ సర్పంచ్ పుల్ల జగన్ గౌడ్ లు మంగళవారం వేర్వేరుగా సన్మానించారు.ఈకార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కో కన్వీనర్ గుంటుక సదాశివ్, నాయకులు మానాల బాలకృష్ణ,ద్యావనపల్లి సాగర్,చేపూరి రఘు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క - సారలమ్మ జాతర వద్ద వైద్య శిబిరం

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**



హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద నిర్వహించే సమ్మక్క - సారలమ్మ జాతర వద్ద భక్తుల, ప్రజల సౌకర్యార్థం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు హుజురా బాద్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు అన్నారు. మంగళవారం ఆయన జాతర ప్రదేశంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసే ప్రదేశాన్ని పరిశీలించి పలు సూచనలు, సలహాలు అందించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అనారోగ్యం కలిగిన వెంటనే వారికి మందులు, ఇతర సౌకర్యాలు కల్పించే విధంగా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవఖాన వైద్యురాలు డాక్టర్ జరీనా, హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, హెల్త్ అసిస్టెంట్ సత్యం తదితరులు పాల్గొన్నారు

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన తుమ్మల సిముదయ్య,రాజుల లక్ష్మి లకు మంజూరైనా సీఎం సహాయ నిధి చెక్కులను పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగ రావు మంగళవారం పంపిణీ చేశారు.ఈసందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతుగా సహకరిస్తానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల,ఎస్ సీ సెల్ అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి,నేరెళ్ల శ్రీనివాస్, ఆత్మకూరు గ్రామ శాఖ అధ్యక్షులు కాటిపెల్లి ప్రదీప్ రెడ్డి, నాయకులు తిపిరెడ్డి జీవన్ రెడ్డి, అంబటి చంద్ర మోహన్, కాన కట్టు రాజశేఖర్ తది తరులు పాల్గొన్నారు.



# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

సిరిసిల్ల అర్బన్, జనవరి 27,ప్రభాతవార్త. ఫిబ్రవరి 25 తేదీ నుంచి మార్చి 16 వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఛాంబర్ లో అదనపు ఎస్పీ డి.చంద్రయ్య తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో



సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శరత్ కుమార్, వైద్య ఆరోగ్య, ఎలక్ట్రిసిటీ, రెవెన్యూ, పోస్టల్, ఇంటర్మీడియట్ విద్య, ఆర్టీసీ సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

మున్సిపల్ కార్యాలయాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని ఇంచార్జి కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి, మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నామినేషన్ల స్వీకరణకు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు ఎన్ని కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారని, వాటిలో ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారని



మున్సిపల్ కమిషనర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు.నామినేషన్ల దాఖలు సమయంలో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, సహాయార్థం ప్రత్యేక హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఎన్ఓసీ కౌంటర్ ఏర్పాటు చేయాలని సూచించారు.సందర్శనలో మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలి

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**

సిరిసిల్ల మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించాలని మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ తుల ఉమా కోరారు. సిరిసిల్ల పట్టణంలోని 17వ వార్డులో బిఆర్ఎస్ వార్డు కార్యాలయాన్ని మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ తోనే సిరిసిల్ల అభివృద్ధి సాధ్యమైంది అన్నారు . సిరిసిల్ల పట్టణ అభివృద్ధిని గత బిఆర్ఎస్ పాలకవర్గంలో ఎంతో అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలిచేలా కేటీఆర్ అభివృద్ధి చేశారని అన్నారు . మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. కార్మికులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసిందని తెలిపారు. ఎన్నికల





మేనిఫెస్టోలో లేని సంక్షేమ పథకాలను అమలు చేశామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో 420 హామీలను అమలు చేయలేదన్నారు . 17వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి గుండ్లపల్లి నీరజ పూర్ణచందర్ లను వార్డు ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ , పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, గూడూరు ప్రవీణ్, చీటీ నర్సింగరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వల్లంపట్లలో గ్రామ సభ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని వల్లంపట్లలోసర్పంచ్ నేరెళ్ళ విజయ్ అధ్యక్షతన మంగళవారం గ్రామ సభ ఏర్పాటు చేశారు. గ్రామములోఉన్న వివిధ సమస్యలపై పాలకవర్గం సభ్యులతోసర్పంచ్ చర్చించారు.ప్రాధాన్యత క్రమములో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలనీ పాలకవర్గం నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి,ఉపసర్పంచ్ వంశీ,వార్డు సభ్యులు నరేందర్,సులోచన, రుచిత,వెన్నెల,అశోక్, శేఖర్,మధు,కళ, నాగరాజు,మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ కోసం శాశ్వత పరిష్కారం చూపాలి

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలములోని రహీంఖాన్ పేట బస్టాండ్ వద్ద గల డ్రైనేజీ కోసం శాశ్వత పరిష్కారం చేపట్టాలని బీజేపీ జిల్లా నాయకులు బత్తిని స్వామి పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ బస్టాండ్ వద్ద డ్రైనేజీ నిర్మాణం సక్రమంగా లేకపోవడంతో ప్రజలు,ఇతర గ్రామాల నుంచి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.ఇప్పటికైనా ప్రజల ఇబ్బందుల దృష్ట్యా సత్వరమే చర్యలు చెప్పట్టాలన్నారు.అంతే కాకుండా రహీం ఖాన్ పేట బస్ స్టాండ్ నుండి ఎర్నర్సు పల్లె వరకు రోడ్డు తాత్కాలిక మరమ్మతులు చేయాలన్నారు.

# మున్సిపల్ ఎన్నికల ముందు సిరిసిల్ల బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ కు రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్లు వెల్దండి దేవదాస్, దూస వినయ్ ,గౌడరాజు పద్మశాలి సంఘం అధ్యక్షులు దూడం శంకర్,నాయకులు మండల సత్యం,గోవిందు రవి, ఆడెపు భాస్కర్ లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ నేత కార్మికుల యారన్ డిపో కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందన్నారు . గత ప్రభుత్వం బకాయి పెట్టిన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసిందని గుర్తు చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వచ్చి పార్టీలో చేరడం జరిగింది అన్నారు.10 సంవత్సరాల పరిపాలనలో ప్రజలకు న్యాయం జరగలేదని ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమ దృష్టిలో ఉంచుకొని ప్రజాపాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. పాలిస్టర్ వస్త్ర వ్యాపార సంఘం పూర్తి మద్దతు కాంగ్రెస్ పార్టీకి ఉంటుందని వస్త్ర వ్యాపార నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, స్వరూప, గడ్డం నరసయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త



## ఘనంగా పోచమ్మ బోనాలు



**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ సిద్దోగ జాతర మహోత్సవాన్ని పురస్కరించుకొని గౌడ కులస్తులు పోచమ్మ బోనాలు ఘనంగా తీశారు.బైండ్ల వారి ఆటపాటలతో,శివసత్తులు శిగంఊగుతూ,యువకులు నృత్యాలు చేస్తూ పోచమ్మ తల్లి ఆలయానికి ర్యాలీగా వెళ్లి ప్రతి ఇంటి నుండి బోనం తీసి,గౌడ కులస్తులు మొక్కులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘ అధ్యక్షుడు నందగిరి మధు,ఉప సర్పంచ్ కొత్త సంతోష్,ఉపాధ్యక్షుడు కొత్త రవీందర్,ప్రధాన కార్యదర్శి కందుకూరు యాదగిరి,గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు..

## ఉపాధి హామీ పనులు ప్రారంభం



**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.తంగళ్ళపల్లి మండలం భరత్ నగర్ గ్రామంలో ఉపాధి హామీ పనులను సర్పంచ్ చిట్యాల దేవేంద్ర వెంకన్న ప్రారంభించారు.ఈ సందర్భంగా ఉపాధి కూలీలు ఈ అవకాశాన్ని వినియోగి ంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చేలకలపేల్లి భాను,అల్లెపు నరేష్, మెట్ వేణు,ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు..

## అంగన్వాడి విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణి



**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

మండలంలోని రేపాక గ్రామంలోగల అంగన్వాడీ కేంద్రం3లో ఉన్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కాత మల్లేశం మంగళవారం యూనిఫార్మ్స్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రం పిల్లలకు కూడా ప్రభుత్వం యూనిఫార్మ్స్ అందజేయడం హర్షించ దగ్గ విషయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోదాని మహేష్,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు అమరేందర్,స్రవంతి,అంగన్వాడి టీచర్ మీసాల హంసలీల,ఆయా జోగు అంజలి,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే జగిత్యాలకు అత్యధిక నిధులు కేటాయింపు

### 62.5 కోట్లు అభివృద్ధికై నిధులు మంజూరు

**-జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్రంలోనే ఎక్కడలేని విధంగా జగిత్యాలకు 62.5 కోట్ల నిధులు అభివృద్ధి పనులకు ప్రభుత్వం మంజూరు చేసిందని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు..జగిత్యాల పట్టణ మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూజగిత్యాల పట్టణ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ లో గెలిచి ప్రభుత్వంతో కలిసి పనిచేస్తున్న అన్నారు.రాష్ట్రంలోనే అత్యధిక నిధులు 62.5 కోట్లు జగిత్యాలకు మంజూరు అయ్యాయి అన్నారుసీనియర్ నాయకులు పని కట్టుకొని విమర్శలు చేస్తున్నారు జగిత్యాల పట్టణంలో సరైన మాస్టర్ ప్లాన్ లేక లేఅవుట్ లేక ఇష్టారీతిన నిర్మాణాలు చేపట్టారు గత అధికారుల నిరక్ష్యంల్ల ప్రధాన కారణం అభివృద్ధి జరగలేదన్నారుఎల్ ఎల్ గార్డెన్ దగ్గర కనీస రోడ్డు సౌకర్యం కోసం ఒక కోటి రూపాయలతో సీసీ రోడ్డు కు భూమి పూజ చేస్తే సీనియర్ నాయకులు దాన్ని పరిశీలించి కల్వర్టులేదని రోడ్డు వెడల్పు సరిగా వేస్తలేరని విమర్శలు చేసి చివరకు అభివృద్ధికి అడ్డంపడ్డారు.ధర్మసముద్రం నుండి చింతకుంట వరకు కాలువలు కబ్జాకు గురైంది ఎవరి హయంలో అని ప్రజలందరికీ తెలుసు. విమర్శ కోసం కాదు ప్రజలకు వివరణ కోసం చెప్తున్నా అన్నారు.సీనియర్ నాయకులు ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ని పరిశీలించి నాపై విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నా, కోరుట్ల మెట్పల్లి ధర్మపురి ఇంటిగ్రేటెడ్ మార్కెట్లు ఇంకా పూర్తి కాలేదు. ఇది రాష్ట్రస్థాయి సమస్య జగిత్యాలలో మాత్రమే పూర్తయి ఇక్కడ ప్రారంభించుకున్నాం .బీట్ బజార్ ప్రాంత రైతులు గంగపుత్రులు,జగిత్యాల రిటైల్ హోల్ సేల్ వ్యాపారస్తులు అందరితో మాట్లాడడం జరిగింది జిల్లా స్థాయి అధికారులతో సైతం మార్కెట్ ప్రారంభం గురించి చర్చించడం జరిగింది.ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కాంట్రాక్టర్ కు 9 కోట్ల బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి... సీనియర్ నాయకులు ఎలాంటి ప్రాథమిక సమాచారం లేకుండా ఇష్టారీతిన విమర్శలు చేస్తూ ప్రభుత్వం పై నా పై బురద జల్లే ప్రయత్నం చేస్తూ వారి హోదాను వారే దిగజార్చుకుంటున్నారు.వారి పై



నాకు గౌరవం ఉంది.ప్రజలు అన్ని గమనిస్తున్నారు. ఎమ్మెల్యేగా ఉండి యావర్ రోడ్డును 900 మీటర్ల మేర 100 ఫీట్ల వెడల్పు చేయడం జరిగింది , యావర్ రోడ్డు విస్తరణ కు పూర్తిగా కట్టుబడి ఉన్న .అసత్య ప్రచారాలు ఆరోపణలు ప్రజలు నమ్మరు సీనియర్ నాయకులు గతంలో రోడ్ల మంత్రిగా ఉండి అనంతారం బ్రిడ్జికి శంకుస్థాపన చేసి శిలాఫలకం గాలికి వదిలేశారు, పట్టణంలో 14 జోన్ల మార్పు చేయక అనుమతులు రాక ప్రజలు ఇబ్బంది పడ్డారు.ధరూర్ తాటిపల్లి బైపాస్ రోడ్డు రైల్వే గేట్ సమస్య తో 10ఏండ్లు మూతపడింది అన్నారు కాంట్రాక్టర్లు అనేకమంది టెండర్లు వేశారు పనులు మాత్రం చేయట్లేదు అలాంటి వారితో పనులు చేసి జగిత్యాల అభివృద్ధికి సహకరించండి. వారు కమిషన్లు ఇస్తే తీసుకుంటే నాకు ఎలాంటి ఇబ్బంది లేదు.నాకు అన్నివిధాలుగా ఆర్థికంగా మంచిగా ఉన్నా. గత 30 ఏళ్లుగా సాయిరాం కన్స్ట్రక్షన్స్ పనులు చేస్తుంది.కోనసీమ కన్స్ట్రక్షన్స్ వారు ఎన్నో పనులు చేశారు వారు ఎవరి మనిషి అని అందరికీ తెలుసు అన్నారు.జగిత్యాల పట్టణ అభివృద్ధి ధ్యేయంగా విస్తృతంగా సేవ చేయడానికి నాణ్యమైన పనులు చేపట్టడానికి ఎక్కడా లేనివిధంగా 4,500 నిర్మాణం కోసం ప్రభుత్వం తో కలిసి పనిచేస్తున్న.త్వరలోనే ధర్మపురి రోడ్డులో గంగపుత్రుల కోసం స్ట్రీట్ వెండింగ్ జోన్ కింద మున్సిపల్ ద్వారా వారికి షాపులు వేయిస్తాను అన్నారు.రాయికల్ జగిత్యాల పట్టణ అభివృద్ధికి టెండర్ లు ఇంకా ఆన్లైన్లో తెరిచి ఉన్నాయి సీనియర్ నాయకులు మీ దగ్గర వారితో టెండర్ వేయించి ,పనులు పూర్తి చేసి జగిత్యాల అభివృద్ధికి మీ వంతుగా కృషి చేయండి.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గట్టు సతీష్,దామోదర్ రావు,జిలానీ, దుమాల రాజ్ కుమార్,జగిత్యాల పట్టణ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ఉపాధ్యాయున్ని అభినందించిన జిల్లా కలెక్టర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 23 వరకు నిర్వహించిన దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో రెండవ స్థానం సాధించిన అభయ్ రాజును జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం అభినందించారు. జగిత్యాల జిల్లా రాయికల్ మండల కుమ్మరి పెల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న కడకుంట్ల అభయ్ రాజ్ తయారుచేసిన సూపర్ సైన్స్ కిట్ ఉపాధ్యాయ బోధనోపకరణాల విభాగంలో ప్రదర్శనకు ద్వితీయ బహుమతి లభించింది .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యా ప్రసాద్ అభయ్ రాజును అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిన్ పెల్లి ఆనంద్ రావు యాళ్ళ అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు పొన్నం రమేష్ రాయికల్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అంతడుపుల గంగరాజం రాపర్తి నరసయ్య జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య విద్యార్థుల విజయదుందుభి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు క్యాట్ లెవల్ పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి విజయ దుందుభి మోగించి ప్రభంజనం సృష్టించారు. ఇటీవల వెలువడిన క్యాట్ లెవెల్డ్ ఫలితాలలో 09 మంది విద్యార్థులు నగదు బహుమతిని, అదే విధంగా 40 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ సర్టిఫికెట్, మరో 7 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికెట్ పొందారు. ఈ పాఠశాల నుండి మొత్తం 56 మంది విద్యార్థులు ఎంపిక కావటం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి. సచిన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల కరీంనగర్ జోన్ ఎజీఎం రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, పాఠశాల డీన్ శ్రీనివాస్, ఐపిఎల్ ఇంచార్జ్ కిరణ్, ఒలంపియాడ్ ఇంచార్జ్ జ్యోతి, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## బ్రహ్మంగారి దేవాలయానికి 2.5 లక్షల గ్రానైట్ అందజేసిన జగిత్యాల డిఎస్పీ రఘు చందర్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పోసానిపేట గ్రామానికి చెందిన విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులచే నిర్మించు బ్రహ్మంగారి ఆలయానికి అడగగానే జగిత్యాల డి.ఎస్.పి దురిశెట్టి రఘు చందర్ 1500 స్క్వేర్ ఫీట్ల సుమారు 250000 విలువగల గ్రైనేట్ గ్రామస్తుల కోరిక మేరకు అందజేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ రఘుచందర్ కు పోసానిపేట గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



## రికన్సిలియేషన్‌ను త్వరగా పూర్తి చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్ లత**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఖరీఫ్ 2025-26 మార్కెటింగ్ సీజన్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న వరి మరియు గన్నీ సంచుల రీకన్సిలియేషన్ అంశాలపై విస్తృతంగా చర్చించారు.ఖరీఫ్ 2025-26 సీజన్‌కు సంబంధించిన వరి మరియు గన్నీ సంచుల రీకన్సిలియేషన్ పనులను ఈ నెల జనవరి చివరి నాటి వరకు తప్పనిసరిగా పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్ లత జిల్లా సహకార అధికారి మరియు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులకు స్పష్టమైన సూచనలు ఇస్తూ ఆదేశించారు. ఈ పనుల్లో ఎలాంటి నిరక్ష ్యంల్ల లేదా ఆలస్యం జరగకుండా సంబంధిత శాఖల మధ్య పరస్పర సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.అదేవిధంగా, రాబోయే రబీ 2025-26 మార్కెటింగ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని, వరి కొనుగోళ్లు సజావుగా జరిగేలా అన్ని విభాగాలు సమగ్రంగా సిద్ధంగా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్ లత సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రఘువరన్, జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ మరియు జిల్లా మేనేజర్, పౌర సరఫరాల సంస్థ, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి జితేందర్ రెడ్డి మరియు జిల్లా మార్కెటింగ్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత టీ షర్ట్స్ పంపిణీ

-ప్రభుత్వ పాఠశాలలకు సహాయం అందించడానికి

ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటా..

**-కమునూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్**

బీర్‌పూర్ ప్రభాతవార్త:




జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని కమ్మనూర్ గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు టీ షర్ట్స్ స్పోర్ట్స్ డ్రెస్లను ఉచితంగా అందజేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకొని పాఠశాలలో చదివే విద్యార్థులను టీ షర్ట్స్ పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులను ప్రోత్సహించడానికి ఎల్లప్పుడు ముందు ఉంటానని ప్రభుత్వ పాఠశాలలకు వీలైనంత సహాయ సహకారాలను అందిస్తూ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలను పేద విద్యార్థులను ప్రోత్సహించడనికి ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలని మన ఊరిలో మనబడి ని అభివృద్ధి చేసుకోవడం కంటే గొప్పకార్యం ఇంకోటి ఉండదని మన పిల్లల చదువు మన ఊరు మనబడి మన అభివృద్ధి ధ్యేయంగా ఎల్లప్పుడూ ముందుకు వెళ్లాలని తెలిపారు. గ్రామ ప్రజలకు ఉపాధ్యాయులకు యువతకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు గ్రామ ప్రజలు యువత పాల్గొన్నారు.

## ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ పై కలెక్టర్ సమీక్ష

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల** జిల్లా కలెక్టరేట్ లో కలెక్టర్ సత్యప్రసాద్ మంగళవారం రోజున జరిగిన ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ పై సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లాలోని ఎంఈఓ లకు,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులకు ప్రాథమిక పాఠశాల లో జరుగుతున్న ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం ప్రగతి పై చర్చించారు.మండలాల వారీగా పిల్లలు చదవడం,రాయడం,కూడికలు,తీసివేతలు, గుణకరాలు,భాగహారాలలో మండలాల వారీగా సమీక్ష చేసి,బుధవారం నుండి జరిగే ప్రాథమిక స్థాయి లో జరిగే సమావేశాలలో పాఠశాల వారీగా డేటా ను విశ్లేషించుకొని, ఉపాధ్యాయులకు లక్ష్యం నిర్దేశించి రాబోయే 40 రోజులలో అందరు విద్యార్థులు కనీస అభ్యసన స్థాయిలు సాధించేలా ప్రణాళిక వేసుకోవాలని, తిరిగి తరగతి గదులలో జరిగే బోధనాభ్యసన ప్రక్రియ ను పర్యవేక్షించాలని ఆదేశించారు.పదవ తరగతి లో పిల్లలు అందరూ ఉత్తీర్ణులు అయ్యేవిధంగా, వెనక బడిన పిల్లలకు ప్రత్యేక తరగతులలో సందేహాలను నివృత్తి చేసి 100 శాతం ఫలితాలను సాధించేలా కృషి చేయాలని దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమం లో డీఈవో కె. రాము, రాష్ట్ర పరిశీలకులు కావ్య,చంద్రశేఖర్ రెడ్డి,అన్ని మండలాల ఎంఈఓ లు, కాంప్లెక్స్ హెచ్ఎంలు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్ల పరిశీలన

**కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లాలోనికరీంనగర్మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 66 డివిజన్లకు, చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని 14 వార్డులకు, జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు, హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ నోటిఫికేషన్ ప్రక్రియ ఏర్పాట్లను పరిశీలించారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని సందర్శించి డివిజన్ల వారీగా నామినేషన్ల స్వీకరణకు ఏర్పాటు చేసిన కౌంటర్లను మంగళవారం పరిశీలించారు. అభ్యర్థులు వచ్చే మార్గం వెళ్లే మార్గం వేరువేరుగా ఉండాలని, నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ మున్సిపల్



అధికారులను ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలు పాటిస్తూ నామినేషన్లు స్వీకరించాలని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తామని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు.

# రేడియం స్టిక్కర్స్ లేని భారీ వాహనాల పై జరిమానాల విధింపు..

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**



జిల్లా రవాణాశాఖ డి.టి.సి పి.పురుషోత్తం ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం హెవీ వెహికల్స్ కు రెండు పక్కల, వాహనాల కు వెనక వైపు ఏ.ఐ.యస్ ప్రమాణాల తో కూడిన రిఫ్లెక్టివ్ టేప్స్ ని అంటించాలనే సుప్రీం కోర్ట్ మార్గదర్శకాల కు అనుగుణం గా, తెలంగాణ రాష్ట్ర రవాణాశాఖ ఉత్తర్వుల మేరకు కరీం నగర్ జిల్లా రవాణాశాఖ మోటార్ వెహికల్ ఇన్స్ పెక్టర్ రవికుమార్ పర్యవేక్షణ లో రవాణాశాఖ టీమ్ గోదావరి ఖని హైదరాబాద్ రాజీవ్ రహదారిపై తనిఖీల ను చేపట్టింది. ఈ కార్య క్రమం లో భాగం గా యమ్.వి.ఐ రవికుమార్ డ్రైవర్ల తో మాట్లాడుతూ రాత్రి వేళల్లో వాతావరణం మసక మసక గా వున్నప్పుడు టూ వీలర్లు, త్రీ వీలర్లు, ట్రాక్టర్లు, తదితర వాహనాల కు భారీ వాహనాలు కనపడక, మధ్య దూరాన్ని సరిగ్గా అంచనా వేయలేక పోవడం మూలాన రహదారుల పై వాహనాల వెనకవైపు, సైడ్ల లో ప్రమాదాలు జరుగుతున్నాయని, కాబట్టి అన్ని రకాల వాహన దారులు తమ తమ వాహనాల కు రవాణాశాఖ నియమాలను అనుసరించి తప్పని సరిగా రిఫ్లెక్టివ్ టేప్స్ అంటించుకోవాలని తద్వార 29 నుండి 41 రోడ్డు ప్రమాదాల ను నివారించవచ్చని సుప్రీం కోర్ట్ చెప్పిందని తెలియ జేసారు. లేని పక్షం లో వాహనాల కు రెన్యూవల్ మరియు ఫిట్ నెస్ ధృవ పత్రాలు జారీచేయడం జరగదని హితవు పలికారు. తక్కువ నాణ్యత తో కూడిన టేప్స్ ని అతికిస్తే అవి పనిచేయవని, వాటి నాణ్యత ను క్యూ ఆర్ కోడ్ తో నిర్ధారించి రిజెక్ట్ చేయడం జరుగుతుంది, కావున అందరూ డాట్.సి.టు సర్టిఫైడ్ టేప్స్ నే అంటించాలని వాటి ఖరీదు చాలా తక్కువ గానే ఉంటుందని ,అవి వెలగ డానికి ఏ ఇంధనమూ, విద్యుచ్ఛక్తి లాంటి ఖర్చుల సలే వుండవు కాబట్టి వాహనాల యజమానులంతా తప్పని సరిగా ఈ నిబంధన ను పాటించి రోడ్ల పై జరుగుతున్న ప్రమాదాల నివారణ కు సహకరించాలని కోరారు. భారీ వాహనాల కు అనివార్యం గా అంటించాల్సిన రిఫ్లెక్టివ్ టేప్స్ ఎన్ ఫోర్స్ మెంట్ కార్య క్రమం లో భాగం గా రేడియమ్ స్టిక్కర్స్ లేని ఆరు భారీవాహనాల పై కేసులు రాయడం జరిగింది. ఈ కార్య క్రమం లో రక్షణ రోడ్ సేఫ్టీ ఫౌండేషన్ కో ఆర్డి నేటర్ డాక్టర్ నీలం సంపత్, ఏ.యమ్.వి.ఐ లు,స్రవంతి ,హరిత లతో పాటు రవాణాశాఖ కానిస్టేబుల్స్ మరియు హోం గార్డ్ లు పాల్గొన్నారు.

# మండల ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గడ్డి గణేష్

**-ప్రధాన కార్యదర్శి రాపాక ప్రవీణ్**

**మానకొండూర్ , ప్రభాతవార్త:**



మానకొండూరు మండలంలో ఇటీవల ఎన్నికైన ఉప సర్పంచులు సమావేశం నిర్వహించి, ఉప సర్పంచుల ఫోరం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మానకొండూర్ మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా గడ్డి గణేష్ (చెంజర్ల), ప్రధాన కార్యదర్శిగా రాపాక ప్రవీణ్ (లక్ష్మీ పూర్), ఉపాధ్యక్షులుగా మర్రి కుమారస్వామి (లలితాపూర్) ఇడుముల సంపత్ (గంగిపల్లి), కార్యదర్శిగా వేల్పుల కొమరయ్య (రంగపేట) కార్యవర్గ సభ్యులుగా పోలవేణి శ్రీలతరాజేష్ (ఖాదరగూడెం), కొండ్ర సాయి ప్రియా శేఖర్ (మానకొండూర్), ఆడేపు శ్రీలతరమేష్ (నిజాయితీగూడెం), డొల్ల సతీష్ (శంషాబాద్), దాడి కార్తీక్ (దేవంపల్లి), దాడి సతీష్ (అన్నారం), మేకల మహేందర్ (శ్రీనివాస్ నగర్), బాకారపు రాములు (వన్నారం), జిల్లెల్ల రజిత రాజు(ఈదులగట్టపల్లి) పేరువేని అజయ్ (పేద్దురుపల్లి) నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గడ్డి గణేష్ మాట్లాడుతూ... పార్టీలకు అతీతంగా ఉపసర్పంచులకు కోసం ఎల్లవేళలా పనిచేస్తానని అన్నారు. నా నియమకానికి సహకరించిన మండల ఉప సర్పంచులకు గడ్డి గణేష్ కృతజ్ఞతలు తెలిపారు.

# రేణికుంటలో ఉచిత కరాటే శిక్షణ

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**





తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో కుంగ్ఫు కరాటే ఉచిత శిక్షణ తరగతులను మంగళవారం సర్పంచ్ ఎలుక అంజనేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలు,పిల్లల్లో పెరుగుతున్న భయం,యువతలో తగ్గుతున్న క్రమశిక్షణను చూస్తే ఆత్మరక్షణ ప్రతి ఒక్కరికీ అవసరం అనేది స్పష్టంగా అర్థమవుతుందాని గ్రామంలోని విద్యార్థి,విద్యార్థులకుకుంగ్ ఫు లాంటి యుద్ధకళలు నేర్పితే మన పిల్లలు ఆరోగ్యంగా,ధైర్యంగా స్వావలంబనతో ఎదుగుతారనే ఆలోచనతో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని గ్రామంలోని తల్లిదండ్రులు తప్పకుండా తమ పిల్లలను ఉచిత శిక్షణకు పంపించి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలాని కోరారు. కార్యకమంలో సర్పంచ్ ఎలుక అంజనేయులు, మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి, వార్డు సభ్యులు బోయిని శంకరయ్య,కొర్రి వంశీ, బావండ్ల ప్రవీణ్, కనపర్తి చంద్రశేఖర్ నాయకులు చెవుల తిరుపతి, ఖాతా రవి, తమ్మనవేని శ్రీనివాస్, ఎలుక సుమన్ కొత్వలి కిరణ్ కాల్వ సురేష్,కుంగ్ఫు మాస్టర్ ఎలగందుల శ్రీనివాస్ పాల్గొన్నారు

# కరీంనగర్ వార్త

## క్రికెట్ టోర్నమెంట్ విజేత అంబేద్కర్ టీం

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మండలంలోని వెల్ది గ్రామంలో మునిగల్ల నవీన్ స్మారకర్థం నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ టీం ఘన విజయం సాధించింది. గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాలా కిషన్ రావు, ఉప సర్పంచ్ రుద్రవరం సాయికుమార్ చేతుల మీదుగా గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు, నగదును అందజేశారు. మునిగల్ల నవీన్ స్మారకార్థం తన సోదరుడు మునిగల్ల ప్రవీణ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో 10 టీములు పాల్గొన్నాయి,గణతంత్ర దినోత్సవ వేడుక సందర్భంగా గ్రామానికి చెందిన గణేష్ టీం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ టీం ఫైనల్ మ్యాచ్ లో తలబడ్డాయి. క్రీడలో తమ ప్రతిభను కనబరిచి టోర్నమెంట్ లో వెల్ది అంబేద్కర్ టీం గెలుపొందారు. మొదటి బహుమతిగా గెలుపొందిన అంబేద్కర్ టీంకు నవీన్ స్మారకర్థం సోదరుడు ప్రవీణ్ రూ . 5116/, గ్రామ సర్పంచ్ కిషన్ రావు రు.5116/, గ్రామ ఉపసర్పంచ్ సాయికుమార్ రూ . 2116/ మొత్తం 12,348 / వేల రూపాయలను అందజేశారు. అలాగే రెండో బహుమతి గణేష్ టీం కు గ్రామానికి చెందిన కోరుకంటి మధుసూదన్ రావు (ఎన్ఆర్ఐ) రు . 2116/ అందజేసినట్లు టోర్నమెంట్ నిర్వాహకులు ఎడ్ల ప్రభు, గడమల్ల అభిలాష్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు . ప్రతి యువత క్రీడాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. యువత క్రీడలలో గ్రామస్థాయి నుండి జాతీయస్థాయి వరకు రాణించాలన్నారు. టోర్నమెంట్లో గెలుపొందిన అంబేద్కర్ టీం ను సర్పంచ్, ఉపసర్పంచ్ ప్రత్యేకంగా అభినందించారు. టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి క్రీడాకారునికి మాసం రవితేజ 120 షీల్డ్ ను అందజేశారు. విన్నర్, రన్నర్ బహుమతులను జాగిరం శ్రీకాంత్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జేరిపోతుల సతీష్, నూతి శ్రీనివాస్, రుద్రవరం ప్రభాకర్, కోరు కంటి మధుసూదన్ రావు, ననుమాల బాబురావు, గంప చంద్రమోళి, బత్తిని పరుశరాములు, వార్డు సభ్యులు, గ్రామస్తులు యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## వినియోగంలోకి మరిన్ని మున్సిపల్ వాహనాలు

**కరీంనగర్ కార్పొరేషన్,ప్రభాతవార్త:**

రానున్న వేసవి సందర్భంగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రజల తాగునీటి అవసరాలు తీర్చేందుకుగాను, చెత్త సేకరణకు అవసరాలకు తగిన విధంగా మరికొన్ని వాహానాలను మున్సిపల్ కార్పొరేషన్ వినియోగంలోకి తెచ్చింది. మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కోర్టు చౌరస్తా వద్ద వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో 35 ట్రాక్టర్లు, 25 ట్రాలీలు, 10 స్వచ్ఛ ఆటోలు, 10 వాటర్ ట్యాంకర్లను వినియోగం లోకి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్.ఈ రాజ్ కుమార్, ఈఈ సంజయ్ కుమార్, డీఈ లచ్చిరెడ్డి, ఏఈ బీమ్ వర్ధన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ దిలీప్ కుమార్,ఎంహెచ్ఓ సుమన్ పాల్గొన్నారు.



# ఉపాధి కూలీల ఆగ్రహానికి.. భారత ప్రభుత్వం తలొగ్గాల్సిందే..

### కాంగ్రెస్ నేత ప్రణవ్
### గ్రామాగ్రామాన.. జీ రామ్‌జీ పథకం రద్దుకు పంచాయితీల ఏకగ్రీవ తీర్మాణాలు..
### హుజురాబాద్ నియోజకవర్గంలో ఉవెత్తున ఎగిసిన.. నిరసనలు..

**జమ్మికుంట ప్రుజురాబాద్, ప్రభాతవార్త:** స్వాతంత్ర్యం సాధించిపెట్టిన మహాత్మగాంధీని.. భారత ప్రజల గుండెల్లో నుండి తీసివేయడానికి నాడు స్వాతంత్ర్య పోరాటంలో లేని భారతీయ జనతా పార్టీ నేడు రాజకీయ కక్షలతో కాంగ్రెస్ పార్టీ న్యాయపోరాటాలను ఎదురుకోలేక దేశంలోని ఉపాది కూలీల పొట్టకొట్టేందుకు కుట్రలు పొందుతుందని, 2020నాటి రైతు వ్యతిరేకం లాంటి ఉద్యమాలు చేపట్టి ఇప్పుడు ఉపాధి కూలీల ఆగ్రహానికి భారత బిజెపి ప్రభుత్వం తల ఒగ్గాల్సిందేనని టిపిసిసి ఉపాధ్యక్షులు, కరీంనగర్ జిల్లా అబ్జర్వర్ నమిండ్ల శ్రీనివాస్, టిపిసిసి అబ్జర్వర్ మహ్మద్ గౌస్, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌లు బిజెపి ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. మంగళవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని చెల్పూర్, తనుగుల, లక్ష్మాజిపల్లి, లస్మక్కపల్లి గ్రామాలలో గ్రామ పంచాయితీల ఆధ్వర్యంలో పంచాయితీ సర్వసభ్య సమావేశాలు నిర్వహించి, అశేశంగా తరలివచ్చిన మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఉపాధి కూలీలు, మేధావులు, యువత పంచాయితీలకు అధిక సంఖ్యలో హజరుకాగా, ముఖ్యఅతిథులుగా వచ్చిన పిసిసి ఉపాధ్యక్షులు, జిల్లా అబ్జర్వర్ నమిండ్ల శ్రీనివాస్, టిపిసిసి అబ్జర్వర్ మహ్మద్ గౌస్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, పిసిసి అదికార ప్రతినిధి పత్తి కృష్ణారెడినడ జీ రామ్‌జీ పథకం ద్వారా కూలీలకు జరిగే అన్యాయాలను పరోక్షంగా కేంద్ర ప్రభుత్వం వారి పొట్టకోట్టే తీరుతెన్నులను సమావేశంలో ఏ కరువు పెట్టారు. హుజురాబాద్ మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీలో జరిగిన సమావేశానికి గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి అధ్యక్షత వహించగా, కాంగ్రెస్ శ్రేణులు అధిక





సంఖ్యలో హజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనాలోచితమైన నిర్ణయాలు చేస్తూ.. దేశ ప్రజలను అయోమయానికి గురి చేస్తుందన్నారు. 2006లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశవ్యాప్తంగా దారిద్రరేఖకు దిగువన ఉన్న రెక్కాడితే కానీ, డొక్కాడని పేద పజల కోసం అప్పటిభారత ప్రధాని స్వర్గీయ మన్మోహాన్ సింగ్ దేశానికి స్వాతంత్ర్యం సాధించిన పెట్టిన మహాత్మగాంధీ పేరు చరిత్రలో చిరస్థాయిగా పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయేందుకు కాంగ్రెస్ పార్టీ ఆగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాందీల సూచనలతో మహాత్మగాంధీ జాతీయ ఉపాది హామీ పథకాన్ని (నరేగా) దేశం నలుమూలాల సంవత్సరానికి వంద రోజుల ఉపాది హామీ పనులు కల్పిస్తూ.. ఏ గ్రామంలోని ప్రజలు ఆ గ్రామంలోనే ఆ గ్రామ ప్రజలకు ఉపయోగపడే సాముహికంగా గ్రామ గ్రామానికి ఉపయోగపడే పనులు చేపట్టి ఉపాది పొందేవారని కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ వివరించారు. బిజెపి ప్రభుత్వం గాంధీ అంటేనే.. కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకునే వ్యక్తి అని, గాంధీ చెప్పగానే దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గుర్తు చేసు కుంటున్నారని, ప్రజల నుండి కాంగ్రెస్ పార్టీని దూరం చేయలన్న కుట్రతో మహాత్మగాంధీ ఉపాది హామీ పథకాన్ని రద్దు చేస్తున్నారని ఈ ఒక్క కుటిల ప్రయత్నాన్ని భారత ప్రభుత్వం విరమించుకోవాలని ఒడితల ప్రణవ్ డిమాండ్ చేసారు. దేశంలో మూడు రాష్ట్రాలలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు కాకుండా దేశవ్యాప్తంగా ఉపాధి హామీ పనిచేసుకునే జీవించే వారంత రైతాంగాన్ని, ఉద్యోగులను, యువతి, యువకులను కలుపుకుని పోరాటానికి సిద్దమవుతున్నారని ప్రణవ్ బాబు తేల్చిచెప్పారు. జీ రామ్‌జీ పథకాన్ని రద్దు చేసేంతవరకు కాంగ్రెస్ పార్టీ ఉద్యమం ఆగదన్నారు. ఉపాధి హామీ పథకంలో నాడు వందశాతం నిదులు కాంగ్రెస్ ప్రభుత్వం భరిస్తే.. నేడు బిజెపి ప్రభుత్వం ఒక కుట్రపూరితంగా కేంద్రం 60శాతం, 40 శాతం రాష్ట్రాల వాటాధనం భరించాలని రాష్ట్రాలపై రుద్దడం ఇది కుట్రకాదని ఒడితల ప్రణవ్ ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో గ్రామాగ్రామాన జీ రామ్‌జీ పథకం రద్దుకు తీర్మాణాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తున్నామని ఒడితల ప్రణవ్ తేల్చిచెప్పారు. హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక మండలాల పరిధిలో ఈ కార్యక్రమం రాత్రి పొద్దుపోయేవరకు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో చెల్పూర్ గ్రామ ఉప సర్పంచ్ నేరేళ్ల శ్రీనివాస్‌గౌడ్, వెంకట్రావ్‌పల్లి గ్రామ సర్పంచ్ పత్తి అనిత కృష్ణారెడ్డి, సింగాపూర్ గ్రామ సర్పంచ్ కల్వాల సంపత్, మాందాడిపల్లి గ్రామ సర్పంచ్ వేల్పుల విజయకుమారస్వామి, తుమ్మనపల్లి గ్రామ సర్పంచ్ అన్నాడి మాధవి రవీందర్‌రెడ్డి, అంబేద్కర్ నగర్ గ్రామ సర్పంచ్ ఇమ్మడి దయాకర్, కనుకులగిద్దె గ్రామ సర్పంచ్ మొలుగు సంధ్యారాణి సంపత్, కాట్రపల్లి గ్రామ సర్పంచ్ పెరుమాండ్ల హైమ భిక్షపతి, బీంపెల్లి గ్రామ సర్పంచ్ వాసాల శ్రీనివాస్‌లతో పాటు చెల్పూర్ గ్రామపంచాయితీ వార్డు సభ్యులు, హుజురాబాద్ మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొలుగూరి కిరణ్, జిల్లా కాంగ్రెస్ మహిళా ఉపాధ్యక్షురాలు లంకదాసరి లావణ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పుల్లరాధ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆలేటి సుశీల, చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచులు ఉదయమర్రి కృష్ణమూర్తి శర్మ, పొలంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నేరేళ్ల మహేందర్‌గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గన్ను అశోక్‌లతో పాటు వందలాది మంది కూలీలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.




# సమ్మక్క జాతరలో చట్టానికి అతీతంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు

-- ఏసిపి మాధవి



**వీణవంక, ప్రభాత వార్త:** సమ్మక్క - సారలమ్మ జాతరలో చట్టానికి అతీతంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోబడతాయని ఏసిపి మాధవి హెచ్చ రించారు. మంగళవారం వీణవంక మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న సమ్మక్క - సారలమ్మ జాతరలను హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మి నారాయణ క్షేత్రస్థాయిలో పరి శీలించారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ జాతర పేరుతో గందర గోళం, మద్యం సేవనం, అసాంఘిక కార్యకలాపాలు, ట్రాఫిక్ అడ్డంకులు సృష్టిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని ఆయన కఠినంగా హెచ్చ రించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యంగా ముందస్తుగా భారీ బందోబస్తు, ప్రత్యేక పోలీస్ బృందాలు, నిఘా చర్యలు అమలు చేస్తున్నామని తెలిపారు. జాతరను అడ్డుపెట్టుకుని అవాంఛనీయ ఘటనలకు పాల్పడే వారిని ముందుగానే గుర్తించి అదుపులోకి తీసు కుంటామని పేర్కొన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించి జాతరను ప్రశాం తంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలీసుల సూచనలు అతిక్రమిస్తే ఎలాంటి సడలింపులు ఉండవని హెచ్చరించారు. వారి వెంట వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ సురంజనా...ఇదేం పొలిటిక్ ఆపరేషన్..?

### కాంగ్రెస్‌కు బిగ్‌షాక్..
### బిఆర్ఎస్‌లో చేరిన డాక్టర్ సురంజన్..

**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** వైద్యో నారయణో హరి అన్నారు పెద్దలు.. వైద్య వృత్తిలో ఈ డాక్టర్ పేదల పెన్నిదే.. రాజకీయ రణరంగంలో ఈయన మొదటి మెట్టులోనే ఉన్నాడు.. 10రోజుల్లో 25ఏళ్ల రాజకీయ రణరంగంలో ఉండి తలలు పండిన నేతలను ఆలోచనలో ముంచెత్తిన డాక్టర్ సురంజనా.. వైద్య వృత్తిలో ఇదే పొలిటికల్ ఆపరేషన్.. మీ వైద్య వృత్తిలో అనేకమైనటువంటి ఆపరేషన్‌లు ఉన్నాయి. హైడ్రిసిల్, హెర్నియా, వ్యాసక్టమి, ట్యూబెక్టమి, సిజేరియన్, ఇస్ట్రేక్టమి, గాల్‌బ్లడర్, బైపాస్ సర్జరి వైద్య శాస్త్రంలో ఇన్ని రకాల ఆపరేషన్‌లు ఉండగా, ఇంకెన్నో రకాలు ఆపరేషన్‌లు ఉండగా ఒక్కసారిగా మంగళవారం ఉదయం కాంగ్రెస్ పార్టీలో ప్రచారం నిర్వహించి,..? సాయంత్రానికల్ల కాంగ్రెస్ పార్టీకి బిగ్‌షాక్ ఇచ్చి, బిఆర్ఎస్ పార్టీలో హుజురాబాద్ బిఆర్ఎస్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి సమక్షంలో గులాబి కండువా డాక్టర్ సురంజన్ కప్పుకోవడంతో ఒక్కసారిగా జమ్మికుంటలో రాజకీయంగా చర్చానీయాంశంగా మారిపోయింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. డాక్టర్ సురంజన్ జమ్మికుంట పట్టణంలో పేరున్న వైద్యుడు.. పేదల వైద్యుడు అన్న గుర్తింపు ఉంది. రాజకీయాల్లోకి రావాలన్న సంకల్పబలం ఎక్కడ నాటుకుందో తెలియదు కానీ, కాంగ్రెస్ పార్టీ బడానేతల సహాకారంతో స్థానిక నేతలకు సమాచారం ఇచ్చుకుని రాత్రికి రాత్రే అధికార కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా ప్రకటింపజేసుకుని కాంగ్రెస్‌లోని తలలు పండిన నేతలతో





వారం రోజులు ప్రచారం నిర్వహించాక, ఏం జరిగిందో..? ఎలా జరిగిందో..? ఒక్కసారిగా డాక్టర్ సురంజన్ ఉదయం తూర్పున ఉదయించిన సూర్యుడు సాయంత్రం పడమర అస్తమించకముందే బిఆర్ఎస్ పార్టీలో చేరి గులాబి కండువా కప్పుకోవడం ఖచ్చితంగా ఇది పొలిటికల్ ఆపరేషనే అని మున్సిపాలిటీలోని ప్రజలు చర్చోపచర్చలుగా చెప్పుకుంటున్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి విడుదల చేసిన ప్రకటనలో డాక్టర్ సురంజన్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి అనుకున్న స్థాయిలో ప్రజల్లో ఆధారణ లేదని జమ్మికుంట మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచే అభ్యర్థులే కరువయ్యారని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీలో తాను ఇష్టపూర్తిగా చేరానని పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పారని డాక్టర్ సురంజన్ వెల్లడించారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆధ్వర్యంలో హుజురాబాద్ నియోజకవర్గం పూర్తి స్థాయిలో అబివృద్ధి చెందుతుందని ఆ నమ్మకం తనకు ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ గడిచిన రెండు సంవత్సర కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలు నేరవేర్చలేదని డాక్టర్ సురంజన్ తన ప్రకటనలో ఆరోపించారు. రానున్న రోజుల్లో అటు రాష్ట్రంలోను, ఇటు హుజురాబాద్‌లోను బిఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి వస్తుందని డాక్టర్ సురంజన్ జోస్యం చెప్పారు. తాను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగానే 16వ వార్డు నుండి పోటీలో నిలిచి, ప్రజల ఆశీస్సులతో గెలుపొందుతానని డాక్టర్ సురంజన్ ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, పోడేటి రామస్వామి, కరీంనగర్ జిల్లా కెడిసిసి మాజీ వైస్ చైర్మన్ పింగిలి రమేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సరిగొమ్ముల వెంకటేష్, దిలీప్, రమేష్, భాస్కర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రామగుండంలో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు

### 28 నుంచి 30 వరకు కేంద్రాల్లో రిటర్నింగ్ అధికారులు

గోదావరిఖని ,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన షెడ్యూల్ ప్రకారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ నెల 28 నుంచి 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారాలను స్వీకరిస్తారని అదనపు జిల్లా ఎన్నికల అధికారి, నగర పాలక సంస్థ కమిషనర్ తెలిపారు.నగరంలోని వివిధ డివిజన్లకు అనుగుణంగా ప్రత్యేక నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.ముబారక్ నగర్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 25, 26, 27, 28, 29, 30 డివిజన్లకు,ఎన్‌టీపీసీ టిటిఎస్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 1, 21, 22, 23, 24, 31, 32, 33, 48, 49 డివిజన్లకు నామినేషన్లు స్వీకరిస్తారు.సప్తగిరి కాలనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2, 3, 4, 5, 6, 7, 34, 35 డివిజన్లు,అశోక్‌నగర్ ఉర్దూ మీడియం జిల్లా పరిషత్ స్కూల్‌లో 46, 47, 50, 51, 58, 59, 60 డివిజన్లకు ఏర్పాట్లు చేశారు.గాంధీనగర్ సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో 8, 9, 10, 36, 37, 38, 39, 40 డివిజన్లు,జవహర్‌నగర్ గ్రూప్ వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్‌లో 11, 12, 41, 42, 43, 52, 53, 54 డివిజన్ల నామినేషన్లు స్వీకరిస్తారు.తిలక్‌నగర్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో 13, 44, 45, 55, 56, 57 డివిజన్లు,8 ఇంక్లైన్ కాలనీలోని ఎన్‌సీఓఏ క్లబ్‌లో 14 నుంచి 20 వరకు ఉన్న డివిజన్ల నామినేషన్లు తీసుకుంటారు.నామినేషన్ ఫారాలు ఆయా కేంద్రాల్లో అందుబాటులో ఉంటాయని, 30వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు పూరించిన ఫారాలను సమర్పించాలని అధికారులు సూచించారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

## బిసిలకు ప్రాధాన్యం కల్పించండి... సత్తా చాటి చూపుతాం



పెద్దపల్లి, ప్రభాతవార్త:

మున్సిపల్ ఎన్నికల్లో బిసిలకు మరింత ప్రాధాన్యం కల్పిస్తే సత్తా చాటి చూపుతామని బిఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్‌కు బీసీ జాతీయ కోఆర్డినేటర్ స్వామి వివేక్ పటేల్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కెటిఆర్‌ను ఆయన కలిశారు. మున్సిపల్ పోరులో బిసిలకు అత్యధిక స్థానాలు కేటాయించాలంటూ కోరారు. పెద్దపల్లి మున్సిపాలిటీలో బిసి జనాభా అధికంగా ఉన్న నేపథ్యంలో బిసిలకు అత్యధిక స్థానాలు కేటాయించాలని, ఇటీవల జరిగిన పంచాయితీ ఎన్నికల్లో రాష్టంలోనే పెద్దపల్లి జిల్లాలో బిసిలు అత్యధికంగా గెలిచిన విషయాన్ని గుర్తు చేసారు. జనరల్ స్థానంలో సైతం బిసిలకు అవకాశం కల్పిస్తే పెద్దపల్లి జిల్లాలోని బల్దీయాలను బి ఆర్ ఎస్ పార్టీ కైవసం చేసుకోవచ్చని కెటిఆర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన కెటిఆర్ బిసిలకు తగిన ప్రాధాన్యం ఇస్తున్నామని, అలాగే రామగుండం కార్పొరేషన్ సహా, పెద్దపల్లి, సుల్తానాబాద్, మంథని మున్సిపాలిటీలలో ఎక్కువ స్థానాలు బిసిలకు కేటాయించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు స్వామి వివేక్ పటేల్ తెలిపారు. బి ఆర్ ఎస్ కార్యకర్తలు సమష్టిగా, సమన్వయం చేసుకుంటూ పని చేసి మెజార్టీ స్థానాల్లో సీట్లు గెలిచి పెద్దపెల్లి జిల్లాలోని మున్సిపాలిటీలపై మరోసారి గులాబీ జెండా ఎగురవేయాలని కెటిఆర్ సూచించారని ఆయన తెలిపారు.

## కొలనూరు సమ్మక్క జాతర ఏర్పాట్లను పరిశీలించిన. తహసిల్దార్, సిఐ

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కొలనూరు సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను రెవెన్యూ పోలీసు అధికారులు మంగళవారం పరిశీలించారు. జనవరి28 నుండి 30 వరకు జరగనున్న సమ్మక్క జాతర ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఇబ్బందులు జరగకుండా పార్కింగ్ తో పాటు ఏర్పాట్లను వారు పరిశీలించినారు ఓదెల తాసిల్దార్ ధీరజ్ కుమార్, సుల్తానాబాద్ సి ఐ సుబ్బారెడ్డి, పోత్కపల్లి దీకొండ రమేష్ లతో పాటు జాతర కమిటీ నిర్వాహకులు స్థానిక నాయకులు జాతర చుట్టూ ఏర్పాటుచేసిన ఏర్పాట్లను పరిశీలించారు. జాతర వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి,ఎస్ఐ దీకొండ రమేష్ లు ద్విచక్ర వాహనంపై చుట్టుపక్కల ఏర్పాటుచేసిన ప్రాంతాలను పరిశీలించారు. జాతర ఆవరణలో పరిశుభ్రతపై తగు చర్యలు తీసుకోవడానికి స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ తో పాటు మండలంలోని పలువురు జిపి కార్యదర్శులను ప్రత్యేకంగా నియమించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి స్థానిక సర్పంచ్ పల్లె కనకయ్య తోపాటు స్థానిక నాయకులు ఉన్నారు.

### కార్మిక శ్రేయస్సు కోరుకునేది కేవలం టిబిజికెఎస్ మాత్రమే

యూనియన్ ఆర్జీ 3 ఉపాధ్యక్షుడు సాంబయ్య

**రామగిరి, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికుల శ్రేయస్సు కోరుకునేది కేవలం టిబిజికెఎస్ మాత్రమేనని యూనియన్ ఆర్జీ 3 ఉపాధ్యక్షుడు సాంబయ్య అన్నారు. సింగరేణి ఆర్జీ 3, ఎపిఎ ఏరియాలలో టిబిజికెఎస్ 24వ ఆవిర్భావ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన యూనియన్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. గతంలో గుర్తింపు సంఘంగా 70కి పైగా హక్కులను సాధించిన ఘనత టిబిజికెఎస్ యూనియన్‌దేనని కొనియాడారు. పింగిలి సంపత్ రెడ్డి, గిటుకు శ్రీనివాస్, అల్లం తిరుపతి, సైన్ల సత్యనారాయణ, వేముల రవిశంకర్, దేవ శ్రీనివాస్, చిప్ప సురేష్, పాశం శ్రీనివాస్ రెడ్డి, వీరగోని సంతోష్, భోగం పూర్ణాకర్ ,శ్రీకాంత్ రావు, చంద్రశేఖర్, పోతరాజు రవి వివి గౌడ్, మాదాసు చంద్రయ్య, తిప్పారపు తేజ కుమార్, పూసాల శేఖర్, కొప్పుల సురేష్, గట్టు శ్రీనివాస్, పొన్నం సదానందం, శివశంకర్, రాములు, బుద్దే ఉదయ్, నరసింహారావు అశోక్ తదితరులున్నారు.

### నిరుద్యోగ యువతకు వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ శిక్షణ

యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి మానవ వనరుల అభివృద్ధి విభాగం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు వోల్వో డంప్ ట్రక్ ఆపరేటర్ వృత్తి విద్యా కోర్సులో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. 202526 ఆర్థిక సంవత్సరానికి గానూ 4వ క్వార్టర్, 4వ బ్యాచ్ శిక్షణకు సంబంధించి కంపెనీ ఉత్తర్వులు జారీ చేసింది. 10వ తరగతి ఉత్తీర్ణులై హెచ్‌జివి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండి, లైసెన్స్ పొందిన తర్వాత కనీసం 3 ఏళ్ల అనుభవం తప్పనిసరితో ఈ శిక్షణ ఇవ్వనుంది. మొదటి విడత 02.02.2026 నుంచి 21.02.2026 వరకు రెండవ విడత ఫిబ్రవరి చివరి వారం లేదా మార్చి మొదటి వారంలో ఆర్జీ1 వద్ద 12 రోజుల పాటు థియరీ, ప్రాక్టికల్ శిక్షణ ఉంటుందని తెలిపారు. మొత్తం 60 మంది అభ్యర్థులను ఈ బ్యాచ్ కోసం ఎంపిక చేస్తారని, ప్రతి ఏరియా నుండి 05 మంది అభ్యర్థులను, మరో 05 మందిని వెయిటింగ్ లిస్ట్ కోసం ఎంపిక చేయాలని జిఎంలకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఆసక్తి గల అభ్యర్థులు మరిన్ని వివరాల కోసం తమ పరిధిలోని ఏరియా జిఎం కార్యాలయంలో సంప్రదించాలని సింగరేణి యాజమాన్యం సూచించింది.

## కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టే బలమైన యూనియన్ టిబిజికెఎస్

**యైటింక్లయిన్ కాలనీ, ప్రభాతవార్త:**కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టే బలమైన యూనియన్ టిబిజికెఎస్ మాత్రమేనని యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, కేంద్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి అన్నారు. సింగరేణి ఓసిపి 3 కృషి భవన్, వకీలుపల్లి గని ఆవరణలో టిబిజికెఎస్ 24వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు యూనియన్ జెండా ఆవిష్కరించి మాట్లాడారు. గుర్తింపు సంఘంగా టిబిజికెఎస్ సింగరేణి కార్మికులకు కోల్ ఇండియాలో సైతం లేని అనేక హక్కులను సాధించి పెట్టిందన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వాలకు సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు వత్తాసు పలుకుతున్నాయని, దీంతో కార్మికులకు తీవ్రంగా నష్టం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో టిబిజికెఎస్‌ను గెలిపిస్తే మరిన్ని కార్మిక హక్కులు సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మామిడి తిరుపతి, కూర తిరుపతి, చల్లా రవీందర్ రెడ్డి, అబ్బు శ్రీనివాస్, పి.హరిప్రసాద్, బొడ్డు రమేష్, దాసరి శ్రీనివాస్, మార్క నరేష్, చౌడ శ్రీనివాస్ చంద్రశేఖర్, రౌతు రాజు, నరేందర్, అంబి రాకేష్, పల్లె నాగరాజు, గెల్లు సదయ్య, రాము, అశోక్, కామ వెంకటేశ్వర్లు, మహిపతి, రామచందర్, దాముఖ శ్రీనివాస్ తదితరులున్నారు.





# పెద్దపల్లి వార్త

## ఉచిత వైద్య శిబిరం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



37వ జాతీయ రహదారి భద్రత మహోత్సవాలలో భాగంగా రాజీవ్ రహదారి హెచ్ కె ఆర్ రోడ్ వేస్ బసంత్ నగర్ టోల్ ప్లాజాలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఎం ఎల్ హెచ్ పి ప్రియాంక, సూపర్ వైజర్ నాగభూషణం, పెద్దపల్లి, బసంతనగర్ పి హెచ్ సి సిబ్బంది, ఆశా వర్కర్లు, ఎ ఎన్ ఎంలచే ఈ వైద్య శిబిరం జరిగింది. ఈ సందర్భంగా వాహన దారులు, టోల్ ప్లాజా సిబ్బంది, కె ఎఫ్ టి సిబ్బంది ఈ వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ రామకృష్ణ, సీనియర్ మేనేజర్ యగ్నేశ్వర రావు, ప్లాజా మేనేజర్ కన్నబాబు, అసిస్టెంట్ మేనేజర్లు, పి ఆర్ ఓ, సిబ్బంది పాల్గొన్నారు.

## హరిహర దేవాలయంలో బ్రహ్మోత్సవాలు

కాల్వశ్రీరాంపూర్. ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని హరిహర దేవాలయంలో బ్రహ్మోత్సవాలుఈనెల 29 నుంచి 31 వరకుబ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వహకులు ఎర బా టి రాజేశ్వరరావు తెలిపారు. ఈ నెల 29న గణపతి పూజతో ప్రారంభమై 31న స్థాపిత దేవత పూజ, మంగళహారతి, మంత్రపుష్పం, దివ్య మంగళ చండీ హోమం, తదితర పూజల అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంనిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమమునకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

### సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పిట్టల రవికుమార్‌కు సన్మానం

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం కేంద్రంలో మండలం మహిళా సమైక్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఐకెపి భవనంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పిట్టల రవికుమార్‌ను ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం సంపత్ ఓదెల మండల సమైక్య అధ్యక్షురాలు వివో లు సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

## జిఎంకు సర్పంచ్ వినతి



**రామగిరి, ప్రభాతవార్త:** రామగిరి మండలంలోని నాగెపల్లి గ్రామానికి సంబంధించి పలు అభివృద్ధి పనులపై సింగరేణి ఆర్జీ 3 జిఎం సుంకర మధుసూదన్‌కు సర్పంచ్ కొండవేన దివ్య సుధాకర్ మంగళవారం వినతి పత్రం అందజేశారు. ముందుగా జిఎంకు శాలువా కప్పి సన్మానించారు. నాగెపల్లి సింగరేణి ప్రభావిత గ్రామం కాబట్టి స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని, మహిళలలు స్వయం ఉపాధి పొందేలా సింగరేణి సేవా సంస్థ ద్వారా ఉచిత కుట్టు మిషన్, బ్యూటీ పార్లర్ శిక్షణ ఇప్పించాలని కోరారు. గ్రామంలో సోలార్, హైమాస్ట్ లైట్ల ఏర్పాటు, గృహ నిర్మాణాలకు ఓబి మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా ఇవ్వాలని ఈ వినతి ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నం బాలు, కొండవేన ప్రభాకర్, కొండవేన సురేందర్ ఉన్నారు.

# ఇటు సమ్మక్క సారలమ్మ పండుగ అటు ఓట్ల పండుగ

**మున్సిపోల్‌కు నోటిఫికేషన్ విడుదల**

**గందరగోళంలో ఆశావాహులు**

**చొప్పదండిలో వేడెక్కిన రాజకీయం**

**గెలుపు గుర్రాల కోసం మొదలైన వేట**

**కొన్ని పార్టీలకు అభ్యర్థులు దొరకని వైనం**

**కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరికలు**

**మారుతున్న రాజకీయ సమీకరణాలు**

**మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఎత్తుకు పై ఎత్తులు**




చొప్పదండి ప్రభాతవార్త,

రాష్ట్ర ఎన్నికల సంఘం మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ విడుదలకు సిద్ధం కావడంతో రాజకీయం ఒక్కసారిగా వేడెక్కింది ఇటుపక్క సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవాలు ఈనెల 28 నుండి 30 వరకు ఉండడం ఈనెల 28ననే నోటిఫికేషన్ ఎన్నికల సంఘం విడుదల చేయడంతో ఆశావాహులు కాస్త గందరగోళ పరిస్థితులను ఎదుర్కొంటున్నారు తెలంగాణ రాష్ట్రంలో సమ్మక్క సారలమ్మ పండుగ అతి వైభవంగా నిర్వహించడంతోపాటు ఆసియా ఖండంలోనే చాలా పెద్ద పండుగగా గుర్తింపు ఉంది ఈ నేపథ్యంలో కొందరు ఆశావాహులు అటు సమ్మక్కల పండుగ ఇటు ఎన్నికల పండుగ ఒకేసారి రావడంతో గందరగోళంలో కొట్టుమిట్టాడుతున్నారు ఏది ఏమైనా ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ను నేడు విడుదల చేయనున్నది ఈ క్రమంలోనే నేటి నుండే నామినేషన్ల స్వీకరణ మొదలు కావడంతో ఆశావాహులు వారి అనుచర బలగంతో అధిష్టానం మేరకు నామినేషన్లను దాఖలు చేసేందుకు సిద్ధం అవుతున్నారు నోటిఫికేషన్తో రాజకీయ సమీకరణాలు ఒక్కసారిగా మారుతున్నాయి పట్టణాల్లో ఎన్నికల సంఘం రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు ఏడు కార్పొరేషన్లకు నేడు నోటిఫికేషన్ జారీ చేయనుంది అధికార పార్టీలో చేరికలు భారీగానే కొనసాగుతున్నాయి కొన్ని పార్టీలకు అభ్యర్థులు దొరకని పరిస్థితులు నెలకొన్నాయి చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలో 14 వార్డులు ఉండగా చొప్పదండి చైర్మన్ గిరి ఎస్సి మహిళకు కేటాయించారు ఎస్సీ మహిళ కోసం అన్ని పార్టీల అభ్యర్థులు వేటను కొనసాగించి గెలుపు గుర్రాల కోసం అన్వేషిస్తున్నారు అధికార కాంగ్రెస్ పార్టీలోకి రోజురోజుకు చేరికలు జరుగుతున్నాయి ఈ నేపథ్యంలో మిగతా బిజెపి బి ఆర్ ఎస్ పార్టీలు కూడా ఎస్సీ మహిళ అభ్యర్థుల కోసం వేటను మొదలుపెట్టారు ఎవరైతే గెలుపు గుర్రాలుగా నిలుస్తారు అనే అన్వేషణలో రాజకీయ నాయకులు తలలు పట్టుకుంటున్నారు పట్టణంలో 13916 చేస్తున్నారని ఓటర్లు ఉన్నారు చొప్పదండి పట్టణంలోని ఒకటో వార్డు నాలుగో వార్డు ఐదో వార్డులలో పోటీ రసవత్తరంగా ఉండబోతుందని రాజకీయ నాయకుల విశ్లేషణ మున్సిపల్ చైర్మన్ గిరి ఎస్సీ మహిళా కేటాయించడంతో ఒకటో వార్డు ఎస్సీ జనరల్ నాలుగో వార్డు ఎస్సీ జనరల్ కేటాయించగా ఐదో వార్డు ఎస్సీ మహిళకు కేటాయించారు ఈ మూడు వార్డులలో మహిళల పోటీ కీలకంగా ఉండే అవకాశం ఉంది ప్రధాన పార్టీల అధిష్టానం ప్రజలలో గుర్తింపు తో పాటు ఆర్థిక స్థితిగతులపై అంచనాలను వేసుకుంటూ అభ్యర్థులను వెతుకుతూ సెలెక్ట్ చేసుకుంటున్నారు కొన్ని వార్డులలో ఇప్పటికే అభ్యర్థుల పేర్లు ఖరారు కాగా అధిష్టానం మాత్రం ప్రకటించలేదు నోటిఫికేషన్ నేడు రావడంతో దరఖాస్తుల స్వీకరణకు గడువు ఈనెల 30 కావడంతో అభ్యర్థుల ఎంపిక కోసం గడువు తక్కువ ఉండడంతో అభ్యర్థుల వెతుకులాటలో అధిష్టానం నిమగ్నమై ఉంది ఫిబ్రవరి 11న పోలింగ్ ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు జరగనుంది శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చొప్పదండి మున్సిపాలిటీ హస్త గతం చేసుకునేందుకు ఎత్తుకు పైఎత్తులు వేస్తున్నట్లు సమాచారం పార్టీలో కష్టపడ్డ వారికి గుర్తింపు ఇస్తానని పలువురి అభ్యర్థులకు హామీలు ఇస్తున్నట్లు తెలుస్తుంది పార్టీలో కొత్తగా చేరిన అభ్యర్థులకు టికెట్లు ఖరారు చేస్తే అలక వహించిన నాయకులను అధిష్టానం బుజ్జగించే పనిలో ఉన్నారు నేటి నోటిఫికేషన్తో రాజకీయ వాతావరణం మాత్రం ఒక్కసారిగా వేడెక్కింది

## సమ్మక్క సారలమ్మ కమిటీ సభ్యులకు టీ షర్టుల పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,




చొప్పదండి పట్టణంలోని సమ్మక్క సారలమ్మ కమిటీ సభ్యులకు టీషర్టులను పంపిణీ చేశారు ఈ మేరకు చొప్పదండి పట్టణానికి చెందిన గౌరీ శంకర్ కుమార్ ఏజెన్సీ ఆధ్వర్యంలో పిఎస్కె టిఎంటి టీ షర్టులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ కమిటీ చైర్మన్ చీకటి లచ్చయ్య మాజీ జెడ్పిటిసి ఇప్పారపల్లి సాంబయ్య రజక సంఘం అధ్యక్షులు పొన్నాల శంకరయ్య ఏజెన్సీ నిర్వాహకులు మహేశుని కుమార్ పలువురు నాయకులు పాల్గొన్నారు

## అర్హులకు డబుల్ బెడ్ రూమ్‌ల మంజూరు పత్రాల పంపిణీ

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణ కేంద్రం లోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆదేశాలమేరకు చొప్పదండి పట్టణం లో అర్హులైన 168 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్ల మంజూరు పాత్రాలను మున్సిపల్ కమిషనర్ టి మనోహర్ ఆద్వర్యం లో పంపిణీ చేయడం జరిగింది .కార్యక్రమం లో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్,వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజనాపురం చందు,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటి రెడ్డి పద్మాకర్ రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పురం రాజేశం,మాజీ మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూం రెడ్డి ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్,నాయకులు వొళ్ళల కృష్ణహరి, మునిగాల చందు,నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# సొంత ఖర్చులతో ఉపాధి కల్పించడం హర్షనీయం

రామగిరి, ప్రభాతవార్త:

మహిళలు వంటింటికే పరిమితం కాకుండా వారు ఆర్థిక పురోభివృద్ధి పొందేందు కోసం సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి తమ సొంత ఖర్చులతో ఉపాధి కల్పించడం హర్షనీయమని ఏ డి ఏ అంజనీ మిశ్రా అన్నారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి మహిళల



ఉపాధి కోసం ఏర్పాటు చేసిన ఇంద్రాణి ఎంటర్ప్రైజెస్ షాపును మంగళవారం ఆమె సందర్శించారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి ఇది ఎంతగానో దోదపడుతుందని, ఇలాంటి మంచి కార్యక్రమాలతో మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. అనంతరం సర్పంచ్ రేండ్ల శారదను శాలువాతో సన్మానించి అభినందించారు. అనంతరం ఏ డి ఏ అంజనీ మిశ్రాను సర్పంచ్ శారద శాలువాతో సన్మానించారు.

# చొప్పదండి వార్త



## పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులు వస్తువుల అందజేత

మల్యాల /ప్రభాతవార్త



మల్యాల మేజర్ గ్రామపంచాయతీ లో మంగళవారం సర్పంచ్ బొట్ల జయ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతి ఆరు మాసాల కోసారి అందించే వివిధ రకాల వస్తువులను అందజేశారు, ఈ సందర్భంగా , ప్రతినిత్యం గ్రామంలో అంకితభావంతో పనిచేసే కార్మికుల ఆరోగ్య రక్షణకు గ్లౌజులు, చెప్పులు,దుస్తులు, నూనె, సబ్బులను అందజేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు, గ్రామపంచాయతీ ఈవో సంగెం శ్రీకాంత్, ఉప సర్పంచ్ కటకం వినయ్ తోపాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## జై హనుమాన్ తో మారుమోగిన కొండగట్టు అంజన్న ఆలయం

మల్యాల /ప్రభాతవార్త



జైశ్రీరామ్ జై హనుమాన్ భక్తుల నామస్మరణతో కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం మార్మోగింది, మంగళవారం ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు అంజన్న ఆలయానికి తెలంగాణ నలుమూలల నుండి వేలాదిగా భక్తులు తరలి వచ్చిన భక్తులు అంజన్న నామస్మరణతో శ్రీస్వామివారిని దర్శించుకున్నారు, భక్తులు రద్దీ వల్ల ఒకవైపు వాహనాల పార్కింగ్ ,గంటల తరబడి ట్రాఫిక్ సమస్య ఏర్పడింది, అంతేకాకుండా స్వామివారి దర్శనానికి వాహన పూజ కేంద్రం వరకు భక్తులు బారులు తీరారు, సమ్మక్క జాతరకు వెళ్లే భక్తులంతా కొండగట్టుకు తరలి రావడంతో ఆలయ పరిసరాలన్నీ రద్దీగా మారాలి,

## మల్యాల లో ఘనంగా రేణుక ఎల్లమ్మ జోగు ఉత్సవాలు

మల్యాల /ప్రభాతవార్త

మల్యాల మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం లోఎల్లమ్మ పట్నాలు కళ్యాణ మహోత్సవం సందర్భంగా శ్రీ రేణుక ఎల్లమ్మ ఉత్సవ విగ్రహంతోగీత కార్మిక సంఘం నాయకులు, ఒగ్గు కళాకారులతో ఇంటింటా జోగు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు, మంగళ వారం ఈ సందర్భంగా, భక్తులు రేణుక ఎల్లమ్మ తల్లిని ఇంట్లోకి ఆహ్వానించి ఒడిబియ్యం , కానుకలు సమర్పించి మొక్కులు చెల్లించుకుంటున్నారు, కార్యక్రమంలో గీత కార్మిక సంఘం అధ్యక్షులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, నాయకులు యాగండ్ల సుమన్ గౌడ్, విజయ్, రాజు, పి.శ్రీనివాస్ గౌడ్,నీలం రవి పాల్గొన్నారు,



# వేములవాడ మున్సిపల్‌పై బిజెపి జెండా ఎగురవేయాలి

వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ మున్సిపల్‌పై బిజెపి జెండా ఎగురవేయాలని మాజీ మంత్రి ఇనుగుల పెద్ది రెడ్డి, బిజెపి వేములవాడ ఇన్‌ఛార్జి డాక్టర్ చెన్నమనేని వికాస్, జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి పిలుపునిచ్చారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో వేములవాడలో విజయ సంకల్ప సమావేశంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేములవాడ పట్టణ అభివృద్ధికి పార్టీ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ ఎన్నికలు పార్టీ భవిష్యత్‌ను నిర్దేశించే కీలక ఎన్నికలని, ప్రతి కార్యకర్త క్షేత్ర స్థాయిలో కష్టపడి పని చేసి పార్టీ బలోపేతానికి అంకిత భావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని,పార్టీ శ్రేణులంతా ఐక్యంగా, సమన్వయంతో పని చేస్తే మున్సిపల్ ఎన్నికల్లో విజయాన్ని సాధించడం ఖాయమని నేతలు ధీమా వ్యక్తం చేశారు.



అనంతరం వేములవాడ టౌన్ 13వ వార్డు కోనాయిపల్లికి చెందిన ఏరేళ్ల శ్రీలత సుదర్శన్ బిజెపిలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బండ మల్లేశం, సత్తయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి కుమ్మరి శంకర్, ఎన్నికల కన్వీనర్ లింగంపల్లి శంకర్, జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షులు సంటి మహేష్, కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, కౌన్సెల్ మెంబర్లు కృష్ణ స్వామి, అల్లాడి రమేష్, సీనియర్ నాయకులు మల్లికార్జున్ తదితరులున్నారు.

# వేములవాడ మున్సిపల్ ఎన్నికలకు మోగిన నగారా

- నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ
- 11న పోలింగ్, 13న కౌంటింగ్
- నేతల ఇంటి వద్ద టికెట్ల కోసం సందడి
- హీటెక్కిన ఎన్నికల హడావుడి



వేములవాడ, ప్రభాతవార్త:

వేములవాడ మున్సిపల్ ఎన్నికలకు మంగళవారం రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్ జరుగనుంది. 13వ తేదీన ఎన్నికల కౌంటింగ్, 15న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక ఉంటుంది. ఎన్నికల నోటిఫికేసన్ రావడంతో ఒక్కసారిగా రాజకీయం హీటెక్కింది. రాజకీయ నేతల ఇండ్ల వద్ద ఎన్నికల కోలాహలం నెలకొంది. ఎవరికి బీఫామ్ ఇస్తారో అనే ఆశావాహుల గుండెల్లో ఆందోళన మొదలైంది. వేములవాడ మున్సిపల్ పరిధిలో మొత్తం 28 వార్డులు ఉన్నాయి. మున్సిపల్ పరిధిలో మొత్తం 40,877 ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 19,580 ఉండగా, మహిళలు 21,279 మంది ఉన్నారు. వేములవాడ మున్సిపల్ చైర్మన పీఠం గతంలో బిసి మహిళ ఉండగా, ఇప్పుడు బిసి జనరల్‌కు కేటాయించారు. దీంతో ఇరు పార్టీల మధ్య చైర్మన్ పదవీ దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నారు. ఇప్పటి వరకు ఏ పార్టీ కూడా అభ్యర్థులను ప్రకటించలేదు. సర్వే అంటూ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు కాలయాపన చేశారు. ఒక్కో పార్టీ నుంచి ఒక్కో వార్డులో ఇద్దరు ముగ్గరు చొప్పున ప్రచారాలను ఎవరికి వారే చేసుకుంటున్నారు. మంగళవారం నోటిఫికేషన్ రావడంతో భీఫామ్ కోసం నేతల ఇంటి చుట్టూ చెక్కర్లు కొడుతున్నారు. సర్వేల ఆధారంగానే టికెట్లు ఇస్తామని ఇప్పటికే నేతలు ఆశావాహులకు కరాకండిగా చెప్పారు. మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని ఎట్టి పరిస్థితుల్లో కైవస చేసుకుంటామని అధికార పార్టీ చెబుతుండగా అదే రీతిలో ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి కూడా చైర్మన్ తమదే అని ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఈ నెల 30తో నామినేషన్ల గడువు ముగియనుండగా అభ్యర్థులకు నేడు రేపో భీఫాములు ఇచ్చే అవకాశం ఉంది.

## వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

### -మిషన్ భగీరథ డిఈ ఉమారాణి

చందుర్తి ప్రభాతవార్త:

రాబోయే వేసవిలో చందుర్తి మండలంలో అన్నిగ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ, ఇంట్రా డీఈ ఉమారాణి అన్నారు,చందుర్తి మండపరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరింలో మండలంలోనిఅన్ని గ్రామాల సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులతో మిషన్‌భగీరథ, గ్రిడ్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశాన్నిమంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ ఉమారాణిమాట్లాడుతూ వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకుపని చేయని బోర్ వెల్స్, పంపు సెట్స్ వివరాలను సేకరించి, వాటికిమరమ్మత్తులు చేపట్టాలన్నారు. మైనర్ రిపేర్లు ఉన్న వాటిని గుర్తించివెంటనే రిపేర్ చేసుకోవాలన్నారు. గ్రామాల్లో పని చేసే సిబ్బంది నీటిని వృథా కాకుండా చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో రాధ, ఎంపీవో ప్రదీప్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈరవిశంకర్, గ్రిడ్ ఏఈ మయూరి, అన్ని గ్రామాల సర్పంచ్ లు,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జాతరకు వెళ్లే వారు ఇల్లు జర భద్రం

### పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ బుద్దె మల్లేష్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** మేడారం శ్రీ సమ్మక్క సారక్క జాతరకు ఇంటికి తాళం వేసి వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలని పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ బుద్దె మల్లేష్ సూచించారు. ఇంటి ప్రధాన ద్వారానికి తాళం వేసినప్పుడు, అది బయటి వ్యక్తులకు నేరుగా కనిపించకుండా జాగ్రత్త పడాలని, వీలైతే సెంట్రల్ లాకింగ్ సిస్టమ్ లేదా లోపలి వైపు నుండి తాళం వేసే పద్ధతులను పాటించాలని సూచించారు. రాత్రి సమయంలో ఇంటి బయట లైట్లు వేసి ఉంచాలని, అయితే, పగటిపూట కూడా లైట్లు వెలుగుతూ ఉంటే ఎవరూ లేరని దొంగలు పసిగట్టే ప్రమాదం ఉందని, కాబట్టి, ఆటోమేటిక్ సెన్సార్ లైట్లు లేదా పొరుగువారి సహాయం తీసుకోవడం మంచిదన్నారు. ఇంట్లో విలువైన బంగారు ఆభరణాలు, భారీ నగదు ఉంచి వెళ్లకూడదని, వాటిని బ్యాంకు లాకర్లలో లేదా నమ్మకమైన బంధువుల వద్ద భద్రపరుచుకోవాలన్నారు.

## నేడు సమ్మక్క, సారక్క జాతర షురూ

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



మండలంలోని శివంగాళపల్లి గ్రామంలో సమ్మక్క, సారలమ్మ జాతర మహోత్సవం బుధ వారం నుండి ప్రారంభంకానుందని సర్పంచ్ అంబటి చైతన్య శేఖర్ తెలిపారు. 28న పోచమ్మ బోనాలతో పాటు సారలమ్మను గద్దెకు వచ్చుట, 29న సమ్మకు గద్దెకు వచ్చుట, 30న బోనాలు, జాతర, 31న దేవతల వన ప్రవేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ వన జాతన ఐ మహోత్సవానికి అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని వనదేవతలకు మొక్కులు చెల్లించుకోవాలని కోరారు.

## యువత క్రీడల్లో రాణించాలి

### -మర్రి గడ్డ సర్పంచ్ దూది మనిషా

**చందుర్తి ప్రభాతవార్త** యువత క్రీడల్లో రాణించాలని,క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని చందుర్తి మండలం మర్రిగడ్డ సర్పంచ్ దూది మనీషా శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని మండల స్థాయి వాలీబాల్ పోటీలను మర్రిగడ్డ గ్రామంలో మంగళవారం నిర్వహించారు, ఫైనల్ పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసి కోల్లాసాన్ని పెంపొందించడంతోపాటు శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.గ్రామీణ క్రీడలను ప్రోత్సహించాలని ఉద్దేశంతో క్రీడల నిర్వహణకు కృషి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధర్మపురి శ్రీనివాస్, పుల్లూరి తిరుపతి, నర్సయ్య క్రీడాకారులు పాల్గొన్నారు.






## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి

### -సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు

చందుర్తి ప్రభాతవార్త:



గ్రామాల్లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చందుర్తి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు అన్నారు, చందుర్తి మండలం ఆశీరెడ్డి పల్లె, తిమ్మాపూర్, నర్సింగాపూర్ గ్రామాల పరిధిలో రైతుల లో వోల్టేజ్ సమస్య పరిష్కారం కోసం రెండు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయగా మంగళవారం సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో చందుర్తి మండలం లో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు బొజ్జ మల్లేశం,మరాటి మల్లి క్, కాపిల్ల శంకర్, ఉపసర్పంచ్ లు పూడూరి జీవన్ రెడ్డి, మూల మహేందర్, ఎడ్ల హరీష్,సెస్ ఏడి గంగాధర్, ఏఈ మహేష్, లైన్ మెన్ తులసీరాం, సిబ్బంది శంకరయ్య కనకయ్య శివప్రసాద్ నాయకులు ముద్ర కోల వెంకటేశం, రామిడి మల్లయ్య, కాపీల స్వామి వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ సేవలపై అవగాహన సదస్సు

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి ప్రభుత్వ పాఠశాలలో బ్యాంకింగ్ అవేర్నెస్ ప్రోగ్రాంపై విద్యార్థిని, విద్యార్థులకు పంజాబ్ నేషనల్ బ్యాంక్ హైదరాబాదులో మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న రుద్రంగి గ్రామానికి చెందిన పల్లి దశరథం మంగళవారం అవగాహన చేసారు. ఆయన మాట్లాడుతూ.. బ్యాంకింగ్ సేవలపై పూర్తి అవగాహన కల్పించడం జరిగిందని, లోన్స్, సేవింగ్, కరెంట్ అకౌంట్స్, వివిధ రకాలైన ఫామ్స్ ఎలా నింపాలని, ఆర్బీఐ కి సంబంధించిన బ్యాంకులలో మాత్రమే లావాదేవీలు జరపాలని, మొబైల్‌లలో ఉండే యాప్స్ ల ద్వారా ఇలాంటి లోన్స్ తీసుకురావాలని సూచించారు. విద్యార్థులందరూ చాలా కష్టపడి చదవాలని ఉన్నత లక్ష్యాలను పెట్టుకోని ఆ లక్ష్యాలు నెరవేరడానికి ఇప్పటినుంచే ప్రణాళికలు రూపొందించుకొని లక్ష్యాలను సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు అంజలి, మోహన్, వేణు కుమార్, బాలరాజు, సుమతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి విస్తరణ పనులను మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచనలు చేశారు.

# మున్సిపల్ ఎన్నికలలో అన్ని వార్డుల్లో పోటీ చేస్తాం

### -మంథని నియోజకవర్గ ఇన్చార్జి మాయ రమేష్

మంథని ప్రభాతవార్త;

మంథని మున్సిపల్ పరిధిలో జనసేన పార్టీ ఉంటుందని మంథని నియోజకవర్గ ఇన్చార్జి మాయ రమేష్ స్పష్టం చేశారు. మంగళవారం మంథని పట్టణం ప్రెస్ క్లబ్ లో జనసేన ఇన్చార్జి మాయ రమేష్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల నుండి పోటీ చేస్తున్నామని ఆయన వివరించారు. తెలంగాణ అంటే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఎనలేని అభిమానమని అన్నారు. జనసేనాని ఇష్టదైవమైన కొండగట్టు అంజన్న ఇచ్చిన ధైర్యంతో మంథని మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించి తీరుతామని ఆయన తెలిపారు. త్వరలోనే విధివిధానాలను ప్రకటిస్తామని ఆయన ఖరారు చేశారు. జనసేన పార్టీకి అధికార చిహ్నమైన గాజు గుర్తు ఉందని, అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు ఎన్నికల్లో ముందుకు వెళ్తామని ఆయన వివరించారు.



పార్టీ అభ్యర్థుల పేర్లు పరిశీలనలో ఉన్నాయని, పలు పార్టీల నుండి ఆశావాహులు జనసేన నుండి పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. పార్టీల్లో కొనసాగుతున్న సీనియర్లకు అవకాశం కల్పిస్తామని, కచ్చితంగా మంథని మున్సిపల్ ఎన్నికల్లో జనసేన విజయం సాధించడానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మండల పార్టీ అధ్యక్షుడు బూడిద అనిల్, ముత్తారం పార్టీ అధ్యక్షుడు సట్ల సతీష్, జనసేన నాయకురాలు ఎడ్ల అంజలి, పార్టీ యువ నాయకులు గాజుల హరీష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త



## మంత్రి శ్రీధర్ బాబు ఇంటి వద్ద ఆశావాహుల నిరీక్షణ

### -వార్డుల వారీగా సమీక్ష

మంథని ప్రభాతవార్త;



మున్సిపల్ ఎన్నికల నగారా మ్రోగిన నేపథ్యంలో మంగళవారం రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు నివాసం వద్ద మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమైన ఆశావహుల నిరీక్షణ తో నిండిపోయింది. హైదరాబాదు నుండి సోమవారం రాత్రి మంథని కి చేరుకున్న మంత్రి శ్రీధర్ బాబు నివాసం వద్ద ఉదయం నుండి మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే ఆశావహులు తమ టికెట్ కోసం గంటల తరబడిన నిరీక్షణ చేశారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు వార్డుల వారిగా ఆశవాలను ఒక్కొక్కరిగా పిలిచి వారి నుండి వివరాలు తెలుసు కున్నారు. నేటి నుండి నామినేషన్ స్వీకరణ ప్రారంభం కావడంతో వార్డు కౌన్సిలర్ గా పోటీ చేయాలనుకున్న వారు నామినేషన్లు సైతం వేయడానికి సిద్ధపడుతున్నారు. కాగా అధికార కాంగ్రెస్ పార్టీ నుండి టికెట్ల కోసం పోటీ తీవ్రంగా ఉండటంతో టికెట్ ఏ వార్డు నుండి ఎవరికి దొరుకుతుందో వేచి చూడాలి.

## దరియాపూర్‌లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం దరియాపూర్ గ్రామంలో పారిశుద్ధ్య పనులను సర్పంచ్ రాపల్లి రాజయ్య ఆధ్వర్యంలో శానిటేషన్ పనులను ముమ్మరం చేశారు. గ్రామంలోని డ్రైనేజీలలో బ్లీచింగ్ పౌడర్ చల్లించి, క్లోరినేషన్ చేయించారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులున్నారు.

## కాంగ్రెస్‌కు ద్రోహం చేసిన వారిపై సస్పెన్షన్ ఎత్తివేయడం సరికాదు



### కాంగ్రెస్ ఖమ్మంపల్లి సర్పంచ్ అభ్యర్థి మాట్ల అరుణ రవి

ముత్తారం, ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన వారిపై సస్పెన్షన్ ఎత్తి వేయడం సరికాదని కాంగ్రెస్ ఖమ్మంపల్లి సర్పంచ్ అభ్యర్థి మాట్ల అరుణ రవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తమను ప్రకటించినప్పటికీ రెబల్ అభ్యర్థికి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బగ్గని మొగిలితోపాటు మరికొంత మంది మద్దతు పలుకగా, వారిని అప్పుడు పార్టీ నుంచి సస్పెండ్ చేశారని గుర్తు చేశారు. సొంత పార్టీ నాయకులే తమకు వ్యతిరేకంగా పని చేసి తమ ఓటమికి కారణమయ్యి అన్యాయం చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సొంత పార్టీకి ద్రోహం చేసిన వ్యక్తులపై సస్పెన్షన్ ఎత్తి వేయడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. సస్పెన్షన్ ఎత్తివేతపై మారోమారు ఆలోచన చేయాలన్నారు.

## ఎం.పీ.డీ.వో భీమేష్‌కు ఉత్తమ ఉద్యోగిగా అవార్డు ప్రశంసపత్రం

**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలో మండల పంచాయతీ అధికారిగా విధుల నిర్వహిస్తున్న భీమేష్ ఉత్తమ ఎంపీడీవో గా అవార్డు తో పాటు ప్రశంసా పత్రం అందు కున్నారు. బీర్పూర్ మండలంలో గత కొన్ని రోజులుగా ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న భీమేష్ ప్రజలకు అత్యుత్తమ సేవలను అందిస్తూ ప్రజల్లో మంచి అధికారిగా గుర్తింపును తెచ్చుకున్నారు. అతని సేవలను గుర్తించిన ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రభుత్వ అధికారులకు అందించే అవార్డు , ప్రశంస పత్రం ను ఉత్తమ ఎంపీడీవో గా భీమేష్ ను ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, మరియు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేశారు. మండలంలో అన్ని గ్రామాల ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటు గ్రామ కార్యదర్శుల సహకారంతో అన్ని గ్రామాల ప్రజలకు అత్యుత్తమ సేవలను అందిస్తున్నారని ఎంపీడీవో భీమేష్ ను అన్ని గ్రామాల కార్యదర్శులు, మండల పంచాయతీ కార్యాలయ సిబ్బంది మండల ప్రజలు యువకులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఒకే రోజుల్లో మేడారం జాతర ఓట్ల పండుగ

### గందరగోళంలో ఆశావాహులు

### పట్టణాల్లో సందడే సందడి

**మంథని ప్రభాతవార్త;** ఎన్నో రోజుల నుండి ఎదురు చూస్తున్న మున్సిపల్ ఎన్నికల తేదీలు రానే వచ్చాయి. ఆసియాలో అతి పెద్ద గిరిజన జాతర పేరుగాంచిన మేడారం సమ్మక్క జాతర జరిగే మూడు రోజులు అదే తేదీల్లోనే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికలకు నామినేషన్ల తేదీలు ఖరారు చేయడం యాదృచ్ఛికంగా జరిగింది. ఒకపక్క నేటి నుండి నామినేషన్ల సందడి జరుగుతుండగా మరోపక్క గ్రామాల్లో పట్టణాల్లో మేడారం భక్తుల సందడి సమ్మక్క జాతరలు ప్రారంభం అవుతున్నాయి. 28 , 29, 30 తేదీల్లో మేడారం సమ్మక్క జాతర జరుగుతుండగా అదే తేదీల్లో మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల పర్వం ఉండటం తో పోటీ చేసే అభ్యర్థులు ఇబ్బందుల్లో పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకపక్క మేడారం జాతర మరోపక్క ఓట్ల జాతర రెండు ఒకే తేదీల్లో రావడంతో పట్టణాల్లో సందడే సందడి మొదలైంది.

## నేటి నుండి అమల్లోకి వచ్చిన ఎలక్షన్ కోడ్

### మంథని మున్సిపల్ కార్యాలయములో నామినేషన్ సెంటర్ ఏర్పాటు

### మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్ . మనోహర్

మంథని ప్రభాతవార్త ;



రాష్ట్ర ఎన్నికల కమీషనర్ మున్సిపల్ ఎలక్షన్స్ కి షేడ్యుల్స్ విడుదల చేసినందున మంగళవారం నుండి ఎన్నికల కోడ్ అమలులో వచ్చిందని మంథని మున్సిపల్ కమిషనర్ ఎన్ .మనోహర్ తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కి నామినేషన్ సెంటర్ మంథని మున్సిపల్ కార్యాలయములో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోటి చేయు కౌన్సిలర్ అభ్యర్థులు ఈ విషయమును గమనించాలన్నారు. పూర్తి సమాచారము కొరకు మంథని మున్సిపల్ కార్యాలయములో సంప్రదించాలని తెలిపారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందు వల్ల మున్సిపల్ పరిధిలో ఎలాంటి రాజకీయ పార్టీలకు సంబందించిన ఫ్లెక్సిలు పెట్ట రాదని తెలిపారు. నామినేషన్లను బుధవారం నుండి ఈనెల 30 వరకు స్వీకరించబడునున్నారు. ఈనెల 31న నామినేషన్లను పరిశీలించిచెల్లుబాటు అయిన నామినేటెడ్ అభ్యర్థుల జాబిత ప్రచురణ చేస్తామన్నారు. అభ్యర్థిత్వము ఉప సంహరణకు ఫిబ్రవరి 3 చివరి తేదీ అని తెలిపారు. పోటీ చేయు అభ్యర్థుల తుది జాబిత ను ఫిబ్రవరి 3న ప్రచురణ చేస్తామని ఆయన తెలిపారు. ఫిబ్రవరి 11న 13 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయని, ఫిబ్రవరి 13న ఓట్ల లెక్కింపు ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ దుర్మరణం

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని కోల్వాయి గ్రామంలో ట్రాక్టర్ బోల్తా పడి యువరైతు మృతి చెందాడు. ఎస్సై రాజు తెలిపిన ప్రకారం వివరాలు వెళితే దుంపేట వినోద్ (29) అను యువకుడు ట్రాక్టర్ నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. దినచర్యలో భాగంగా ట్రాక్టర్ తో ఓ రైతు పొలాన్ని దున్ని ఇంటికి తిరిగి వస్తుండగా కాలువ మూల మలుపు వద్ద ట్రాక్టర్ అదుపుతప్పి కాలువ లోకి దూసుకెళ్లి బోల్తా పడిందనీ తెలిపారు. ఈ ఘటనలో వినోద్ ట్రాక్టర్ కిందపడి నలిగిపోగా స్థానికులు గమనించి ఆస్పత్రికి తరలించేలోగా మృతి చెందరని పూర్తి వివరాలు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్. ఐ రాజు తెలిపారు.

## పైప్‌లైన్‌కు మరమ్మత్తులు

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామంలో నీటి పైప్‌లైన్ డ్యామేజ్ అయ్యి గ్రామస్తులకు నీరందక ఇబ్బందులు పడుతున్నారు. దీంతో స్పందించిన సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్ మంగళవారం పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేయించి, నీటి సరఫరాను పునరుద్ధరించారు. పైప్ లైన్‌కు మరమ్మత్తులు చేయించి నందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాదాసి వనజ నరేష్, సిరారపు కొమురయ్య, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## కాంగ్రెస్ నాయకులపై సస్పెన్షన్ ఎత్తివేత

ముత్తారం, ప్రభాతవార్త:

ఇటీవల కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన ముత్తారం మండలంలోని పలువురు నాయకులపై సస్పెన్షన్ ఎత్తివేసినట్లు కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సీతంపేట గ్రామానికి చెందిన కూరాకుల పర్వతాలుతోపాటు పలువురు నాయకులు, ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన బగ్గాని మొగిలితోపాటు నాయకులు పోతారం, మచ్చుపేట, మైదంబండ గ్రామాలకు చెందిన పలువురు నాయకులపై ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్‌కు గురయ్యారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాలతో వారిపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేసినట్లు, కాంగ్రెస్‌లోనే వారు కొనసాగుతారని పేర్కొన్నారు.

### ప్రమాదవశాత్తు కాలువలో పడి యువకుడి మృతి

**చిగురుమామిడి/కేశవపట్నం ప్రభాతవార్త:** ఈ నెల 25వ తేదీన ఎస్సారెస్పీ కెనాల్‌లో కొట్టుకుపోయిన కరీంపేట గ్రామానికి చెందిన సాధుల అనిల్ (21) అను యువకుడి కోసం గాలింపు చర్యలు కొనసాగించబడుతున్న క్రమంలో మంగళవారం రోజున ఉదయం సుమారు 9 గంటలకు, కొత్తగట్టు శివారులోని డంపింగ్ యార్డ్ సమీపంలో ఉన్న ఎస్సారెస్పీ కెనాల్‌లో మృతదేహంగా గుర్తించబడినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు పొలం పనుల అనంతరం స్నానం చేయటానికి కాలువలో దిగే క్రమంలో నీటి వేగానికి కొట్టుకుపోయినట్లు తెలిసింది. పంచనామా నిర్వహించి, పోస్ట్‌మార్టం అనంతరం, మృతుడి తల్లి సాధుల స్వరూపకు మృతదేహాన్ని అప్పగించడం జరిగినట్లు కేశవపట్నం ఎస్సై కే శేఖర్ రెడ్డి తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుజాత మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలో అందుతున్న సేవలను పరిశీలించారు. రోగులకు కావలసిన మందులను ఆస్పత్రిలో అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. వైద్య సేవలు ఎలా అందుతున్నాయని అక్కడ ఉన్న రోగులను అడిగి తెలుసుకున్నారు. ఎల్లాపూర్, అయితుపల్లి ఆరోగ్య ఉప కేంద్రాలను వైద్యాధికారి డాక్టర్ నరేష్ తో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ. రవీందర్, డి పి హెచ్ ఎన్ జ్యోతి, సూపర్వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## జగిత్యాల మున్సిపల్‌లో నామినేషన్ల స్వీకరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల మున్సిపాలిటీలో నిర్వహించనున్న 2వ సాధారణ ఎన్నికలు-2026కు సంబంధించి నామినేషన్ల స్వీకరణ తేది: 28 నుండి 30 వరకు ఉదయం 10:30 నుండి సాయంత్రం 05:00 వరకు స్వీకరించబడును .నామినేషన్ స్వీకరణ కేంద్రముల వివరములు వార్డు నెం. 1 నుండి 21 వరకు జగిత్యాల మున్సిపల్ కార్యాలయం యందు నామినేషన్లు స్వీకరించబడును.వార్డు నెం. 22 నుండి 50 వరకు మెప్మా భవనం, విద్యానగర్ యందు నామినేషన్లు స్వీకరించబడును.కావున అభ్యర్థులు పైన తెలిపిన విధముగా నామినేషన్ కేంద్రముల యందు తమ నామినేషన్ పత్రాలను నిర్దేశిత సమయములలోగా సమర్పించవలసిందిగా తెలియజేయడమైనది.

## పొలాస పద్మశాలి సంఘం నూతన కమిటీకి ఎమ్మెల్యే అభినందనలు



**జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:**జగిత్యాల మండలం రూరల్ పోలాస గ్రామ పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గ సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని పార్టీ కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలవగా నూతన కార్యవర్గ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ వారికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్,పద్మశాలి సేవా సంఘం అధ్యక్షుడు వాసం ప్రసాద్,సభ్యులు కురుమ రాజేష్ పిన్నంశెట్టి రామచంద్రం లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మల్కపేటలో మద్యపాన నిషేధం

**జిల్లాలోనే మద్యపాన నిషేధ గ్రామంగా నిలిచిన వైనం**

**ఆదర్శంగా నిలుస్తున్న గ్రామం**

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మల్కపేట గ్రామంలో మద్యపానం నిషేదించినట్లు గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేశారు. మంగళవారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సభను నిర్వహించి గ్రామంలో ఏకగ్రీవ తీర్మాణం చేసినట్లు తెలిపారు. గ్రామంలో మద్యం విక్రయించిన వారికి రూ.50వేల జరిమానా విధించనునట్లు తీర్మానంలో పేర్కొన్నారు. మద్యపాన నిషేధంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ బోయిని దేవరాజు, ఉపసర్పంచ్ బీరయ్య, వార్డు సభ్యులు,గ్రామపంచాయతీ కార్యదర్శి రమేష్ లు ఉన్నారు. పంచాయతీ ఎన్నికలు జరిగిన కొద్ది రోజుల్లోనే గ్రామంలో మద్యపాన నిషేధం చేపట్టి పాలకవర్గం తీర్మానం చేయడంతో జిల్లాలోనే మొదటి మద్యపాన నిషేధ గ్రామంగా నిలిచింది. మలకపేట మండలంలో మద్యపాన నిషేధం లో ఆదర్శంగా నిలవడం విశేషం.అయితే ఇదేవిధంగా ప్రతి గ్రామంలో మద్యపానం నిషేధం చేసి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పలువురు కోరుతున్నారు.

## యమధర్మరాజు ఆలయంలో అభిషేకం

ధర్మపురి, ప్రభాతవార్త:



భరణి నక్షత్రం పర్వదిన సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆవరణలో గల యమధర్మరాజు దేవాలయంలో అర్చకులు సోమవారం స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి పురుష సూక్తం,శ్రీ లక్ష్మీ సూక్తం,మన్య సూక్తంతో అభిషేకం నిర్వహించిన అనంతరం ఆయుష్య హోమంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి హారతి,మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా, స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు యమధర్మరాజు ఆలయం తో పాటు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి ఛైర్మన్ జక్కు రవీందర్, పలక మండలి సభ్యులు గుడ్ల రవీందర్, దేవస్థానం అధికారులు, అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు ఎస్పీ

ధర్మపురి, ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ధర్మపురి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, సంస్కృతాంధ్ర కళాశాల లో ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి సోమవారం పరిశీలించారు. ఎన్నికల నిర్వహణకు పటిష్టమైన బందోబస్తు నిర్వహించాలని స్థానిక పోలీస్ అధికారులను ఆమె ఆదేశించారు. ఈ సందర్భంగా అడిష నల్ ఎస్పీ వెంట స్థానిక సీఐ రాం నర్సింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎస్ఐ మహేష్ సిబ్బంది ఉన్నారు.

## సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు..

**-పాలకవర్గాన్ని అభినందిస్తున్న గ్రామ ప్రజలు**

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్న నూతన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు పాలకవర్గాన్ని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు. గొల్లపల్లి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి వెంట ఉన్న డ్రైనేజీ ఎన్నో ఏళ్లుగా మట్టితో కూడుకుపోయి ఉండటంతో మురుగు నీరు సరిగా వెళ్లక, వర్షాకాలంలో నీరు రోడ్డుపైకి వచ్చి ఇసుక మేటలు ఏర్పడేవి. దీనివల్ల గతంలో వాహన ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కూడా ఉన్నాయి.డ్రైనేజీలో పూడుకుపోయిన మట్టిని తొలగించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ గ్రామ సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, పాలకవర్గ సభ్యులతో కలిసి మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రి నుంచి గ్రామపంచాయతీ వరకు ఉన్న డ్రైనేజిని జేసీబీ సహాయంతో శుభ్రం చేశారు.గతంలో మిషన్ భగీరథ పైపులైన్ పనుల సమయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డ్రైనేజీని కూల్చివేసి తిరిగి నిర్మించకపోవడంతో మురుగునీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇప్పుడు ఏళ్ల నాటి ఈ సమస్యకు పరిష్కారం లభించడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ పాలకవర్గాన్ని అభినందించారు.అలాగే ఇటీవల నల్లగుట్ట వద్ద మిషన్ భగీరథ పైపులైన్ పగిలి నీరు వృథా కావడంతో, వెంటనే మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు పాలకవర్గం, అధికార యంత్రాంగం మరియు గ్రామ ప్రజల సహకారంతో అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నల్ల నీరజ సతీష్ రెడ్డి, ఆర్ అండ్ బి సిబ్బంది పర్లపెల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## మిత్రుని కుటుంబానికి అండగా స్నేహితులు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



చిన్ననాటి మిత్రుడు అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి అండగా మేమున్నామంటూ ఆర్థిక సహాయం అందించి భరోసా కల్పించారు చిన్న నాటి పదవతరగతి మిత్రులు.గొల్లపెల్లి మండల కేంద్రానికి చెందిన జనువ శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. నిరుపేద కుటుంబం కావడం కుటుంబానికి శ్రీనివాస్ పదవ తరగతి చదువుకున్న మిత్రులు అండగా మేమున్నామంటూ రెండు లక్షల రెండు వేల రూపాయలను శ్రీనివాస్ భార్య సునీతకు అందజేశారు. మిత్రుని కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈ సహాయ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మిత్రులు ఎల్పుల రాము, నేరెళ్ల మహేష్, చెవులమద్ది తిరుపతి, నేరెళ్ల మునేందర్, గుండా గంగాధర్, సంతోష్, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు కంప్యూటర్ విరాళం

గొల్లపల్లి, ప్రభాతవార్త:



గొల్లపల్లి మండలం గోవిందుపల్లి గ్రామంలోని గోవిందుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు కంప్యూటర్ అందజేత. స్థానిక నాలుగవ వార్డు సభ్యులు ఎనగందుల సాయిగీత ,హరీష్ దంపతులు గణతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు ఉపయుక్తంగా ప్రయోజనకరంగా ఉంటుందని భావించి 32 వేల రూపాయల విలువగల కంప్యూటర్ ను పాఠశాలకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు,ఆర్ యుగంధర్ మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీ యుగంలో కంప్యూటర్ పరిజ్ఞానం అవసరాన్ని గుర్తించి పిల్లల కోసం కంప్యూటర్ ను విరాళం ఇచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.దాతలు ఎనగందుల సాయి గీత హరీష్ దంపతులను పాఠశాల సిబ్బంది, గ్రామపంచాయతీ పాలకవర్గం సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాక స్వామి,పంచాయితీ కార్యదర్శి ఈర్ల సంజీవ్, వార్డు సభ్యులు,ఉపాధ్యాయులు కే స్వప్న,సుప్రజ, సుజాతలు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి పనుల పరిశీలన

ప్రభాతవార్త, పెగడపల్లి:

మండలంలోని వెంగళాయిపేట గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎంపీ ఓ శశి కుమార్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. గ్రామ నర్సరీని, పల్లెప్రకృతి వనం, కంపోస్ట్ షెడ్ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. పిల్డ్ అసిస్టెంట్,ఉపాధి హామీ కూలీలతో మొక్కల సంరక్షణపై చర్చించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోకెనపెల్లి గోపాల్, గ్రామ కార్యదర్శి కిరణ్ బాబు, కారోబారి గురజాల మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలకు మోగిన నగరా...

- షెడ్యూల్ విడుదల చేసిన ఎన్నికల సంఘం
- ఫిబ్రవరి 11న ఎన్నికలు...13న ఎన్నికల పలితాలు
- నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంబం
- పట్టణాల్లో వేడెక్కిన రాజకీయాలు
- అభ్యర్థులపై ఇప్పటికే సర్వేలు జరిపించిన పార్టీలు
- నామినేషన్ల స్వీకరణకు మున్సిపాలిటీల్లో ప్రత్యేక ఏర్పాట్లు



**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త ః**

మున్సిపల్ ఎన్నికల నగరా మోగింది. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియకు సంబందించిన షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. షెడ్యూల్ ప్రకటనతోనే ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినట్లు అధికారులు ప్రకటించారు. ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎన్నికల పోలింగ్, 13న ఎన్నికల పలితాలు ప్రకటించనున్నారు. ఈ నెల 28 నుంచి కౌన్సిలర్ అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 30న సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చు. మూడు రోజుల పాటు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల కేంద్రాలలో నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ నెల 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 1న నామినేషన్ల దాఖలు చేసిన అభ్యర్థులకు సంబందించి ఏమైన ఫిర్యాదులు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు. ఫిబ్రవరి 2న ఫిర్యాదులను పరిష్కరిస్తారు. ఫిబ్రవరి 3న మద్యాహ్నం 3 గంటలలోగా నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులను ప్రకటించనున్నారు. ఫిబ్రవరి 11న ఎన్నికల పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుంది. రీ పోలింగ్ అవసరం ఉంటే ఫిబ్రవరి 12న నిర్వహించనుండగా 13న ఓట్లను లెక్కించి పలితాలను ప్రకటించనున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో ఎన్నికల కోడ్ అమలులోకి వెంటనే వచ్చింది. షెడ్యూల్ ప్రకటనతో పట్టణాల్లో రాజకీయ వాతవరణం వేడెక్కింది. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో ఎన్నికల సందడి పెరిగింది. ఇప్పటికే గత కొన్ని రోజులుగా జిల్లాలో రెండు మున్సిపాలిటీల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి పార్టీలు వార్డుల్లో సర్వేలు జరిపాయి. వార్డుల రిజర్వేషన్‌లు ఖరారు కాగానే వార్డుల్లో చాల మంది అభ్యర్థులు ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేసుకున్నారు. టికెట్లు తప్పని సరిగా వస్తాయనుకునే అభ్యర్థులు వార్డుల్లో తాగునీటికి సంబందించిన బోర్‌లు రిపేర్‌లాంటి పనులను కూడ చేపిస్తున్నారు. సిరిసిల్ల మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానం ఈసారి జనరల్ మహిళకు కేటాయించగా వేములవాడ బీసీ జనరల్‌గా రిజర్వ్ చేశారు. రాజకీయ పార్టీల గుర్తుతో ఈ ఎన్నికలు నిర్వహించనున్నారు. బరిలో ఉండాలనుకున్న అభ్యర్థులు పార్టీల టికెట్‌ల కోసం తీవ్ర స్థాయిలో ప్రయత్నిస్తున్నారు. ప్రధానంగా సిరిసిల్లలో బిఆర్ఎస్ టికెట్ల కోసం తీవ్ర పోటి నెలకొనగా వేములవాడలో కాంగ్రెస్ టికెట్ల కోసం పోటి ఉంది. సిరిసిల్ల మున్సిపాలిటీలో ఈ సారి ఎలాగైన తిరిగి గులాబి జెండాను ఎగురవేసేందుకు కెటిఆర్ ప్రణాళిక బద్దంగా ముందుకు సాగుతున్నారు. అధికార కాంగ్రెస్ పార్టీలో రెండు గ్రూపులుండడంతో నాయకుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. బిజెపి గతంలోకంటే ఈసారి అధిక వార్డులను కైవసం చేసుకుని సత్తా చాటాలని చూస్తుంది. చాల వార్డుల్లో కాంగ్రెస్, బిజెపిలకు పోటీ చేసే అభ్యర్థులు లేకపోవడం గమనార్హాం. మొత్తం మీద ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో సిరిసిల్ల, వేమలవాడ పట్టణాల్లో సందడి నెలకొంది. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో మొత్తం ఓటర్లు 81,959 మంది ఓటర్లుండగా ఇందులో పురుషులు 39, 942 మంది, మహిళలు 42,011 మంది, ఆరుగురు ఇతరులున్నారు. నామినేష్ల స్వీకరణకు సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సిరిసిల్ల మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్ పరిశీలించారు.

# మున్సిపల్ ఎన్నికలకు అందరు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల జిల్లాలో 5 మున్సిపాలిటీలో నిర్వహించనున్న ఎన్నికలకు అధికారులు, రాజకీయ పార్టీలు, మీడియా మరియు ప్రజలు ఎన్నికలు సజావుగా సాగేలా సహకరించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూజిల్లాలోని 5 మున్సిపాలిటీల పరిధిలోని 136 వార్డులకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. వివరాలు:జగిత్యాల మున్సిపల్ 50ధర్మపురి 15రాయికల్ 12కోరుట్ల 33మెట్ పెల్లి 26 ఇందుకుగాను మొత్తం 379 పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేశామని అలాగే అవసరం మేరకు పోలింగ్ సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. జిల్లాలోని 5 మున్సిపాలిటీలో జరగబోయే రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు అందరు సహకరించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ కోరారు. అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి మాట్లాడుతూరెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు అన్ని రకాలుగా పోలీస్ బందోబస్త్ చేశామని ఎన్నికలు విజయవంతం అయ్యేలా పోలీసు సిబ్బందికి అందరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్డీవో మధుసూదన్, డిపిఆర్వో పి. నరేష్, కలెక్టరేట్ ఏవో హకిమ్, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కుంభకోణంపై రాజ్‌భవన్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు

**గోదావరిఖని ,ప్రభాతవార్త:**

కుంభకోణాల ముసుగులో సింగరేణి సంపదను దోచుకునే యత్నాలను అడ్డుకోవాలంటూ భారత రాష్ట్ర సమితి నేతలు రాజ్యపాలకుడిని కలిసి వినతిపత్రం సమర్పించిన ఘటన రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. సింగరేణి బొగ్గు సంస్థలో జరుగుతున్న అక్రమాలు, నిధుల దుర్వినియోగం, ఒప్పందాల కేటాయింపుల్లో పారదర్శకత లోపించిందంటూ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్య నేతలు హైదరాబాద్‌లోని లోకభవన్‌లో రాజ్యపాలకుడు జిష్ణుదేవవర్మను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థలో జరుగుతున్న అనేక అంశాలను ఆధారాలతో సహా వివరించామని, స్వతంత్రంగా సమగ్ర విచారణ జరిపించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు పార్టీ నాయకులు తెలిపారు. రాష్ట్రానికి జీవనాడిలాంటి సింగరేణి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజాధనాన్ని దోచుకోవడం అన్యాయమని వారు స్పష్టం చేశారు. వినతిపత్రం సమర్పించిన అనంతరం పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సింగరేణిలో జరుగుతున్న దోపిడీ వ్యవహారాన్ని బయటపెట్టినప్పటి నుంచి పాలక పక్షంలో గుబులు మొదలైందన్నారు. ఆధారాలతో సహా కుంభకోణాలను వెలుగులోకి తీసుకురాగానే పాలకుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నట్లుగా పరిస్థితి మారిందని విమర్శించారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు దూరవాణి సంభాషణల గూఢశ్రవణం కేసుల పేరుతో ఒక్కొక్కరిని విచారణకు పిలుస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. సింగరేణి కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని కేటీఆర్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి అంటే కోల్ మాఫియా నాయకుడిగా కార్మికులు భావించే స్థాయికి పరిస్థితి దిగజారిందన్నారు. సంస్థ నిధులను ప్రజాప్రయోజనాలకు కాకుండా రాజకీయ ప్రచారాలు, వ్యక్తిగత ప్రతిష్ఠ కోసం వినియోగిస్తున్నారని దుయ్యబట్టారు. ఫుట్ బాల్ పేరుతో కోట్ల రూపాయల సింగరేణి నిధులను దుర్వినియోగం చేశారన్న ఆరోపణలపై ఇప్పటివరకు పాలకుల నుంచి స్పష్టమైన సమాధానం రాలేదని గుర్తు చేశారు. ఒప్పందాల ఆహ్వానాల విషయంలో కొత్త నిబంధనలు పెట్టి పారదర్శకతకు తూట్లు పొడుస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు.

# ప్రజా పాలనకు ఆకర్షితులయ్యే... కాంగ్రెస్‌కు వలసలు

**-పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ప్రజా పాలనకు ఆకర్షితులయ్యే... కాంగ్రెస్‌కు వలసలు పెరుగుతున్నాయని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి 1వ వార్డు బందంపల్లి బిఆరఎస్ మాజీ కౌన్సిలర్ వీరబోయిన శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాదసి రవీందర్, ప్రసాద్, కడారి తిరుపతి, దామోదరీ శ్రీనివాస్, కొలకాని రవి, నక్క శంకర్, చిట్టవేన మహేష్, 20 మంది నాయకులు బిఆరఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు సమక్షంలో వారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పెద్దపల్లిలోని 21వ వార్డు శాంతి నగర్‌లో విద్యుత్ ప్రజాబాటలో భాగంగా ఎసఎస్ 137/100కేవీ ట్రాన్స్ ఫార్మర్‌ను 160 కేవీగా అదనపు కెపాసిటీ పెంచి విద్యుత్ అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.

## పెద్దపల్లి మున్సిపల్ పోరు...

# హీటెక్కిన రాజకీయం..

- ◆ గందరగోళంలో అభ్యర్థులు !
- ◆ ముందంజలో కాంగ్రెస్..
- ◆సందిగ్ధంలో ఇతర పార్టీలు
- ◆ జాతర ఎఫెక్ట్... ప్రచారానికి అడ్డంకి !



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి మున్సిపాలిటీకి ఎన్నికల నగారా మోగడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. నేటి నుంచి నామినేషన్ల స్వీకరణతో ప్రధాన పార్టీల మధ్య వ్యూహ ప్రతివ్యూహాలతో మున్సిపల్ బరి ఆసక్తికరంగా మారింది. ఎన్నికల షెడ్యూల్ వివరాలు:మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ముఖ్యమైన తేదీలు ఇలా ఉన్నాయి. నామినేషన్ల స్వీకరణ: జనవరి 28 నుంచి 30 వరకు, నామినేషన్ల పరిశీలన: (స్క్రూటీనీ) జనవరి 31, ఉపసంహరణ, తుది జాబితా: ఫిబ్రవరి 3పోలింగ్ తేదీ: ఫిబ్రవరి 11కౌంటింగ్, ఫలితాలు: ఫిబ్రవరి 13చైర్మన్ ఎన్నిక: ఫిబ్రవరి 15,ఓటర్ల సరళి: పెద్దపల్లి మున్సిపాలిటీలో మొత్తం 43,789 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పురుషులు: 21,660 మహిళలు: 22,127 ఇతరులు: ఇద్దరు.

### ⦿ముందంజలో కాంగ్రెస్.. సందిగ్ధంలో ఇతర పార్టీలు

ఎన్నికల బరిలో అభ్యర్థుల ప్రకటన విషయంలో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వ్యూహంతో ముందుకు వెళ్తోంది. స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఇప్పటికే కొన్ని డివిజన్లలో అభ్యర్థులను ఖరారు చేసి ప్రచారంలో వేగం పెంచారు. అయితే, బి ఆర్ ఎస్, బిజెపి వంటి ఇతర ప్రధాన పార్టీలలో ఇప్పటికీ అభ్యర్థుల ఎంపికపై స్పష్టత రాకపోవడంతో ఆశావహులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పార్టీ పెద్దలు సర్వేల పేరుతో కాలయాపన చేస్తుండటంతో, టికెట్ దక్కుతుందో లేదో తెలియక అభ్యర్థులు నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. నామినేషన్లకు కేవలం మూడు రోజులే సమయం ఉండటంతో అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది.

### ⦿జాతర ఎఫెక్ట్... ప్రచారానికి అడ్డంకి !

మరోవైపు, తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకమైన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సరిగ్గా నామినేషన్ల సమయంలోనే రావడం అభ్యర్థులకు ఇబ్బందిగా మారింది. ఓటర్లంతా జాతర మూడ్‌లో ఉండటం, చాలామంది మేడారం పయనమవ్వడంతో ప్రచారం నిర్వహించడానికి సమయం దొరకడం లేదని అభ్యర్థులు వాపోతున్నారు. ఇది ఇలా ఉండగా నామినేషన్ల దాఖలుకు జనవరి 30 చివరి తేదీ కావడంతో, రేపటి నుండి మున్సిపల్ కార్యాలయం అభ్యర్థుల సందడితో కిటకిటలాడనుంది.

## మంత్రి పొన్నం ను కలిసిన ఉపసర్పంచ్ భాను

**.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.**

.రాష్ట్ర రోడ్డు రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కరీంనగర్ లో తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేట గ్రామ ఉప సర్పంచ్ పుట్ట భాను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ పుట్ట బాను ను శాలువా తో సన్మానించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.



## గౌడ భవన నిర్మాణానికి లక్ష విరాళం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**

జిల్లాలోనిర్మించ తలపెట్టిన గౌడ సంఘ భవన నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం అందజేసి తన ఉదారతను చాటుకున్నారు.మండలములోని కందికట్కూర్ గ్రామానికి చెందిన ముత్యం సతీష్ కుమార్ గౌడ్ గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చీదుగు గోర్వన్ గౌడ్ కు మంగళవారం నగదు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు సతీష్ గౌడ్ పై ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలోప్రధాన కార్యదర్శి బుర్ర నారాయణ గౌడు,మషణం తిరుపతి గౌడ్ పాల్గొన్నారు



## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



ఇల్లంతకుంటకు చెందిన గడ్డం సింహాద్రి తండ్రి గడ్డం పర్శరాములు ఇటీవల మృతి చెందగా సర్పంచ్ రాజు మంగళవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు.తన వంతు సహాయంగా10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఇలాంటి విషాద సమయంలో బాధిత కుటుంబాలకు అండగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీనివాస్,సుమన్,శ్రీకాంత్ నాయకులు కొట్టె వెంకన్న,అశోక్, తిరుపతి,శ్రీను,ధనుంజయ్,మురళి తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపం నిర్మాణంకై కరపత్రం ఆవిష్కరణ

**ఇల్లంతకుంట, ప్రభాతవార్త**



మండలం రేపాకలో కామ్రేడ్ రొండ్ల మాధవరెడ్డి స్థూపం నిర్మాణం కోసం మంగళవారం కరపత్రం ఆవిష్కరణ చేశారు.సీపీఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్ ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేసి,స్థూపం నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. నిర్మాణానికి మండల ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలోమండల కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతి రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు మంద అనిల్,కడారి రాములు,వండపెల్లి లక్ష్మణ్,దళిత హక్కుల పోరాట సమితి నాయకురాలు పవిత్ర, రాజశేఖర్ రాజు,నరేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు విరాళాలు

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త**

..తంగళ్ళపల్లి మండలం తాడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రిపబ్లిక్ డే సందర్భంగా పలువురు దాతలు పాఠశాల అభివృద్ధికి విరాళాలు అందజేశారు.విద్యార్థులకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునే సమయంలో విద్యార్థులు కింద కూర్చుంటున్న తరుణంలో ఇబ్బంది తొలగించుటకు సుమారు పదివేల రూపాయల విలువగల గ్రీన్ మ్యాట్ ను నగునూరి పర్షరాములు,అబ్బాయిల టాయిలెట్స్ రిపేర్స్,పాఠశాలలో గల ఇతర ప్లంబింగ్ రిపేరు కోసం గౌస్ మొహియుద్దీన్ కుటుంబ సభ్యులు యాభై వేల రూపాయల విరాళం అందజేశారు.విరాళాన్ని అందజేసిన నగునూరి పరశురాములు, మొహియుద్దీన్ కుటుంబ సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయ బృందం,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర రవీందర్,శ్రీకాంత్,గ్రామ సర్పంచ్ రెడ్డిమల్ల సదానందం,ఉప సర్పంచ్ కోస్ని శ్రీధర్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ లు వాణి,రేవతి,ఉపాధ్యాయులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఉపాధి అవకాశాలకు ప్రభుత్వం కృషి



**శ్రీగంభీరావుపేట, ప్రభాతవార్త:**

మహిళల ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వము కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వక్ బోర్డ్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనీ అన్నారు. గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ అధ్యక్షతన మంగళవారము గంభీరావుపేట మండల కేంద్రంలోని షాదీఖానాలో మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉపాధి ప్రోత్సాహం కల్పించాలని లక్ష ్యంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. తాను ఇక్కడే పుట్టి పెరిగి విద్యాభ్యాసం చేసి ఈ స్థాయికి ఎదిగినట్లు వివరించారు. గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. పార్టీలకు అతీతంగా మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి మండలాన్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ఏ వర్గానికి చెందిన వారు సహాయం కోరి వస్తే తక్షణము వారికి సహాయం అందిస్తానని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, మత్స్యకారుల కార్పొరేషన్ లకు సంబంధించిన రుణాల మంజూరి విషయమై తన వంతు కృషి చేశానన్నారు. కూడా సంప్రదిస్తే మార్గదర్శనం చేస్తానని అన్నారు. మండల పరిధిలోని పెద్దమ్మ స్టేజి వద్ద ఆర్టీసీ ఎక్స్ప్రెస్ బస్సులు ఆగేవిధంగా చొరవ తీసుకోవాలని ఉప సర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి ఈ సందర్భంగా కోరగా స్టాప్ ఏర్పాటుకు మంత్రి పొన్న ప్రభాకర్ తో మాట్లాడడం జరిగిందని త్వరలోనే స్టాప్ ఏర్పాటు జరుగుతుందని తెలిపారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన పలు కుట్టుమిషన్లను మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హమీద్ లతోపాటు పాలకవర్గ సభ్యులు మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 27, ప్రభాతవార్త:**

ఎన్నికల సంఘం (ఎస్ ఈ సీ) నిబంధనలకు అనుగుణంగా అధికారులు అందరూ ముందుకు వెళ్లాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు, తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో ఇంచార్జి కలెక్టర్ జిల్లా సమీకృత కార్యాలయం నుంచి మంగళవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల కోడ్ పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. మున్సిపాలిటీలో పరిధిలో ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ఫ్లెక్సీలు, హోర్డింగులు, చిత్ర పటాలు, శిలాఫలకాలు మూసివేయాలని సూచించారు. బస్ స్టాండ్, ఇతర ప్రభుత్వ ఆస్తుల వద్ద ఏమీ ఉండవద్దని, మున్సిపాలిటీలో వార్డ్ ఆఫీసర్లు, జిపిఓలు లతో వెంటనే ఈ ప్రక్రియ మొదలు పెట్టాలని ఆదేశించారు.

ఈ టెలి కాన్ఫరెన్స్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ అదనపు ఎస్పీ చంద్రయ్య సిరిసిల్ల వేములవాడ ఆర్ డి ఓ లు వెంకటేశ్వర్లు, రాధాబాయి మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



**గంభీరావుపేట,ప్రభాతవార్త:**

గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గంభీరావుపేట మండలం నాగంపేట జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయులు గంధ్యాడపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా సర్పంచ్ మద్దుల రాజిరెడ్డి, పిఆర్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కటకం రమేష్, కన్వీనర్ ప్రభాకర్ రావులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. గంగారాం, మాజీ జెడ్పిటిసి మల్లు వారి నర్సాగౌడ్, ఉప సర్పంచ్ నవీన్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ దోమకొండ ఎల్లం, నాగభూషణం, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాల ఎల్లయ్య, శ్రీనివాస్, ఉపాధ్యాయులు సతీష్, శ్రీనివాస్, విజయ, శ్రావ్య, శృతి లతోపాటు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విధులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 27,,ప్రభాతవార్త:**

ఎన్నికల నోడల్ అధికారులు తమ విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. నోడల్ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమావేశమై, వారి విధుల సన్నద్ధతపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, నోడల్ అధికారుల విధులు, బాధ్యతలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.రాబోయే ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకం చేపట్టినట్లు తెలిపారు. మానవ వనరుల నిర్వహణ, శిక్షణ, రవాణా, మోడల్ కోడ్ కండక్ట్, ఖర్చు పర్యవేక్షణ, పోస్టల్ బ్యాలెట్, ఎలక్టోరల్ రోల్స్, ఎన్నికల పరిశీలకులు విషయమై నోడల్ అధికారుల నియామకం చేసినట్లు తెలిపారు.షెడ్యూల్ వివరాలుఎన్నికల నోటిఫికేషన్ జారీ: 28012026 (బుధవారం)నామినేషన్ల స్వీకరణ: 28012026 నుండి ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకునామినేషన్ల దాఖలుకు చివరి తేదీ: 30012026 (శుక్రవారం) సా.5.00 గంటల వరకునామినేషన్ల పరిశీలన: 31012026 (శనివారం) ఉదయం 11.00 గంటల నుంచిచెల్లుబాటు అయ్యే అభ్యర్థుల జాబితా: 31012026నామినేషన్ తిరస్కరణపై అప్పీల్: 0102 2026 (ఆదివారం) సా.5.00 గంటల వరకుఅప్పీల్స్ పరిష్కారం: 0202 2026 (సోమవారం)నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ: 03022026 (మంగళవారం) సా.3.00 గంటల వరకుతుది అభ్యర్థుల జాబితా విడుదల: 03022026పోలింగ్ తేదీ: 11022026 (బుధవారం) ఉదయం 7.00 నుంచి సాయంత్రం 5.00 వరకురీ-పోల్ (అవసరమైతే): 12022026 (గురువారం)ఓట్ల లెక్కింపు: 13022026 (శుక్రవారం) ఉదయం 8.00 గంటల నుంచిఫలితాల ప్రకటన: ఓట్ల లెక్కింపు పూర్తైన తరువాత ప్రకటిస్తారు.ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, నోడల్ అధికారులు గీత, లక్ష్మణ్, శ్రీనివాసాచారి, జగన్ మోహన్ రెడ్డి, నవీన్, ప్రవీణ్, అన్సార్, మీర్జా ఫసహత్ అలీ బేగ్, శ్రీనివాస్, భారతి, మల్లికార్జున రావు, షర్ఫుద్దీన్, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల కోసం సమ్మక్క సారలమ్మ ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లు..

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..**

ఓబులాపూర్ సమ్మక్క సారలమ్మ ల మహా జాతరకు సర్వం సిద్ధమైంది.బుధవారం నుండి శనివారం వరకు నాలుగు రోజులపాటు ఓబులాపూర్ జాతర వైభవంగా సాగనుంది.ఇందుకోసం సమ్మక్క సారలమ్మల ఆలయ కమిటీ భారీ ఏర్పాట్లు చేసింది. మహా జాతరలో కీలకమైన నాలుగు రోజులు లక్షలాదిగా భక్తులు తరలి రానుండగా ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లను చేసింది.తేదీ 28 బుధవారం రోజున సమ్మక్క సారలమ్మలు గద్దెలకు చేరుకోనున్నారు.గురువారం రోజున బండ్ల తిరుగుట,బోనాలు తీయుట జరుగుతాయి.శుక్రవారం రోజున సమ్మక్క సారలమ్మల జాతర,ఒడిబియ్యం పోయుట,మొక్కలు సమర్పించుట, కట్నాలు,కానుకలు,ప్రముఖ కళాకారుడు మిద్దె రాములు శిష్యులతో ఒగ్గు కథలు నిర్వహిస్తారు. శనివారం రోజున వనదేవతలు గద్దెల నుంచి వన ప్రవేశం జరుగును.దీంతో జాతర ముగియనుంది.ఇతర రాష్ట్రాల నుంచి తరలిరానున్న భక్తులుఈ జాతరకు మన ప్రాంత ప్రజలతో పాటు మహారాష్ట్ర, నాగపూర్,నాందేడ్,ఆర్మూరు,భీమండి వర్లి,చెన్నై, సోలాపూర్ రాష్ట్రాల నుంచి భక్తులు రానున్నారు

# అన్నదాతల మోటార్ల దొంగలపై ఉక్కుపాదం మోపాలి

బీజేపీ కిసాన్ మోర్చా డిమాండ్

ఒకే నెలలో 27 మోటార్ల చోరీ..

రైతుల్లో ఆందోళ బాధిత రైతులను పరామర్శించి, ఎస్సైకి ఫిర్యాదు చేసిన బీజేపీ నేతలు

రామడుగు ప్రభాతవార్త



అన్నదాతల పాలిట శాపంగా మారిన కరెంటు మోటార్ల దొంగల ముఠాపై పోలీసులు ఉక్కుపాదం మోపాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని, చోరీకి గురైన మోటార్లను రికవరీ చేయాలని కోరారు. గణతంత్ర దినోత్సవం రోజు రాత్రి రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు మోటార్లను ఎత్తుకెళ్లిన ఘటనపై కృష్ణారెడ్డి తీవ్రంగా స్పందించారు. మంగళవారం ఆయన రైతు నాయకులు మావురం మల్లికార్జున రెడ్డితో కలిసి సంఘటనా స్థలాన్ని సందర్శించారు. బాధిత రైతులు ముదిగంటి కళాధర్ రెడ్డి, కేతిరెడ్డి లక్ష్మారెడ్డి, నారెడ్డి మధుకర్ రెడ్డి, మిర్యాల తిరుపతి రెడ్డి, దాసరి యుగంధర్ రెడ్డిలను పరామర్శించి వివరాలు సేకరించారు. అనంతరం రైతులతో కలిసి రామడుగు ఎస్సై కె.రాజుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. చొప్పదండి సర్కిల్ పరిధిలో కేవలం ఒకే నెలలో 27 మోటార్లు చోరీకి గురికావడం తో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు దొంగలను కేవలం “చిల్లర దొంగలు“గా భావించి కఠిన చర్యలకు ఉపక్రమించక పోవడం వల్లే వారి ఆగడాలు పెరుగుతున్నాయని విమర్శించారు. దొంగలతో పాటు, దొంగిలించిన రాగి, అల్యూమినియం కొనుగోలు చేసే స్క్రాప్ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుని, వారిపై హిస్టరీ షీట్లు తెరవాలని మోటార్ల దొంగతనాలకు వ్యవస్థీకృత నేరంగా పరిగణించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ఏడాది పెద్దకుర్మపల్లెలో నిందితులను పట్టుకున్నప్పటికీ, రైతుల మోటార్లను రికవరీ చేయడంలో పోలీసులు విఫలమయ్యారని ఆయన గుర్తుచేశారు. పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ మొదలుకొని చొప్పదండి, జగిత్యాల జిల్లాల వ్యాప్తంగా అంతర్ జిల్లా దొంగల ముఠాలు సంచరిస్తున్నాయని ఆరోపించారు. కరీంనగర్ పోలీస్ కమిషనర్ వెంటనే స్పందించి, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దొంగతనాలను అరికట్టాలని, రైతులకు భరోసా కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, బాధిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వాటర్ ట్యాంక్ నుండి త్రాగునీటి సరఫరా చేయండి

సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు

**రామగిరి, ప్రభాతవార్త:** తాగునీటి సరఫరా విషయంలో లక్ష్మీ ్మ నగర్ ప్లాట్లలోని 650 ఇంటి స్థలాలతో పాటు నూతన లద్నాపూర్ ఫ్లాట్స్‌లోని 550 ఇంటి స్థలాలను కలుపుకొని, నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్ నుంచి ఈ ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేయాలని స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను తయారు చేయాలని కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులు వాటర్ ట్యాంక్‌ను పరిశీలించారు. సింగరేణి యాజమాన్యం రూ కోటి పది లక్షలతో నిర్మించిన ఐదు లక్షల గ్యాలన్ల వాటర్ ట్యాంక్ వృధాగా ఉంటుందని సర్పంచ్ పల్లె ప్రతిమా పీవీరావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచంద్రరావు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై విచారణ జరిపి తాగునీటి ఎద్దడి తీర్చాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ వార్డు సభ్యులు పుణ్ణం మణితేజ, బత్తిని ప్రశాంత్, సూత్రం శ్రీధర్, గుగ్గిళ్ళ సోమయ్య, తాటికొండ మొగిలి, లక్ష్మారెడ్డి, బైరంగుల యాదగిరి, అలవాల రాజయ్య, సూత్రం నరేష్, పులిపాక రాజన్న, ఏకు రవీంద్ర, ఏకు సురేష్, బొగే సతీష్, దేవసాని రాజయ్య, ఎత్తడి నర్సయ్య, ఎండి, మొహిద్, బైరంగుల మంజుల, పద్మతో పాటు కాలనీకి చెందిన పలువురు స్థానికులు పాల్గొన్నారు.



# ఆర్జీ-1 ఏరియా ఉత్తమ అధికారికి సన్మానం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆర్జీ-1 ఏరియా నుంచి ఉత్తమ అధికారిగా ఎంపికైన దేవర శ్రావణ్ కుమార్‌ను కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ అధినేత చేతుల మీదుగా దేవర శ్రావణ్ కుమార్‌కు శాలువాతో సన్మానం చేసి బహుమతి అందజేశారు. అనంతరం వారు మర్యాదపూర్వకంగా ఆర్జీ-1 ప్రాంత ప్రధాన కార్యాలయంలో ప్రాంతీయ ప్రధాన అధికారిని కలిశారు. ఈ సందర్భంగా ఆర్జీ-1 ప్రాంత ప్రధాన అధికారి లలిత్ కుమార్ ఉత్తమ అధికారిగా ఎంపికైన దేవర శ్రావణ్ కుమార్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓసీ-5 ప్రాజెక్టు అధికారి డి. రమేష్, ఆర్థిక విభాగ ఉప ప్రధాన అధికారి ధనలక్షి ్మ భాయి, ఆస్తుల విభాగ ఉప ప్రధాన అధికారి కుమారస్వామి, వ్యక్తిగత విభాగ నిర్వాహకుడు రవీందర్ రెడ్డి, ఉప ప్రధాన నిర్వాహకుడు వేణు, సీనియర్ భద్రతాధికారులు ఫిరోజ్ ఖాన్, హనుమంతరావు, ఆస్తుల విభాగ అధికారి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మి నగర్ ప్లాట్‌లలో అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన

రామగిరి, ప్రభాతవార్త:



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని లద్నాపూర్ (లక్షి ్మ నగర్) ప్లాట్‌లలో సమస్యల పరిష్కారానికి అధికారుల మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. ఇటీవల సింగరేణి ప్రజాభిప్రాయ సేకరణ సందర్భంగా స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావులు కలిసి లక్ష్మీ ్మ నగర్ లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు. ఈ నెల 21న బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావులతో కలిసి లక్ష్మీ ్మ నగర్ అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యుదీకరణ, డ్రైనేజీ, సీసీ రోడ్లు, తాగునీటి సరఫరా వంటి ప్రధాన సమస్యలపై విస్తృతంగా చర్చ జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు పలు శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిశీలిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం పంచాయతీ రాజ్ శాఖ జిల్లా ఈఈ టి. శంకర్, రామగిరి పంచాయతీ రాజ్ శాఖ ఏ ఈ వరలక్షి ్మ, మిషన్ భగీరథ గ్రిడ్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి నిత్య లక్ష్మీ ్మ నగర్ ప్లాట్లను సందర్శించి సీసీ రోడ్ల నిర్మాణం, తాగునీటి సరఫరా అంశాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్?తో పాటు వార్డు సభ్యులు పుణ్ణం మణితేజ, బత్తిని ప్రశాంత్, సూత్రం శ్రీధర్, గుగ్గిళ్ళ సోమయ్య, తాటికొండ మొగిలి, లక్ష్మారెడ్డి, బైరంగుల యాదగిరి, అలవాల రాజయ్య, సూత్రం నరేష్, పులిపాక రాజన్న, ఏకు రవీంద్ర, ఏకు సురేష్, బొగే సతీష్, దేవసాని రాజయ్య, ఎత్తడి నర్సయ్య, ఎండి, మొహిద్, బైరంగుల మంజుల, పద్మతో పాటు కాలనీకి చెందిన పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# నిబంధనలను అనుసరిస్తూ నామినేషన్ల సమర్పించాలి

మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు ఎన్నికల నిబంధనలను అనుసరిస్తూ నామినేషన్ల సమర్పించాలని అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అధికారి, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 28 నుంచి 30 వరకు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5గంటల వరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో రిటర్నింగ్ ఆఫీసర్ ద్వారా నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. నామినేషన్ స్వీకరణలో భాగంగా మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐ ప్రవీణ్ కుమార్, ఎసఐ లక్ష ్మణ్ రావు సందర్శించి భద్రతపై కమిషనర్‌తో చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నామినేషన్ వేసే అభ్యర్థులు మున్సిపల్ కార్యాలయంకు సాగర్ రోడ్ నుండి రావాలని, మున్సిపల్ కార్యాలయం నుండి 100 మీటర్ల వరకు ఎటువంటి వాహనాలకు అనుమతి ఉండదని తెలిపారు. నామినేషన్ వేసే వ్యక్తితో పాటు మరో ఇద్దరికి మాత్రమే లోపలికి అనుమతి ఉంటుందని అన్నారు. రూం నెంబర్ 1లో వార్డు నెంబబీర 1 నుంచి 12 వరకు, రూం నెంబర్ 2లో వార్డు నెంబర్ 13 నుంచి 24 వరకు, రూం నెంబర్ 3లో వార్డు నెంబర్ 25 నుంచి 36 వరకు పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

# రంజాన్ పండగ ఘనంగా జరుపుకోవాలి

అదనపు కలెక్టర్ బిఎస్ లత

ఔజగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



రంజాన్ మాసం త్వరలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ముందస్తు పండగ ఏర్పాట్లలో భాగంగా వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, పీస్ కమిటీ సభ్యులు మరియు ముస్లిం మత పెద్దలతో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్. లత మంగళవారం రోజున కలెక్టరేట్లని సమావేశమందిరంలో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి. ఎస్. లత మాట్లాడుతూపీస్ కమిటీ సభ్యులు మరియు ముస్లిం మత పెద్దలు మాట్లాడిన అంశాలు నోట్ చేసుకున్నామని పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లోని మసీద్ ల వద్ద పారిశుధ్య కార్యక్రమ నిర్వహణ, బ్లీచింగ్ చల్లడం, డస్ట్ బిన్ లు ఏర్పాటు వంటి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్, పంచాయితీ అధికారులను ఆదేశించారు. విద్యుత్ నిరంతరం గా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఎస్సీ టీజీ ఎంపీడీసీఎల్ ఆదేశించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటన లు జరుకుండ అందరూ కలిసి రంజాన్ పండగను ఘనంగా జరుపుకోవాలని ఇందుకు మత పెద్దలు సహకరించాలని అధికారులందరు సమన్వయంతో అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, పోలీస్ శాఖ అధికారులు, పీస్ కమిటీ సభ్యులు, ముస్లిం మత పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు రిజిస్ట్రీపై స్పెషల్ డ్రైవ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జగిత్యాల జిల్లా వ్యాప్తంగా రైతు రిజిస్ట్రీ ప్రక్రియను వేగవంతం చేయడానికి వ్యవసాయ శాఖ ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రైతు సంక్షేమ పథకాలకు రైతు రిజిస్ట్రీ తప్పనిసరిగా ఉండాలని, అలాగే ప్రభుత్వ పథకాలు సకాలంలో, పారదర్శకంగా రైతులకు అందించేందుకు రైతు రిజిస్ట్రీ ఎంతో కీలకమని జిల్లా వ్యవసాయ అధికారి తెలిపారు. జిల్లాలో మొత్తం 2,46,317 మంది రైతులు ఉండగా, ఇప్పటివరకు 1,26,233 మంది రైతుల రిజిస్ట్రీ పూర్తి చేసినట్లు



తెలిపారు. ఇంకా 1,20,084 మంది రైతుల రిజిస్ట్రేష న్లు పెండింగ్ ఉన్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ప్రతి రైతు తప్పనిసరిగా తమ రిజిస్ట్రేషన్ను పూర్తిచేయాలని సూచిం చారు. పెండింగ్లో ఉన్న రైతుల రిజిస్ట్రీని త్వరితగతిన పూర్తి చేయడానికి అన్ని మండలాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు తమ సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారి లేదా మండల వ్యవసాయ అధికారి లను సంప్రదించి రైతు రిజిస్ట్రీ నమోదు పూర్తిచేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ విజ్ఞప్తి చేసింది.

# మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

అధికార యంత్రాంగం పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ ఎన్నికలకు అందరు సిద్ధంగా ఉండాలి

రాష్ట్రంలో 116 మున్సి పాలిటీలకు మరియు 7 కార్పొరేషన్లకు ఎన్నికలు

జిల్లాలో 5 మున్సి పాలిటీలకు ఎన్నికలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మున్సిపల్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని పేర్కొన్నారురెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలపై జిల్లా కలెక్టర్లు మరియు ఎస్పీలతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని. ఇందులో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు మరియు రాష్ట్ర డి జి పి బి. శివధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూరెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి 116 మున్సిపాలిటీలకు 07 కార్పొరేషన్లకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్లు అన్ని రకాలుగా ఏర్పాట్లు చేయాలని ఎస్పీ లు బందోబస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో జరిగే ఎన్నికలు కావున అధికారులు , పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండి ఎన్నికలు స్వేచ్ఛా మరియు పారదర్శకంగా జరిగేలా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు సూచించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు మాట్లాడుతూరెండవ సాధారణ గ్రామ పంచాయితీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించారని కలెక్టర్లు, ఎస్పీలు మరియు అధికార యంత్రాంగానికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పంచాయితీ ఎన్నికల లాగే రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు స్వేచ్ఛా మరియు పారదర్శకంగా నిర్వహించే విధంగా అన్నిరకాల చర్యలు తీసుకొని అన్ని రకాల ఏర్పాట్లు చేసుకొని మొత్తం అధికార యంత్రాంగం సర్వం సిద్ధంగా ఉంచాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర డి జి పి బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూరెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉండాలని తెలిపారు. అలాగే పట్టణ కేంద్రాల్లో జరిగే ఎన్నికలు కావున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని రకాల బందోబస్తు చర్యలు తీసుకోవాలని 24/7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు



చేయాలని తెలిపారు. అవసరమైతే అటవీ, ఎక్సైజ్ శాఖల సిబ్బందిని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీలకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూరెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 5 మున్సి పాలిటీలకు ఎన్నికలు జరుగనున్నట్లు వీటికి మున్సిపల్ కమిషనర్లు, స్పెషల్ ఆఫీసర్లు, నోడల్ ఆఫీసర్లు సిద్ధంగా ఉండాలని తెలిపారు. అలాగే సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్, క్రిటికల్ పోలింగ్ స్టేషన్లను మరొకసారి వెరిఫై చేయాలని సూచించారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడగానే అధికార యంత్రాంగం మొత్తం ఎన్నికల కమిషన్ పరిధిలోకి వస్తుందని అధికారులందరు ఎన్నికల నియమావళి సక్రమంగా పాటించాలని తెలిపారు. మొదట 24,48 మరియు 72 గంటల రిపోర్టులు వెనువెంటనే పంపాలని తెలిపారు. జగిత్యాల జిల్లాలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులందరు సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణలో మాన్‌పవర్ మేనేజ్‌మెంట్, శిక్షణ, బ్యాలెట్ బాక్సులు, రవాణా, మెటీరియల్ మేనేజ్‌మెంట్, ఖర్చుల పర్యవేక్షణ, మీడియా, హెల్ప్‌లైన్, ఫిర్యాదుల పరిష్కారం, నివేదికలు, మైక్రో అబ్జర్వర్లు తదితర కీలక అంశాలు జిల్లా స్థాయిలో బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. నియమితులైన నోడల్ అధికారులు జిల్లా ఎన్నికల యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ, రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, ఆదేశాల ప్రకారం విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి , ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, స్పెషల్ ఆఫీసర్లు, నోడల్ ఆఫీసర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

మనలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 15వ వార్డు ఎస్ కే ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో 2 కోట్ల 50 లక్షలతో 15 లక్షల లీటర్ల సామర్థం గల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ జగిత్యాల 1వ వార్డులో 17 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను,4వ వార్డులో రోడ్డు పనులను మంగళవారం పరిశీలించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ వెంట తాజా మాజీ కౌన్సిలర్ లు,వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూశంకుల పల్లి లో డ్రైనేజీ నిర్మాణం పూర్తి చేయడం తో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం చేయటం జరిగింది.జగిత్యాల పట్టణంలో అన్ని వార్డులలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పట్టణంలో అన్ని కుల సంఘాల భవనాలకు నిధులు మంజూరు చేయడం జరిగింది జగిత్యాల పట్టణ ధర్మపురి గొల్లపల్లి రోడ్డు బైపాస్ రోడ్డు పైప్ లైన్ సమస్య పరిష్కారానికి ఒక కోటితో టెండర్ ప్రక్రియ పూర్తయింది. జగిత్యాల తిప్పన్న పేట బ్లాక్ స్పాట్ రోడ్డుకు 16 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి త్వరలోనే పనులు ప్రారంభించుకుంటాం అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తోట మల్లికార్జున్ కుసరి అనిల్ క్యాదసు నాగయ్య క్యాదసు నవీన్ శరత్ రావు ఏనుగుల రాజు చుక్క నవీన్ కూతురు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం మహా జాతర పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల కలెక్టరేట్ లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మేడారం మహా జాతర పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్.సమ్మక్క, సారలమ్మ వన దేవతల మేడారం మహా జాతర జనవరి 28 నుండి 31 వరకు జరగనున్న నేపథ్యంలో దర్శనాలకు వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు.జిల్లా నుండి ఆర్.టి.సి బస్ లు అందుబాటులో ఉంటాయని తెలిపారు.వన దేవతల దర్శనాలకు వెళ్లే భక్తులు జాగ్రత్తగా వెళ్లి భక్తి శ్రద్ధలతో దేవతల కృప పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ , ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి కె. రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ కాలనీ డబుల్ బెడ్ రూమ్ సందర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల అర్బన్ కాలని డబల్ బెడ్ రూం హౌసింగ్ కాలనిలో కమలాకర్ షాప్ షార్ట్ సర్క్యూట్ తో కాలిపోవడంతో షాప్ సందర్శించి అధికారులతో మాట్లాడి జరిగిన ప్రమాదానికి అంచనా వేసే విధంగా చర్యలు తీసుకుకావాలని మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి సూచించారు.అనంతరంనూకపల్లి



అర్బన్ హౌసింగ్ కాలనిలో సందర్శించారుకాలనీ ప్రజలు అక్కడి సమస్యలు జీవన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు అర్బన్ కాలనీ సందర్శించారు మాజీ మంత్రి జీవన్ రెడ్డి అర్బన్ కాలనీ పరిస్థితి చూసిన జీవన్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం నూకపల్లి అర్బన్ కాలనీని 2 వార్డులు చేయాలని ఉత్తర్వులు జారీ చేసింది అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులకు అనుగుణంగా అర్బన్ కాలనిలో 2 వార్డులు ఏర్పాటు చేయాలని చెప్పాను అధికారులకు సైతం పలు సార్లు సూచించడం జరిగింది అన్నారు అర్బన్ కాలనీ కౌన్సిలర్ ఇక్కడి ప్రతినిధి ఇక్కడే ఉంటే వారి సమస్యలు వారు పరిష్కరించుకుంటారు అని ప్రతిప్రధాన చేశాను అన్నారు అర్బన్ కాలనీ 520 లోకేషన్ దాదాపు 2 సంవత్సరాల క్రితం నుండి ఇక్కడ నివాసితులు అయి ఉన్నారు500 ల కుటుంబాలు అంటే 2000 ఓట్స్ అని అన్నారు అధికారులకు పలు సార్లు వారి దృష్టికి తీసుకెళ్లిన చర్యలు తీసుకోలేదు అన్నారు ఈరోజు నూకపల్లి అర్బన్ కాలనిలో కనీస మౌలిక సదుపాయాలు లేవు నివాసిత ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దుర్గయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉటూరి హరీష్ కుటుంబానికి బ్రహ్మశ్రీ ఆశీస్సులు

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా గుట్ట రాజేశ్వర స్వామి దేవస్థానం సన్నిధిలో శివ మహాపురాణ ప్రవచన జ్ఞాన యజ్ఞము బ్రహ్మశ్రీ భాస్కర శర్మ మంగళవారం ఉటూరి హరీష్ ఉటూరి కళ్యాణి దంపతులను ఆశీర్వదించారు. ఈనెల 20 నుండి 28 వరకు జరుగనున్న శివ మహాపురాణం భగవత సప్తాహ ప్రవచన కర్త, అభినవ శుక, భాగవతం భాస్కర బీరుద్దాం కితులు బ్రహ్మ శ్రీ బుర్రా భాస్కర శర్మ చే అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రవచన కార్యక్రమం. నడుస్తుండగా పెద్ద ఎత్తున భక్తులు, మహిళలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉటూరి కుటుంబ సభ్యులు ఆసక్తితో కార్యక్రమం నిర్వహిస్తుండగా మంగళవారం ప్రభుత్వ ఉపాధ్యాయులు ఉటూరి హరీష్ ఉటూరి కళ్యాణి దంపతులను శాలువాతో సన్మానించి, శివుడి ప్రతిమను అందించిన బ్రహ్మశ్రీ భాస్కర శర్మ వారిని ఆశీర్వాదించి, ఆశీస్సులు అందించారు.

## ప్లాస్టిక్ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

వరంగల్ సిటి జనవరి27 ప్రభాతవార్త

మేడారం జాతరలో ప్లాస్టిక్ నివారించే క్రమంలో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి జ్యూటుతో తయారు చేసిన బ్యాగులను ఆర్టీసీ డిపో మేనేజర్ భూక్యా ధరంసింగ్ పంపిణీ చేశారు.సమ్మక్కసారలమ్మ జాతరలో పేరుకుపోతున్న ప్లాస్టిక్ వ్యర్థాలను నియంత్రించే క్రమంలో జ్యూట్ తో తయారు చేసినట్లు,అలాగే ప్లాస్టిక్ నివారణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతలు గా తీసుకుని జ్యూట్ బ్యాగు లు వాడాలని తెలిపారు.జాతర పోయే భక్తులు బంగారం,ఇతర వస్తువులను కవర్లో తీసుకుపోవద్దన్ని గుర్తించి, వాటిని నిరోధించే క్రమంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

## జిల్లా కలెక్టర్ ను సన్మానించిన టీఎన్జీవోస్ నేతలు

వరంగల్ సిటీ జనవరి 27 ప్రభాతవార్త

వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ నాయకులు జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ సత్య శారద దేవిని సన్మానించారు. ఇటీవల ఓటర్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయిలో మోడల్ పోలింగ్ కేంద్రల ఏర్పాటు,ఉద్యోగుల కు ఉత్తమ శిక్షణ నిర్వహణకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ద్వారా ఉత్తమ అవార్డు ను స్వీకరించిన విషయం విధితమే. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీమతి డా సత్య శారదా దేవి ఐఏఎస్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఉద్యోగుల సమన్వయంతో ఇట్టి అవార్డు స్వీకరించడం జరిగిందని తెలిపారు. వరంగల్ ఎయిర్ పోర్ట్ భూ సేకరణ ఉద్యోగుల ప్రజల సహకారంతో పూర్తి చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో జిల్లాను రాష్ట్రస్థాయిలో అగ్రగామిగా నిలిపేందుకు ఉద్యోగులుగా తమ వంతు కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ వరంగల్ జిల్లా క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో స్ జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం, సహ అధ్యక్షులు లావుడియా హేమానాయక్ ఉపాధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, రజనీకాంత్, సహాయ కార్యదర్శి లు సుభాష్, గంగాధర్, పద్మ, మానస, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సాంబయ్య, భాను ప్రకాష్, సిటీ యూనిట్ కార్యదర్శి మధుచంద్ర, సంగెం యూనిట్ అధ్యక్షులు కిరణ్, రఘు విద్యాశాఖాఫోరం అధ్యక్షులు నాగరాజు, చందు జిల్లా నాయకులు దుర్గాప్రసాద్, సతీష్, ఆనందరావు పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మె కు మద్దతు గా కార్మికులు

వరంగల్ సిటి జనవరి27 ప్రభాతవార్త

ఫిబ్రవరి 12వ తారీకు జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నోటీసును గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రాజా రెడ్డి కి అందజేశారు.కేంద్ర ప్రభుత్వం అవలంబించే తీరు కార్మికుల కు తీరని అన్యాయం చేస్తుందని అన్నారు.లేబర్ కోడ్ లతో కార్పొరేట్ కంపెనీల దోచి పెడుతుందని తెలిపారు.దాని లో భాగంగా దేశ వ్యాప్త సమ్మె కు వరంగల్ మున్సిపల్ కార్మికులు సన్నద్ధం అవుతున్నారని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయ్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు ఉప్పలయ్య,నరేష్, వరంగల్,హనుమకొండ జిల్లాల మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు సింగారపు కృష్ణ,రెంటాల కోటేశ్వర్,కార్యదర్శులు జన్ను ప్రకాష్,బరుపట్ల మహేష్,సాంబయ్య,నవీన్ నవనీత,సుజాత, కవిత,సునీల్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## గోప క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డాక్టర్ ఆలేటి

కట్టంగూర్, జనవరి 27, ప్రభాతవార్త,



నల్లగొండ జిల్లా గౌడ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను పవన్ సాయి ఆస్పత్రులు వ్యవస్థాపకులు డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపాను మండల, గ్రామ స్థాయిలో మరింత విస్తృత పర్చాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని పార్టీలు గౌడ్ లకు సముచితమైన ప్రాధాన్యతను కల్పించాలని అన్ని రాజకీయ పక్షాలను డిమాండ్ చేశారు. నల్గొండ జిల్లాలో గోపా జిల్లా కమిటీ పక్షాన గోపా సభ్యత్వాలను విస్తృతంగా చేయించి, గోపా ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా అధ్యక్షులు దంతూరి సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శేష వాహనంపై దర్శనం ఇచ్చిన స్వామివారు

### నేడు శ్రీ స్వామి వారి అగ్ని గుండాలు

**నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 27** నల్లగొండ జిల్లా కే తలమానిక మైనటువంటి నార్కెట్పల్లి మండలం చెరువుగట్టు శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. ఈనెల 23 నుండి 30వ తేదీ వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా మంగళవారం స్వామివారు తెల్లవారుజామునే శేష వాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉత్సవాలలో భాగంగా మంగళవారం తెల్లవారుజామున చతుర్వేద స్వస్తి,ఘన స్వస్తి, కళ్యాణమండపం నందు శేష వాహనంపై స్వామివారి సేవా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆలయ పరిసరాలలో శ్రీ స్వామివారిని శేష వాహనంపై ఊరేగించారు. పరమేశ్వరుడు శేష వాహనంపై దర్శనం ఇవ్వడం అత్యంత అరుదైన ఘట్టం.ఈ ఘట్టాన్ని తిలకించడానికి వేలాది మంది ప్రజలు గుట్ట ప్రాంతానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని కృతార్థులయ్యారు. వాహన సేవా కార్యక్రమం అనంతరం గవ్యాంత మార్జనలు, సూర్య నమస్కారాలు, దీక్ష హోమములు, రుద్ర హోమం, బలిహరణ,నదస్యం వేద స్వస్తి, సరస్వతీ పూజ, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహనివేదన, నీరాజన మంత్రపుష్పము, ఆంజనేయ స్వామి వారికి లక్ష తమలపాకుల పూజ, తీర్థప్రసాద వినియోగము, శ్రీ సూక్త హోమములు, శైవాగమ శాస్త్ర ప్రకారం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ మోహన్ బాబు, ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ,అర్చక బృందం, ఉత్సవ కమిటీ చైర్మన్ వారాల రమేష్, గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, గడుసు శేఖర్ రెడ్డి,కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది, స్వామివారి శేష వాహన సేవ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేడే స్వామివారి అగ్నిగుండాలు: సర్వ పాప వినాశనగరిగా భావించే శ్రీ స్వామి వారి అగ్నిగుండాలు నేడు తెల్లవారుజాము నిర్వహించనున్నారు అనంతరం పర్వత వాహన సేవ తదుపరి బ్రహ్మోత్సవ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

## 2026 ప్రపంచ తెలుగు కవుల మహాసభలకు ఎంపికైన ఎం జీ యూ విద్యార్థి కట్రావత్ గణేష్

**నార్కట్పల్లి ప్రభాతవార్త జనవరి 27** ప్రపంచ తెలుగు కౌల మహాసభలకు నల్లగొండ జిల్లా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం విద్యార్థి కాట్రా వద్ద గణేష్ ఎంపికయ్యారు.మహాసభలను ప్రపంచ తెలుగు కవుల సంఘం – ప్రపంచ తెలుగు కవుల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతోంది. "మన ఊరు – మన చరిత్ర" అనే అంశంపై రాష్ట్రస్థాయిలో తృతీయ బహుమతి సాధించిన కాట్రావత్ గణేష్ మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఎం.ఏ. తెలుగు శాఖ – ద్వితీయ సంవత్సరం విద్యార్థి అప్పంపేట గ్రామాలకు సంబంధించి నతెలుగు సాహిత్య రచనల ఆధారంగా సమగ్రమైన పరిశీలన అనంతరం ఈ మహాసభలకు అర్హులుగా ఎంపికై ఆహ్వాన పత్రికలు అందుకున్నారు. ప్రపంచీకరణ, కంప్యూటరీకరణ వేగంగా పెరుగుతున్న ఈ కాలంలో మాతృభాష, సాహిత్యం, కళారూపాల ప్రాముఖ్యతను చాటిచెప్పేలా, అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా 21, 22 ఫిబ్రవరి 2026 తుమ్మలపల్లి కళాక్షేత్రం, విజయవాడ వేదికగా "ప్రపంచ తెలుగు కవుల మహాసభలు" ఘనంగా నిర్వహించబడనున్నాయి. అప్పంపేట నుంచి ఈ ఘనత సాధించడం నిజంగా గర్వకారణం. ఈ గొప్ప విజయానికి కాట్రావత్ గణేష్ కు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మారం వెంకటరమణారెడ్డి, ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ అంజిరెడ్డి, తెలుగు శాఖ ఉపాధ్యాయులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇలాంటి మరెన్నో సాహిత్య విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# హుజురాబాద్ జిల్లా సాధనకై ర్యాలీ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:** హుజురాబాద్ జిల్లా సాధన జేఏసి పిలుపు మేరకు మంగళవారం హుజురాబాద్ పట్టణంలో భారీ ర్యాలీ, ఆందోళన నిర్వహించారు. కెమిస్ట్ – డ్రగిస్ట్ అసోసియేషన్, శ్రీ విగ్నేశ్వర ఆర్ఎంపి, పిఎంపి ల అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బస్సు డిపో చౌరస్తాలోని ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నుంచి భారీ ర్యాలీ తీస్తూ సైదాపూర్ చౌరస్తా మీదుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చౌరస్తా వరకు సంఘాల సభ్యులు హుజురాబాద్ జిల్లా మన హక్కు అంటూ నినాదాలు చేశారు. అనంతరం ప్రధాన రహదారి పై ఆందోళన జరిపారు. వారి ఆందోళనతో వరంగల్ – కరీంనగర్ జాతీయ రహదారి పై రాకపోకలకు అంతరాయం కలిగింది. ఈ సందర్భంగా జిల్లా సాధన జేఏసి కన్వీనర్ భీమోజు సదానందం మాట్లాడుతూ హుజురాబాద్ కంటే జనాభా, వైశాల్యం, భౌగోళిక విస్తీర్ణంలో చిన్నవైన ప్రాంతాలను జిల్లాలుగా ప్రకటించినా అన్ని అర్హతలున్న హుజురాబాద్‌ను పట్టించుకోలేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త జిల్లాల ప్రక్షాళన చేపట్టనున్న నేపథ్యంలో వెంటనే హుజురాబాద్‌ను జిల్లాగా ప్రకటించాలని, ఈ జిల్లాకు భారత మాజీ ప్రధాని, పివి నరసింహారావు పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. జిల్లా సాధన కోసం చేపట్టిన నిరసనతో ట్రాఫిక్ జామ్ కావడంతో ప్రయాణికులు ఇబ్బంది పడటంతో టౌన్ సిఐ కరుణాకర్ ఆందోళన చేస్తున్న వారికి నచ్చజెప్పి డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇవ్వడంతో నిరసనకారులు శాంతించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్, డ్రగిస్ట్ నాయకులు కర్ర పాపిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజేశం, ఆర్ఎంపి, పిఎంపిల మండల అధ్యక్షుడు కందగట్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చిలకమారి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు అడ్డగట్ల కృష్ణమూర్తి, కొలిపాక జగదీష్, మంచికట్ల సదానందం, పిట్ట శ్రీనివాస్, ఇప్పనపల్లి శ్రీనివాస్, జేఏసి నాయకులు పలకల ఈశ్వర్ రెడ్డి, మాజీ ఎంపిపి పొడిశెట్టి వెంకటరాజం, వేల్పుల రత్నం, చందుపట్ల జనార్దన్, వేల్పుల ప్రభాకర్, వెంకటేష్, సందెల వెంకన్న, సొల్లు సారయ్య, సాదుల రవీందర్ బాబు, ఆర్ఎంపిలు, పిఎంపిలు, కెమిస్ట్, అండ్ డ్రగిస్ట్ నాయకులు పాల్గొన్నారు.



# భద్రత నియమాలతో ప్రమాదాలు దూరం

### -- ఏసిపి మాధవి



**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** వాహనదారులు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి అన్నారు. మంగళవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం పురస్క రించుకొని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు ఆధ్వర్యంలో డ్రైవర్లకు అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్రైవర్లు తమ విధులను నిర్వహించే సమయంలో ప్రశాంతమైన మనసుతో వాహనాలు నడపాలని అన్నారు. మానసిక ఆందోళనలు ఉంటే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, దీని వల్ల డ్రైవర్ కుటుంబంతో పాటు రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ లేక మృతి చెందిన వారి కుటుంబాలు కూడా నష్టపోతాయని అన్నారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని కోరారు. అనంతరం ఎంవిఐ కంచి వేణు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రమాదాల నివారణ తగ్గే విధంగా ప్రభుత్వం జాతీయ భద్రత మాసోత్సవాలను నిర్వహిస్తుందని అన్నారు. తప్పనిసరిగా ప్రతి ఒక్కరు భద్రత నియమాలు పాటించాలని, అప్పుడే కుటుంబాలు సంతోషంగా ఉంటాయని అన్నారు. డ్రైవర్లు తాము వాహనం నడిపే సమయంలో ప్రశాంతమైన మనసుతో పని చేయాలని, గమ్యం తొందరగా చేరుకోవాలని వేగం పెంచితే అనుకోని సంఘటనలు ఎదురై రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని అన్నారు. ఒక వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఎంత చిన్న భిన్నం అవుతుందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపడం వల్ల నష్టం రెండు వైపులా జరుగుతుందని, ఇది ప్రతి ఒక్కరూ గమనించాలని ఆయన అన్నారు. అనంతరం హుజురాబాద్ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సమయంలో ప్రాణాలు కాపాడటంలో ప్రాథమిక చికిత్స ప్రాముఖ్యత ఉందన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన మొదటి గంటను గోల్డెన్ అవర్ అంటారని, రక్త స్రావాన్ని అదుపు చేయడం వల్ల ప్రాణాన్ని కాపాడవచ్చు అన్నారు. అవసరమైన సమయంలో సిపిఆర్ చేయాల్సి ఉంటుందని సూచించారు. ప్రతి ఒక్క డ్రైవర్ కు సిపిఆర్ ఎలా చేయాలో తెలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ మెంబర్ పదాల రాహుల్, హుజురాబాద్ పట్టణ సిఐ టి. కరుణాకర్, చెల్పూర్ పి.హెచ్.సి వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్, లారీ అసోసియేషన్ అధ్యక్షులు కప్పల రాజయ్య, ఓనర్స్, డ్రైవర్స్, రవాణా శాఖ సిబ్బంది, కానిస్టేబుల్ కత్తుల నాగరాజు, హోంగార్డ్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ ఉపాధి హామీ పథకము పునరుద్ధరణకు బిజెపి నేతలను నిలదీయండి

**వీణవంక, ప్రభాత వార్త:** మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పునరుద్ధరణకు బిజెపి నేతలను నిలదీయాలని రాష్ట్ర పిసిసి ఉపాధ్యక్షుడు, జిల్లా అబ్జర్వర్ నమిండ్ల శ్రీనివాస్, నియోజకవర్గ ఇంఛార్జి వొడితల ప్రణవ్ లు అన్నారు. మంగళవారం వీణవంక మండలము లస్మక్కపల్లి గ్రామంలో ఆ గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ అధ్యక్షతన జిబిజి రాంజీ చట్టం పై కూలీలతో చేపట్టిన నిరసన కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ గౌస్, ప్రణవ్ లు మాట్లాడుతూ 2006 లో అప్పటి కాంగ్రెస్ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని కూలీల వలసలను ఆపేందుకు ప్రవేశ పెట్టి, నేటి వరకు దేశములోని కూలీల కుటుంబాలను అందుకొన్నారు. అలాంటి పథకాన్ని కూలీల కడుపులను కొట్టేందుకు జీవిబి రాంజీ పథకాన్ని ప్రవేశ పెట్టిందన్నారు. దీన్ని దేశ వ్యాప్తంగా రద్దుచేసేందుకు గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అధిష్టానం పిలుపు మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ పథకం పునరుద్ధరణకు గ్రామాలల్లో కూలీలు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్, సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి జడల శ్రీకాంత్, సర్పంచులు, ఉప సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి మ్యాక శ్రీనివాస్, ఉప సర్పంచ్ దాసారపు శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త మధుకర్ రెడ్డి, వివిధ గ్రామాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

